
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ : fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM


24-9-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 235 పేజీలు : 10+4 వెల : 8.00



చట్టాలు భారతీయ భాషల్లోకి తర్జుమా: ప్రధాని 5లో

సుప్రీం కోర్టుకు చంద్రబాబు అప్పీలు 7లో


## గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు



### పరీక్షను తిరిగి నిర్వహించాలని హైకోర్టు ఆదేశం

### సింగిల్ జడ్జి తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లే యోచనలో టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని రాష్ట్ర ఉన్నతన్యాయస్థానం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ)ని ఆదేశించింది. జూన్ 11న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రెండో సారి నిర్వహించిన సంగతి తెలిసిందే. గ్రూప్-1 పరీక్షలో బయోమెట్రిక్ వివరాలను నమోదు చేయలేదని కొందరు విద్యార్థులు హైకోర్టులో జూన్ 22న పిటిషన్ దాఖలు చేశారు. ఓఎంఆర్ సమాధానపత్రంపై హాల్ టికెట్ నంబర్, ఫోటో లేకపోవడంపై పిటిషనర్లు అనుమానం వ్యక్తం చేశారు. అక్టోబర్ 16న నిర్వహించిన పద్ధతిలో జూన్ 11న పరీక్షను నిర్వహించకపోవడంపై అనుమానాలకు తావిస్తోందని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు. నోటిఫికేషన్‌కు భిన్నంగా పరీక్షను నిర్వహించడం చట్టవిరుద్ధమని న్యాయవాదులు వాదించారు. అయితే ఇందుకు అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ యూపీఎస్‌సీ అనుసరిస్తున్న విధానాన్నే పాటించామని ఏజీ బీఎస్ ప్రసాద్ కోర్టుకు తెలిపారు. కొందరు అభ్యర్థులే కోర్టుకు వచ్చారని.. మిగిలిన లక్షలాది మంది అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేయలేదన్నారు. అలాగే అభ్యర్థిని నిర్ధారించేందుకు, అవకతవకలు జరగకుండా అనేక విధానాలు పాటించామని కోర్టుకు తెలిపారు. గతంలోనే వాదనలు విన్న హైకోర్టుజడ్జి శనివారంతీర్పును వెల్లడించారు. జూన్ ≫2

# సకాలంలోనే ఎన్నికలు

## తెలంగాణలో వేగంగా సాగుతున్న ప్రక్రియ

### అక్టోబరు 3, 4, 5 తేదీల్లో కేంద్ర ఇసి బృందం పర్యటన

### కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ, ఇవిఎంల చెకింగ్

### మీడియాతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్


శనివారం హైదరాబాద్‌లో మీడియాతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్23:** తెలంగాణలో ఎన్నికల నిర్వహణకు ఈసీ సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎన్నికల ప్రక్రియలో వేగం పెరిగిందని,అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. 24,25 తేదీల నుంచి సమ్మరి రివిజన్ ప్రారంభమైందని, అది కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే ఈవీఎంలన్నింటినీ చెక్ చేశామని, అధికారుల శిక్షణ కోసం ఈవీఎంలను తెప్పించామని చెప్పారు. బిఆర్‌కే భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను సీఈవో వికాస్‌రాజ్ ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వచ్చే నెలలలో ఎన్నికలకు అవసరమైన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు,స్ట్రాంగ్ రూముల వంటివి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రిసైడింగ్ అధికారులు,పోలింగ్ అధికారులను గుర్తించడం,వారికి శిక్షణ ఇవ్వడం, పోలింగ్ స్టేషన్లు పరిశీలించి ఈసీఐ సూచనల ప్రకారం ఆయా ప్రాంతాల్లో కనీస మౌలిక సౌకర్యాలు ఉన్నాయా? లేదా వంటివి పరిశీలించి లేకుంటే సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రాలను గుర్తించడంతో పాటు,కేంద్ర బలగాలకు వసతి,రవాణా సౌకర్యం,వారికి విధుల కేటాయింపు వంటిపై అంశాలపై దృష్టిసారించామన్నారు. బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్,ఈవీఎంల ర్యాండమైజేషన్ తదితర ≫2



## అక్టోబర్ 1న ప్రధాని మోడీ రాక

### భూత్పూర్‌లో భారీ బహిరంగ సభ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్23:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ పర్యటనలో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 30న కాకుండా అక్టోబర్ 1న రాష్ట్రానికి రానున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లో నిర్వహించే బహిరంగ సభలో మోడీ పాల్గొననున్నారు. అసెంబ్లీ ఎన్నికల కార్యాచరణను బహుముఖ వ్యూహంతో ముందుకు తీసుకెళ్లాలని బిజెపి నిర్ణయించింది. క్షేత్ర స్థాయి కీలక కార్యాచరణకు ఈనెలాఖరులోపు తుది రూపు ఇచ్చి అక్టోబర్‌లో ప్రధాని సహా అగ్ర నేతల సభలు, అభ్యర్థుల ప్రకటన వంటి కీలక అంశాలతో ఎన్నికల దిశగా అడుగులేసేందుకు సిద్ధమైంది. ≫2

## హస్తిన బాటలో 'వలస పక్షులు'

### దక్షిణాదిలో కాంగ్రెస్ ఇమేజ్ పెరగడంతో బారులు తీరిన నేతలు

### 26న సోనియా, రాహుల్ సమక్షంలో మైనంపల్లి చేరిక

### ఆరెపల్లి మోహన్, వేముల వీరేశం, రేఖానాయక్ చేరిక కోసం పడిగాపులు

### బిసి సీట్లకోసం పెద్దపల్లి కాంగ్రెస్ నాయకుడు గంట రాములయాదవ్ విన్నపాలు



**హైదరాబాద్, సెప్టెంబర్23,ప్రభాతవార్త:** భారత్‌జోడో యాత్రతో రాహుల్‌గాంధీ ఇమేజ్ పెరగడం,మరోవైపు దక్షిణాధిన కర్నాటకలో అధికారంలోకి రావడంతో తెలంగాణలో కాంగ్రెస్ పట్ల నానాటికి ఆదరణ పెరుగుతుండటంతో పార్టీలోకి చేరేందుకు రాజకీయనాయకులు బారులు తీరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తొలుత వలసలను ప్రోత్సహించి రాష్ట్రనాయకత్వంకు నిర్ణయం తీసుకునే అధికారం కూడా కట్టబెట్టింది. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు తమ వర్గాలకు అనుకూలంగా వుండే వారిని ప్రోత్సహిస్తుండటంతో నాయకుల మధ్య వలసలు పొరపొచ్చాలు తలెత్తేలా చేశాయి. తెలంగాణనాయకుల మధ్య కుమ్ములాట జరిగితే మొదటికే మోసం వస్తుందని భావించిన అధిష్ఠానం ఇపుడు సింగిల్ విండో పాలసి అనుసరిస్తున్నది. అఃలభారత కాంగ్రెస్ పార్టీ ఎవరినైతే పార్టీలోకి చేర్చుకోవాలని సూచిస్తారో వారికి మాత్రమే కండువాలు కప్పేందుకు స్థానిక నాయకత్వంకు అధికారం ఇచ్చింది. దీనితో ఏఐసిసి అధినేతలను ప్రసన్నం చేసుకోవడానికి వలస పక్షులు ఢిల్లీబాట పడుతున్నారు. అఃలభారత కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపిక చేసిన అభ్యర్థులు కొంత మందికి మైనంపల్లి హనుమంతరావు వంటి బిఆర్ఎస్, బిజెపి నాయకులను చేర్చుకొనేందుకు అవకాశం ఇచ్చేలా నిర్ణయం తీసుకొంది. బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సెప్టెంబర్ 26న సోనియాగాంధీ లేదా రాహుల్ గాంధీ సమక్షంలో పార్టీలో చేరబోతున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణంలో ఏలాంటి ఇబ్బంది తలెత్తే అవకాశం వున్నా వారి విషయంలో నిర్ణయాలు ఆచితూచి తీసుకుంటున్నది. నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే వీరేశం, కరీంనగర్ జిల్లాలో ఆరెపల్లి మోహన్, ఖానాపూర్ రేఖానాయక్ విషయంలో ఆచితూచి స్థానిక నాయకుల మనోభవాలు పరిగణలోకి తీసుకొని వ్యహరిస్తున్నది. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో కవ్వంపల్లి సత్యనారాయణ గత పదేళ్ళుగా కాంగ్రెస్ పార్టీలోపనిచేస్తున్నారు. ఐదేళ్ళుగా టికెట్టు వస్తుందనే ఆశతో నియోజకవర్గంలో విస్తృతంగా సంబంధాలు నెలకొల్పుకొని ఓటరును ప్రసన్నం చేసుకున్నారు. తీరా ఇపుడు మాజీ జడ్పీచైర్మన్, మానకొండూర్ నియోజకవర్గం తొలి ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ కాంగ్రెస్‌లో చేరడానికి ఆసక్తి చూపడంతో అక్కడ ఇన్నాళ్ళు తానే అభ్యర్థిని అని ప్రచారం చేసుకున్న కవ్వంపల్లి సత్యనారాయణ ఇబ్బందిగా మారింది. గతంలో ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. చిరంజీవి కాంగ్రెస్ పార్టీలో ప్రజారాజ్యం విలీనం చేయడంతో కవ్వంపల్లి సత్యనారాయణ తెలుగుదేశంలో చేరినారు. ఆయన రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్‌లో చేరినారు. ఆనాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ సంస్థాగత అభివృద్ధికి పాటుపడినారు. ఆరెపల్లిమోహన్ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో ≫2

## 'జమిలి'కి రోడ్‌మ్యాప్ రెడీ చేయాలని నిర్ణయం

### సమావేశమైన రామ్‌నాథ్ కోవింద్ కమిటీ


శనివారం న్యూఢిల్లీలో సమావేశమైన కోవింద్ కమిటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి ఏర్పడిన కమిటీ నేడు ఢిల్లీలో తొలిసారి సమావేశమయింది. లోక్‌సభకు, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నిక జరపడానికి కావాల్సిన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయనున్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక నిర్వహించడానికి రాజకీయ పార్టీలు, నిపుణుల సలహాలు స్వీకరించనున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక నిర్వహించనడానికి ఏర్పడిన కమిటీ అధ్యక్షుడు రామ్‌నాత్ కోవింద్ నిన్న ఒడిశా పర్యటనలో భాగంగా ఆయన ఈ వివరాలు వెల్లడించారు. జమిలి ఎన్నికల నిర్వహణకు సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి కేంద్రం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఎనిమిది మందితో కూడిన ఓ కమిటీని ఏర్పరించింది. ఒకేసారి లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించ డానికి కావాల్సిన సర్దుబాట్లు, సూచనలను కమిటీ పరిశీలించనుంది. రామ్‌నాథ్ ≫2


శనివారం హైదరాబాద్‌లో మీడియాతో నటుడు నవదీప్

## టాలీవుడ్ డ్రగ్స్ కేసు: నటుడు నవదీప్‌ను ప్రశ్నించిన నార్కోటిక్ అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** సంచలనం రేపిన టాలీవుడ్ డ్రగ్స్ కేసులో సినీ నటుడు నవదీప్‌ను నార్కోటిక్ విభాగం అధికారులు ఆరు గంటల పాటు విచారించారు. గత సెప్టెంబర్ నెల 14వ తేదీన గుడిమ ల్కాపూర్ పరిధిలో వెలుగు చూసిన ఈ కేసులో పట్టుబడ్డ నిందితులు సినీ నటుడు నవదీప్ పేరును వెల్లడిం చడం తో నార్కోటిక్ విభాగం అధికారులు అతనికి సిఆర్‌పిసి 41 సెక్షన్ కింద నోటీ సులు జారీ చేసి విచారణకు పిలవడం తెలిసిందే. ఇందులో భాగంగా బషీర్‌బాగ్ లోని హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ (హెచ్‌ఎన్‌ఈడబ్ల్యు) కార్యాలయానికి శనివారం ఉదయం వచ్చిన నవదీప్‌ను ఎసిపి నర్సింగ్‌రావు నేతృత్వంలోని పోలీసు బృందం ఆరుగంటల పాటు వివిధ అంశాలపై ప్రశ్నించింది. టాలీవుడ్ డ్రగ్స్ కేసు వెలుగుచూసిన సమయంలో నవదీప్ పేరు బయటకు రావడం తెలి సిందే. దీంతో ఈ కే సును విచారించిన ≫2

# రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి

## రూ.350కోట్లతో సింటెక్స్‌యూనిట్

### మరో 1000 ఉద్యోగాలకు అవకాశం: మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి మరోభారీ పెట్టుబడి రానున్నది. సింటెక్స్ కంపెనీ రాష్ట్రంలో రూ. 350 కోట్ల రూపాయల పెట్టుబడిని పెట్టనున్నది. వెల్ స్పన్ గ్రూప్ కంపెనీ భాగస్వామిగా ఉన్న సింటెక్స్ తన యూనిట్ కోసం రూ.350కోట్ల రూపాయల పెట్టుబడిగా పెడుతున్నది. ఈ పెట్టుబడి ద్వారా సుమారు 1000 మందికి ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. రంగారెడ్డి జిల్లా చందన్‌వెల్లిలో సింటెక్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చ ఏయబోతున్నది ఈ తయారీ కేంద్రం నుంచి సింటెక్స్ వాటర్ ట్యాంకులను, ప్లాస్టిక్ పైపులను, ఆటోకాంపొనెంట్స్, ఇతర పరికరాలను తయారు చేయబోతున్నది. ఈ కంపెనీ తయారీ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమం ఈనెల 28న జరగనున్నది. వెల్‌స్పన్ కంపెనీ చైర్మన్ బికె గోయెంకా, మంత్రి కెటిఆర్‌లు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో భారీగా పెట్టుబడి పెట్టి విజయవంతంగా కార్యకలపాలు నిర్వహిస్తున్న వెల్‌స్పన్ గ్రూప్ తెలంగాణ రాష్ట్రంలో మరింత విస్తరించనున్నడటం పట్ల మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. వెల్‌స్పన్ గ్రూప్ భాగస్వామిగా ఉన్న సింటెక్స్ కంపెనీ తెలంగాణ రాష్ట్రంలో అదనంగా రూ.350 కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెడుతున్నందుకు కంపెనీకి దన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన పెట్టుబడులు రాష్ట్రానికి తరలి వస్తున్నాయని, అయితే ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలు తమ కార్యకలపాలను, తమ పెట్టుబడులను విస్తరించడాన్ని ప్రభుత్వం అంత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా తెలుసుకున్నదని, మంత్రి కెటిఆర్ తెలిపారు. అందులో భాగంగానే రఖ్రష్టంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలకు అవసరమైన సహాయ సహకారాలను, మౌలిక వసతులను కల్పన సకాలంలో అందించడం వలన ఆయా కంపెనీలు భారీగా విస్తరిస్తున్నాయన్నారు. సింటెక్స్ కంపెనీ పెట్టుబడిగా ఆహ్వానించిన మంత్రి కెటిఆర్, కంపెనీకి అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే తమ వెల్‌స్పన్ గ్రూప్ పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టి విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, ఇక్కడి వాతావరణం పెట్టుబడులకు అంత్యంత అనుకూలంగా ఉందని, అందుకే తమ ఆధ్వర్యంలోని సింటెక్స్ ద్వారా మరిన్ని పెట్టుబడులు పెడుతున్నామని తెలిపింది.


ఐటికారిడార్ మైండ్‌స్పేస్ సెంటర్ వద్ద శనివారం 2 భవనాలను కూల్చివేసిన దృశ్యం

## క్షణాల్లో కూల్చివేసిన రెండు భారీ భవనాలు

### హైదరాబాద్‌లోని మైండ్‌స్పేస్ చౌరస్తాలో కంట్రోల్డ్ బ్లాస్టింగ్‌తో నేలమట్టం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** నగరంలోనే అత్యంత జనసమ్మర్థంగా ఉండే ఐటి కారిడార్ మైండ్‌స్పేస్ చౌరస్తా.. ఎన్నోసంవత్సరాల క్రితం సగం నిర్మించి మధ్యలో ≫2



## రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబు విచారణ

### జైలు వద్ద కట్టుదిట్టమైన భద్రత.. తొలి రోజు విచారణ పూర్తి

### 50 ప్రశ్నలను సంధించిన సిఐడి అధికార బృందం

### వైద్య పరీక్షలు.. గంట సేపు భోజన విరామం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం కలిగించిన స్కిల్ డెవలప్‌మెంటు కేసులో టిడిపి జాతీయ అద్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలిరోజు కస్టడీ ముగిసింది. విజయవాడలోని ఎసిబీ కోర్టు స్కిల్ డెవలప్‌మెంటు కేసులో రెండు రోజుల పాటు సిఐడి అధికారులకు చంద్రబాబునాయుడి కస్టడీకి ఆదేశాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు శనివారం అధికారుల బృందం రాజమండ్రి సెంట్రల్ జైలుకు చేరుకుని విచారణ చేసట్టారు. సెంట్రల్‌జైలులోని కాన్ఫరెన్స్ హాలులో స్కిల్ డెవలప్‌మెంటుకు సంబంధించిన పలు రికార్డులను, డాక్యుమెంట్లను చంద్రబాబు నాయుడి ముందుంచి ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. సుమారు 120 ప్రశ్నలు సిద్ధం చేసుకుని అధికారుల బృందం అక్కడికి చేరుకోగా మొదటి రోజు 50 ప్రశ్నలను చంద్రబాబు ముందుంచి సమాధానాలు అడిగినట్లు సమాచారం. కోర్టు ఆదేశించిన నిబంధనల మేరకు విచారణ కొనసాగించారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో జైలుకు చేరుకుని తొమ్మిదిన్నరకు లోనికి ప్రవేశించారు. అయితే పదకొండున్నర గంటల ప్రాంతంలో విచారణ ప్రారంభించినట్లు సమాచారం. ముందుగా చంద్రబాబునాయుడికి వైద్య పరీక్షలు పూర్తి చేసి విచారణ ప్రారంభించారు. అధికారులతో పాటు ఒక వీడియోగ్రాఫర్, ఇద్దరు సిబ్బంది. చంద్రబాబు నాయుడు నియమించిన ఇద్దరు న్యాయవాదులు, విచారణ సమయంలో అక్కడ ఉన్నారు. విచారణకు సంబంధించి ఫోటోలుగాని, వీడియోలు గాని బయటకు రాకూడదని కోర్టు నిబంధనతో అధికారులు అప్రమత్తతో వ్యవహరించారు.స్కిల్ డెవలప్‌మెంటు వ్యవహారానికి సంబంధించిన పలు అంశాలను చంద్రబాబు నాయుడి వద్ద ప్రస్తావించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉత్తర్వులలో ఒక విధంగా, ఒప్పంద పత్రాల్లో ≫2



శనివాం వారణాసిలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

# హాస్తిన బాటలో 'వలస పక్షులు'

>> చేరేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం రాకను కొమటిరెడ్డి వెంకటరెడ్డి బాహటంగానే వ్యతిరేకించారు. నల్లగొండ జిల్లాలో అన్ని నియోజకవర్గాల అభ్యర్థులు వున్నారు ఇతర పార్టీల నుంచి ఎవ్వరు రావాల్సిన అవసరం లేదని ఒక దశలో వెంకటరెడ్డి కాంగ్రెస్ తలుపులు వీరేశం ముఖంమీదేనే మూసేశారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి కొమటిరెడ్డికి ఈయన రాక విషయంలో వైరుధ్యాలు తలెత్తాయని చర్చజరిగింది. దీనితో వేముల వీరేశం కాంగ్రెస్ ప్రవేశం నెలలుగా ప్రతిష్ఠంభన నెలకొంది. సిడబ్ల్యుసి సమావేశాల్లో ఖమ్మం జిల్లా నుంచి తుమ్మల నాగేశ్వరావు చేరినా వీరేశం చేరిక విషయంలో అనిశ్చితి తొలిగిపోలేదు. ఇక రేఖానాయక్ చేరిక విషయంలో ఖానాపూర్ కాంగ్రెస్‌లో కూడా వ్యతిరేకత వ్యక్తం అవుతున్నది. కాంగ్రెస్ అదిష్ఠానం ఇతర పార్టీల నాయకులను చేర్చుకున్నా పార్టీని నమ్ముకుని ఇన్నాళ్ళు పనిచేసిన వారి ప్రయోజనాలకు భంగం కలుగకుండా చూసుకొంటామని బుజ్జగించడం మొదలు పెట్టింది. పట్టువదలని విక్రమార్కుల్లా ప్రయత్నిస్తున్న వలస పక్షులను ఇప్పటికే కాంగ్రెస్ అధిష్ఠానం ఢిల్లీకి పిలిపించింది.

**తాండూరు,వికారాబాద్ నేతలు రేవంత్ సమక్షంలో చేరిక**

తాండూరు మాజీ మునిసిపల్ చైర్మన్ సంపత్‌కుమార్, వ్యాపారవేత్త పి.శ్రీనివాసరెడ్డి ఇతర వికారాబాద్ జిల్లా నేతలు శనివారం రేవంత్ రెడ్డి, ఠాక్రే సమక్షంలో ఢిల్లీలో కాంగ్రెస్‌లో చేరారు. గత మూడు రోజులుగా ఢిల్లీలో మకాం వేసిన వారికి తోడుగా ఇక్కడ వున్న కొంత మంది ఇతర పార్టీల నాయకులు శనివారం ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో మాజీ ఎమ్మెల్యేలు ఇతర నాయకులు సుమారు 13 మంది శనివారం పార్టీలో చేరే అవకాశం వుందని సమాచారం. మైనంపల్లి హనుమంతరావు కుమారుడు రోహిత్ కూడా కాంగ్రెస్‌లో చేరబోతున్నారు. ఇది ఇలా వుంటే బిసిలకు సీట్లు ప్రకటించాలని పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు గంటారాములుయాదవ్, గద్వాల నాయకులు డా.కురవ విజయ్, మునుగోడు నాయకులు వున్న కైలాష్ ఏఐసిసి నేతలకు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు.

# రోడ్‌మ్యాప్ రెడీ చేయాలని నిర్ణయం

>> కోవింద్‌తో పాటు కేంద్ర మంత్రి గులాం నబీ ఆజాద్ కూడా ఈ కమిటీలో ఉన్నారు. వన్‌నేషన్.. వన్ ఎలక్షన్ అధ్యయనం కోసం ఏర్పాటైన కమిటీ తొలి భేటీలో కీలక నిర్ణయం తీసుకుంది. జమిలిపై అభిప్రాయాల సేకరణ చేపట్టడంతో పాటు సూచనలను తీసుకోవాలనుకుంటోంది.

జమిలి కమిటీ తొలి భేటీలో సభ్యులకు సమావేశం అజెండా వివరించారు జమిలి కమిటీ చైర్మన్ కోవింద్. ఈ సమావేశంలో సభ్యులతో పాటు హోంమంత్రి అమిత్ షా, న్యాయశాఖమంత్రి మేఘ్‌వాలా పాల్గొన్నారు. భేటీ అంతిమంగా జమిలి ఎన్నికలపై అభిప్రాయాల కోసం గుర్తింపుపొందిన జాతీయ పార్టీలను ఆహ్వానించాలని ప్యానెల్ నిర్ణయించింది. జాతీయ పార్టీలతో పాటు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను సైతం ఆహ్వానించనున్నట్లు సమాచారం. వీళ్లతో పాటు పార్లమెంట్‌లో ప్రతినిధులుగా ఉన్న రాజకీయ పార్టీలకు ఆహ్వానం అందించనుంది. ఇక లా కమిషన్ నుంచి కూడా అభిప్రాయ సేకరణ చేపట్టాలని కోవింద్ కమిటీ నిర్ణయించింది

## మావోయిస్టు నేత మడకం ఉంగ అరెస్టు

**చింతూరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** సిపిఐ (మావోయిస్టు) పార్టీ 8వ ప్లాటూన్‌కు చెందిన డిప్యూటి కమాండర్ మడకం ఉంగను చింతూరు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చింతూరు పోలీసు స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎయస్ఆర్ జిల్లా యస్.పి.తుహీన్ సిన్హా మాట్లాడుతూ మడకం ఉంగా 37 నేరాల్లో పాల్గొన్నాడని, తెలంగాణా. ఛత్తీస్‌ఘడ్, ఎపిలో అనేక నేరాల్లో పాల్గోన్నట్టు ఆయన తెలిపారు. ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా జిల్లా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలోని పాలోడు గ్రామానికి చెందిన ఉంగ 2007లో మావోయిస్టు దళంలో చేరాడని, అందుకుగాను కిష్టారం యల్‌ఓయస్ కమాండ్ సోడె చుక్క ప్రొద్బలంతో దళంలో చేరాడని. అప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీలో పనిచేస్తూ ప్రస్తుతం ప్లాటూన్ కమిటి మెంబర్ పిపిసియంగా కొనసాగుతున్నాడని తెలిపారు. 2014లో ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా జిల్లా కల్పాడు గ్రామ సమీపంలో సిఆర్‌పియస్ బలగాలపై దాడిచేసి 14 మంది సిఆర్‌పియఫ్ జవాన్లను హతమార్చిన ఘటనలో పాల్గోన్నాడని, 2017లో బుర్కపాల్ దాడితో 25 మంది సిఆర్‌పియస్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారని, ఈ దాడిలో ఉంగ కీలకపాత్ర పోషించాడని ఆయన తెలిపారు. 2017 లోనే సుకుమా జిల్లా బెజ్జిపోలీసు స్టేషన్ పరిధిలోని గుర్బ గ్రామములో సిఆర్‌పియఫ్ బలగాలపై దాడిజరిపారని, ఈ ఘటనలో 12 మంది జవాన్లు మృతిచెందారని, ఈ ఘటనలో కూడా ఉంగ పాల్గోన్నట్టు తెలిపారు. అంతేగాక 2018లో కిష్టారం పియస్ పరిధిలో కాసారం గ్రామములో అంబుష్ ఏర్పాటుచేసి 9మంది సిఆర్‌పియఫ్ జవాన్లను హతమార్చరని, 2021లో బెరమెట్ట వద్ద అంబుష్ ఏర్పాటుచేసి 17 మంది జవాన్ల హతమార్చరని ఈ ఘటనలో కూడా ఉంగ పాల్గోన్నాడని, 2021 ఎప్రిల్ 3న జీరగూడ అటవి ప్రాంతంలో 22 మంది సిఆర్‌పియఫ్ జవాన్లను హతమార్చారని ,2021 అక్టోబర్‌లో చింతూరు మండలం మల్లపేట సమీపంలో కూంబింగ్ బలగాలు లక్ష్యంగా భూబి ట్రాప్ ఏర్పాటు చేశారని, దాంట్లో ఉంగ ప్రధాన పాత్రదారుడు అని ,ఎటపాక మండలం చెరువు గుంపు గ్రామానికి చెందిన రాజ్‌కుమార్‌ను అపహరించి ఛత్తీస్‌ఘడ్‌లో హతమార్చిన ఘటనలో పాల్గోన్నా డని, ఇటువంటి అనేక నేరాల్లో ఉంగ పాత్ర కీలమని పోలీసులు తెలిపారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:23/09/23

DAY - SINGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 699504
2nd Prize Rs.7000/- 23489
3rd Prize Rs.3500/-
02020 02179 17095 18702 22024
23346 24347 51490 81063 96286
4th Prize Rs.200/-
0005 0553 0644 1179 1485 2798 5625
7365 7947 8175
5th Prize Rs.100/-
1883 3103 3250 3330 3400 4045 5885
8256 8511 9728
6th Prize Rs.50/-
0040 1788 3353 4875 6302 7550 8804
0114 2123 3610 4895 6555 7552 8997
0525 2148 3619 4960 6586 7561 9139
0574 2175 3724 4963 6861 7810 9176
0734 2182 3828 4973 6926 7879 9262
0740 2423 3893 5040 6932 7898 9428
0866 2502 4126 5182 7014 7925 9555
0892 2517 4163 5469 7119 8119 9817
0894 2720 4320 5480 7128 8171 9826
0971 2968 4399 5549 7279 8263 9906
1373 2969 4502 5574 7300 8309
1377 3027 4524 5697 7358 8380
1670 3114 4671 5871 7375 8558
1754 3127 4723 6077 7450 8631
1766 3182 4853 6271 7526 8704

DAY - KUIL SERIES Dr No:205
1st Prize Rs.100000/- 862263
2nd Prize Rs.7000/- 31844
3rd Prize Rs.3500/-
24019 28653 49820 52801 56928
59758 80809 85184 86850 97677
4th Prize Rs.200/-
0246 1244 1765 1980 4580 5734 6735
7972 8065 8763
5th Prize Rs.100/-
0318 0348 4321 4706 5092 5205 6683
6911 7920 9845
6th Prize Rs.50/-
0006 1427 2641 4303 5816 7018 8549
0038 1429 2750 4364 5846 7019 8635
0133 1440 2950 4666 5872 7057 9001
0401 1463 3225 4826 6095 7080 9074
0405 1467 3271 4946 6155 7146 9406
0539 1675 3386 5176 6200 7662 9754
0569 1704 3396 5204 6217 7833 9831
0600 1769 3409 5290 6254 8122 9843
0978 1779 3457 5322 6294 8175 9888
1046 1913 3480 5345 6407 8327 9955
1168 1941 3550 5372 6461 8364
1259 2326 3801 5434 6605 8390
1326 2345 4032 5634 6618 8428
1336 2504 4088 5637 6819 8457
1360 2573 4290 5704 6957 8498

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:23/09/23

DAY - ROSA SERIES Dr No:205
1st Prize Rs.100000/- 766315
2nd Prize Rs.7000/- 97862
3rd Prize Rs.3500/-
00312 22662 26966 29686 61491
63357 68745 76559 85038 92166
4th Prize Rs.200/-
0195 0503 1655 6015 6190 6199 6471
8758 8996 9699
5th Prize Rs.100/-
0633 1905 2476 2727 5015 5759 6235
7656 9082 9602
6th Prize Rs.50/-
0076 1753 3519 4567 6123 8282 9508
0155 1953 3614 4579 6188 8612 9514
0412 2104 3635 4668 6326 8626 9524
0541 2107 3656 4765 6332 8674 9604
0590 2141 3701 4810 6397 8786 9681
0765 2197 3805 4853 6664 8791 9691
0841 2315 3832 5241 6739 8845 9787
0892 2579 3880 5246 6819 8889 9790
0930 2935 3928 5311 6846 8903 9870
1097 2978 3964 5503 7427 9067 9943
1127 2994 4061 5507 7758 9125
1310 3035 4158 5617 7816 9135
1332 3121 4269 5663 8211 9188
1434 3298 4403 5762 8236 9398
1490 3459 4539 5968 8265 9407

DAY - DEAR SERIES Dr No:205
1st Prize Rs.100000/- 118476
2nd Prize Rs.7000/- 15520
3rd Prize Rs.3500/-
06220 10114 30787 65752 80138
81131 93580 95582 96089 97764
4th Prize Rs.200/-
0529 1143 2820 4556 4711 4996 8145
8167 8490 9440
5th Prize Rs.100/-
0387 1725 2822 4393 6315 6560 6691
7441 9312 9411
6th Prize Rs.50/-
0079 1530 2625 4693 6264 7392 8730
0195 1737 2755 4702 6337 7462 8782
0379 1758 2877 4729 6376 7497 8803
0407 1768 3059 4970 6567 7528 8911
0445 1776 3131 5222 6644 7580 9145
0586 1810 3136 5330 6656 7806 9360
0674 1836 3426 5338 6780 8029 9421
0936 2102 3459 5397 6827 8182 9495
0937 2142 3520 5512 6949 8223 9510
1008 2173 3564 5540 7043 8257 9837
1109 2237 3947 5767 7110 8284
1125 2322 4118 5885 7160 8475
1220 2344 4277 5891 7162 8554
1403 2401 4449 5903 7225 8669
1452 2512 4554 5927 7339 8680

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:23/09/23

DAY - THANGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 487100
2nd Prize Rs.7000/- 37284
3rd Prize Rs.3500/-
01034 17674 19373 26765 50518
61395 63413 73922 82552 84710
4th Prize Rs.200/-
0543 1485 2523 3715 7105 8287 9295
9484 9882 9953
5th Prize Rs.100/-
0138 0878 2914 5920 7067 7116 7140
7241 7969 9424
6th Prize Rs.50/-
0126 1665 3422 5268 6976 8521 9339
0186 1750 3620 5433 7051 8534 9480
0206 1884 3761 5452 7109 8585 9499
0241 1968 3764 5501 7159 8734 9521
0899 2150 3854 5604 7428 8743 9588
0981 2439 4034 5715 7477 8752 9680
0986 2667 4074 5748 7553 8830 9737
0994 2874 4118 5767 7625 8884 9845
1048 3005 4326 5931 7949 8900 9903
1072 3182 4432 6154 8047 8951 9927
1396 3217 4738 6195 8069 9147
1413 3233 4872 6444 8226 9148
1415 3265 4948 6658 8268 9272
1443 3293 5107 6771 8381 9288
1631 3415 5148 6847 8513 9319

DAY - VAIRAM SERIES Dr No:64
1st Prize Rs.50000/- 276572
2nd Prize Rs.7000/- 16047
3rd Prize Rs.3500/-
09347 09666 12806 34607 52113
58842 65796 72573 77024 78147
4th Prize Rs.200/-
1176 1616 1941 2035 2411 3937 7188
7259 7315 8669
5th Prize Rs.100/-
1017 1142 3397 4749 4886 5734 6406
7736 9368 9552
6th Prize Rs.50/-
0056 1222 2414 4353 6376 7497 9514
0061 1286 2665 4587 6386 8043 9525
0088 1295 2778 5012 6476 8065 9646
0089 1340 2866 5156 6524 8190 9731
0221 1375 3040 5228 6586 8259 9875
0355 1482 3173 5640 6588 8286 9894
0372 1497 3229 5702 6589 8386 9896
0375 1658 3332 5717 6596 8390 9935
0722 1855 3352 5937 6664 8489 9967
0723 1900 3641 6012 6785 8500 9990
0770 1978 3820 6084 6833 8615
0925 2123 3879 6115 6848 8632
0972 2159 3920 6195 6935 8755
1031 2283 4057 6209 7026 8826
1067 2333 4164 6295 7276 9292

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:23/09/23

DAY - NALLANERAM SERIES Dr No:205
1st Prize Rs.50000/- 557100
2nd Prize Rs.7000/- 21556
3rd Prize Rs.3500/-
14410 15548 19625 23301 26567
26943 45686 79081 83256 89675
4th Prize Rs.200/-
0101 2698 4866 6303 6491 6818 7807
9415 9567 9985
5th Prize Rs.100/-
0350 1581 2065 2441 2913 4072 4919
5762 6210 8202
6th Prize Rs.50/-
0115 1456 2604 4487 6662 7813 9077
0159 1495 2660 4626 6734 7864 9180
0169 1569 2676 4748 6746 7936 9190
0292 1594 2897 5098 6806 8019 9367
0357 1650 3044 5218 6883 8143 9380
0426 2036 3186 5324 6920 8289 9470
0652 2070 3263 5429 6930 8350 9720
0751 2077 3536 5440 7037 8353 9818
0817 2094 3797 5534 7154 8494 9861
0844 2143 3810 5748 7365 8540 9990
1151 2171 3890 5946 7387 8852
1224 2209 3967 5956 7494 8945
1340 2211 3995 6198 7503 8956
1394 2405 4012 6520 7747 9016
1406 2566 4309 6621 7791 9069

DAY - MANI SERIES Dr No:64
1st Prize Rs.50000/- 281473
2nd Prize Rs.7000/- 84849
3rd Prize Rs.3500/-
22855 35486 60312 67259 81173
83070 89157 90735 92782 98037
4th Prize Rs.200/-
0070 1363 1497 2692 2759 2773 4514
5626 5631 5636
5th Prize Rs.100/-
1183 1663 2594 2796 3233 4649 5661
6226 6483 9576
6th Prize Rs.50/-
0050 1892 3794 5216 6351 8144 9177
0084 2132 3800 5336 6360 8213 9183
0101 2181 4010 5408 6438 8228 9226
0131 2224 4061 5455 7206 8349 9418
0521 2335 4319 5560 7225 8365 9649
0551 2440 4410 5581 7298 8431 9682
0665 2498 4440 5679 7345 8441 9745
0840 2706 4621 5690 7349 8479 9785
0882 2906 4691 5794 7351 8515 9940
0976 3332 4733 5811 7511 8699 9992
1046 3490 4943 5864 7569 8806
1240 3688 4989 5962 7758 8814
1547 3703 5041 5993 7819 8863
1556 3751 5137 6138 7875 8878
1653 3792 5148 6264 7956 8916

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:23/09/23

DAY - KUMARAN SERIES Dr No:205
1st Prize Rs.50000/- 875321
2nd Prize Rs.7000/- 83210
3rd Prize Rs.3500/-
27475 36557 39926 52733 61583
62483 70164 73329 79842 91384
4th Prize Rs.200/-
0623 1582 1838 3096 3615 4724 5520
6983 8186 8406
5th Prize Rs.100/-
0881 1015 1499 3595 3951 4515 5393
7855 8425 9768
6th Prize Rs.50/-
0005 1817 3611 4825 6536 7733 9064
0140 2029 3868 5385 6537 7735 9135
0183 2237 3892 5409 6552 7802 9205
0304 2467 3943 5444 6561 7915 9229
0667 2521 4121 5526 6567 8092 9630
0758 2549 4159 5691 6718 8297 9657
0936 2591 4166 5701 6751 8436 9816
0983 2633 4195 5733 6886 8443 9854
1005 2653 4230 5757 6931 8476 9868
1231 2667 4243 5774 7006 8523 9909
1278 2911 4314 5906 7169 8584
1376 3117 4538 5974 7392 8622
1380 3188 4540 6228 7405 8626
1481 3348 4585 6366 7431 8810
1711 3492 4682 6486 7667 9035

DAY - VISHNU SERIES Dr No:205
1st Prize Rs.50000/- 167532
2nd Prize Rs.7000/- 47948
3rd Prize Rs.3500/-
03128 04568 07991 09149 11206
15422 31982 49181 72287 94974
4th Prize Rs.200/-
0788 1786 1821 1886 2194 2782 3716
4072 9094 9951
5th Prize Rs.100/-
0585 0632 0923 2007 3794 4631 5503
6367 9082 9728
6th Prize Rs.50/-
0168 2361 3561 4849 5938 7582 9095
0173 2419 3626 4875 6010 7655 9194
0310 2491 3643 4948 6216 7685 9292
0400 2651 3650 5060 6375 7769 9386
0573 2709 3692 5189 6424 7880 9398
1160 2945 3700 5266 6532 7895 9501
1403 3149 3733 5270 6630 7911 9680
1546 3165 3881 5402 6764 8385 9783
1555 3216 3898 5430 6898 8413 9944
1604 3260 3977 5486 7051 8419 9988
1653 3427 4169 5495 7080 8598
1710 3430 4191 5506 7329 8633
1716 3481 4479 5519 7335 8649
1809 3504 4526 5708 7340 8909
1877 3556 4626 5732 7546 9057

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:23/09/23

SWARNALAXMI SERIES Dr No:205
1st Prize Rs.50000/- 379642
2nd Prize Rs.7000/- 92203
3rd Prize Rs.3500/-
13318 24618 35948 46227 46532
57131 68616 79127 81522 81913
4th Prize Rs.200/-
0495 1447 1836 3182 4014 5862 6062
6773 7548 8976
5th Prize Rs.100/-
1651 1709 1754 2078 2289 2864 5379
7335 7928 8679
6th Prize Rs.50/-
0036 1180 2055 3831 6022 7969 8927
0252 1204 2073 4141 6374 8116 8931
0278 1257 2133 4158 6631 8127 9071
0292 1262 2212 4244 6739 8128 9289
0311 1387 2361 4346 6832 8193 9419
0442 1595 2369 4560 6840 8221 9436
0455 1626 2470 4836 7103 8428 9493
0503 1681 2506 5022 7213 8434 9529
0594 1807 2661 5046 7474 8477 9545
0911 1922 2792 5091 7584 8514 9895
0956 1932 3033 5319 7651 8519
0975 1954 3459 5380 7723 8798
0978 1965 3578 5664 7809 8900
0991 2029 3589 5776 7875 8901
0998 2035 3646 5985 7916 8924

DAY - LION SERIES Dr No:64
1st Prize Rs.50000/- 434756
2nd Prize Rs.7000/- 78479
3rd Prize Rs.3500/-
12505 23238 23718 34375 45112
56284 67871 78900 89331 91965
4th Prize Rs.200/-
1364 1514 3007 5031 5395 5507 5685
6919 8993 9934
5th Prize Rs.100/-
0802 1516 1583 1615 2663 4682 5290
7774 8818 9214
6th Prize Rs.50/-
0003 1620 3202 4028 5415 6816 8960
0040 1624 3214 4030 5417 6837 9136
0092 1712 3383 4047 5438 6852 9163
0341 1792 3386 4094 5560 6955 9418
0581 1891 3409 4130 5687 7007 9421
0620 1918 3490 4188 5824 7440 9460
0679 1931 3538 4217 5872 7470 9536
0727 1951 3647 4319 5935 7534 9684
0855 2015 3689 4474 5947 7568 9841
0948 2058 3727 4584 6062 7857 9923
0986 2170 3850 4654 6070 8064
1065 2282 3937 4812 6393 8074
1230 2535 3970 4914 6470 8327
1271 2592 3983 5008 6542 8530
1495 3151 3991 5390 6611 8942

# సకాలంలోనే ఎన్నికలు

>> ఏర్పాట్లు, శిక్షణ కొనసాగుతున్నాయని తెలిపారు. అక్టోబరులో 3,4,5 తేదీల్లో రాష్ట్రానికి కేంద్ర ఎన్నికల బృందం రానుందని వికాస్‌రాజ్ తెలిపారు. ఈ పర్యటనలో దాదాపు 20 ఏజెన్సీలతో సమావేశాలు ఉంటాయని పేర్కొన్నారు. కేంద్ర బృందం రాష్ట్రంలోని రాజకీయ నాయకులతో, సిఎస్, డిజిపి, కలెక్టర్లతో సమావేశమవుతుందని వెల్లడించారు. జనవరి నుంచి ఇప్పటి వరకు 15లక్షల కొత్త ఓట్లు నమోదయ్యాయని, 3లక్షల ఓట్లు రద్దయ్యాయని తెలిపారు. ఫారమ్6,8లు 15వేలకు పైగా వచ్చాయన్నారు. ఓట్ల నమోదు ప్రకియ కొనసాగుతోందని వికాస్‌రాజ్ వెల్లడించారు. 6.99 లక్షల మంది యువ ఓటర్లు నమోదు చేసుకున్నారని వివరించారు. తుది ఓటర్ల జాబితా తర్వాత జిల్లాల్లో సిబ్బందికి శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఈవీఎంల చెకింగ్ జరుగుతోందని, ఓటర్ల జాబితా సవరణ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో వేగం పెరగడంతో షెడ్యూల్ ప్రకారమే తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని సమాచారం. ఇప్పటికే రాజకీయ పార్టీలు అభ్యర్థుల జాబితాలను సిద్ధం చేసుకోవడంలో నిమగ్నమయ్యాయి. అధికార పార్టీ పూర్తి అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. కాంగ్రెస్, బిజెపి కూడా ఎన్నికల్లో అభ్యర్థుల జాబితాను త్వరలో ఖరారు చేసేందుకు సన్నద్ధమయ్యాయి.

## క్షణాల్లో కూల్చివేసిన రెండు భారీ భవనాలు

>> వదిలేసిన రెండు బహుళ అంతస్థుల నిర్మాణాలు... వయస్సు పైబడడంతో భవనంలో సమస్యలు ఉత్పన్నం కావడంతో యజమానులు భవనాలను కూల్చివేసి, అదే ప్రదేశంలో మరింత ఎత్తైన కొత్త భవనల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. కానీ కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగరంలో భవన నిర్మాణం కంటే కూల్చివేత ఎంతో వ్యయ, ప్రయాసలతో కూడిన పని. దీంతో యజమానులు అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి భవనాలను కూల్చివేయాలని నిర్ణయించారు. ఈమేరకు ఓ ఇంజనీరింగ్ సంస్థకు కూల్చివేత బాధ్యతలు అప్పగించగా, కంట్రోల్డ్ బ్లాస్టింగ్‌తో రెండు బహుళ అంతస్థుల నిర్మాణాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా కూల్చివేశారు. క్షణాల వ్యవధిలో రెండు భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల తొలగింపు ప్రక్రియను సైతం యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు.

శేరిలింగంపల్లి మండల పరిధిలోని మాదాపూర్ ఐటి కారిడార్ మధ్యలో ఉన్న మైండ్‌స్పేస్ చౌరస్తా వద్ద నెంబరు 7,8 భవనాలు గతకొన్ని సంవత్సరాల క్రితం నిర్మించారు. గ్రౌండ్ ప్లస్ నాలుగు అంతస్థుల్లో రెండు బహుళ అంతస్థుల భవనాల నిర్మాణం దశాబ్ద కాలం క్రితమే చేపట్టినా, స్లాబులు వేసి భవనాలను మొత్తం పూర్తి చేయకుండా మధ్యలో వదిలేశారు. చాలా సంవత్సరాలు ఉపయోగంలో లేకుండా పోవడం, నిర్మాణ సమయంలో లోపాల కారణంగా సదరు భవనాల్లో సాంకేతిక సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో సదరు భవనాల కూల్చివేతకు యజమానులు సిద్ధమయ్యారు. అత్యంత రద్దీగా ఉండే మైండ్‌స్పేస్ జంక్షన్ వద్ద భవనాల కూల్చివేత ఎంతో వ్యయ, ప్రయాసలతో పాటు ప్రమాదకరంగా మారింది. దీంతో యజమానులు ఎడిపిక్ ఇంజనీరింగ్ సంస్థను సంప్రదించారు. రెండు బహుళ అంతస్థుల భవనాల కూల్చివేత కోసం యజమానులు ఎడిపిక్ సంస్థకు కాంట్రాక్ట్ ఇవ్వడంతో వారు మొదట కూల్చివేతల కోసం తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై అధ్యయనం చేశారు. అనంతరం సదరు బహుళ అంతస్థుల భవనాలను కాంట్రోల్డ్ బ్లాస్టింగ్‌తో కూల్చివేయాలని నిర్ణయించారు. గతంలో ఎడిఫిక్ సంస్థ పలు నగరాల్లో కంట్రోల్డ్ బ్లాస్టింగ్‌తో ఇంతకంటే పెద్దభవనాలను సైతం విజయవంతంగా కూల్చివేసింది. ఈమేరకు తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్ట్రక్షర్ కార్పొరేషన్(టీఎస్ఐఐసి)కి భవనాల కూల్చివేత కోసం ధరఖాస్తు చేసుకోగా, కంట్రోల్డ్ బ్లాస్టింగ్ కోసం టిఎస్ఐఐసి అనుమతించింది. దీంతో రెండు భవనాల చుట్టూ రక్షణ చర్యలు చేపట్టి, అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య శనివారం మధ్యాహ్నం మందుగుండుతో కంట్రోల్డ్ బ్లాస్టింగ్ చేపట్టారు. కంట్రోల్డ్ బ్లాస్టింగ్‌తో రెండు బహుళ అంతస్థుల భవనాలు క్షణాల వ్యవధిలో నేలమట్టమయ్యాయి. భవనాల కూల్చివేత సమయంలో దట్టమైన పొగ అలుముకోవడంతో ముందే చుట్టు ప్రక్కల వారిని ఖాళీ చేయించారు. కొన్ని క్షణాల్లోనే భవనాలు నేలకూలగా, శిథిలాల తొలగింపు ప్రక్రియను సైతం యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. కూల్చివేసిన భవనాల స్థానంలో మరింత ఎత్తైయిన భారీ బహుళ అంతస్థుల నిర్మాణాల భవనాలను మరో రెండు, మూడేళ్లలో నిర్మించేందుకు యజమానులు సిద్ధమయ్యారు.



శనివారం జైపూర్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్ తదితరులు

# సెంట్రల్ జైలులో చంద్రబాబు విచారణ

>> మరో విధంగా నిబంధనలు ఉండటంపైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించి ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. విచారణ సాయంత్రం అయిదున్నర గంటలతో ముగించారు. ప్రతి గంటకు 5 నిమిషాల విరామం ఇచ్చారు. ఈ సమయంలో చంద్రబాబునాయుడు న్యాయవాదులతో మాట్లాడుకునే అవకాశం కల్పించారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు భోజన విరామం ఇచ్చారు. చంద్రబాబుకు ఇంటి నుంచి వచ్చిన భోజనాన్ని అందించారు. చంద్రబాబునాయుడితో విచారణ మొత్తం వీడియో చిత్రీకరించారు. ఆయన చెప్పిన సమాధానాలను రికార్డు చేశారు. ఆదివారం నాడు రెండవ రోజు విచారణ కొనసాగనుంది. సాయంత్రం అయిదున్నర గంటల వరకు విచారణ పూర్తి చేసిన తరువాత డాక్యుమెంట్లను, రికార్డు చేసి సమాధానాలను కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. సిఐడికి చెందిన తొమ్మిది మంది అధికారులు ఈ విచారణలో పాల్గొన్నారు. ప్రతి గంటకు ఇద్దరు అధికారులు చొప్పున ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. కాగా నారా లోకేష్ న్యూఢిల్లీలో ఉండి అక్కడ సీనియర్ న్యాయవాదులతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. రాజమండ్రిలో నందమూరి బాలకృష్ణతో పాటు, భువనేశ్వరి, బ్రాహ్మణిలు పరిస్థితిని పరిశీలిస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నేతలు రాజమండ్రిలోనే ఉంటూ వీరికి అందుబాటులో ఉన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత రాజమండ్రికి వచ్చి భువనేశ్వరి, బ్రాహ్మణిలను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. కాగా చంద్రబాబునాయుడిని విచారించిన సమయంలో జైలు పరిసరాల్లో భారీ బందోబస్తును ఏర్పాటుచేశారు. చంద్రబాబునాయుడికి ప్రత్యేక కేటగిరి భద్రత ఉన్న దృష్ట్యా పరిసరాల్లో అనుమానితులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

**విచారణలో పాల్గొన్న సిఐడీ అధికారుల బృందం**

రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును విచారించేందుకు 12 మందితో కూడిన సిఐడీ బృందం వచ్చింది. వారిలో ముగ్గురు సిఐడీ డిఎస్పీలు ఎం.ధనుంజయుడు, వి.విజయభాస్కర్, ఏ.లక్ష్మినారాయణ, నలుగురు ఇన్స్‌పెక్టర్లు ఎంఎల్‌వి మోహన్ కుమార్, వై.రవికుమార్, ఐ.శ్రీనివాస్, సిహెచ్.సాంబశివరావు ఎఎస్ఐ పి.రంగనాయకులు, కానిస్టేబుల్ ఎం.సత్యనారాయణలు ఉన్నారు.

## నవదీప్‌ను ప్రశ్నించిన నార్కోటిక్ అధికారులు

>> తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అధికారులు ఈ కేసులో నవదీప్‌ను ఎ29గా చేర్చారు. డ్రగ్స్ కేసులో తన పేరును చేర్చడంతో షాక్ కు గురైన నవదీప్ వెంటనే హైకోర్టును ఆశ్రయించి పోలీసులు తనను అరెస్టు చేయకుండా స్టే తెచ్చుకున్నారు. ఇదే సమయంలో టి.నాబ్ అధికారులు నవదీప్ వ్యవహారం పై హైకోర్టుకు నివేదిక ఇవ్వడంతో పాటు అతన్ని విచారించాల్సిన అవసరాన్ని తెలియచేశారు. దీంతో నవదీప్ మరోసారి హైకోర్టును ఆశ్రయించగా అక్కడ అతనికి చుక్కె దురయ్యింది. పోలీసుల విచారణకు సహకరించాలని హైకోర్టు ఆదేశించడంతో అతను పోలీసులు ఇచ్చిన నోటీసులను తీసుకుని ఇందులో భాగంగా శనివారం నాడు విచా రణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా టాలీవుడ్ డ్రగ్స్ కేసులో పట్టుబడ్డ రాంచందర్ అలియాస్ రాంచంద్ అనే వ్యక్తితో వున్న సంబంధాలతో పాటు తెలుగు సినీ నిరాతల్లో మాదకద్రవ్యాలు తీసుకునే వారి గురించి నార్కోటిక్ బ్యూరో అధికారులు నవదీప్‌ను ప్ర శ్నించినట్లు సమాచారం. గతంలో నవదీప్‌పై నమోదైన కేసుల గురించి కూడా ఆరా తీశారని సమాచారం. కాగా విచారణ తరువాత బయట మీడియాతో మాట్లాడిన నవదీప్ తనకు మాదకద్రవ్యాల అలవాటు లేదని తెలిపాడు. రాంచంద్ తన కు పదేళ్ల క్రితమే పరిచయం వుందని, అయితే అతని నుంచి తాను ఎలాంటి డ్రగ్స్ ఖరీదు చేయలేదని, ఎవరికీ డ్రగ్స్‌ను సరఫరా చేసింది లేదని చెప్పాడు. నార్కోటిక్ వి భాగం అధికారులు డ్రగ్స్ కేసుకు సంబంధించి నోటీసులు ఇవ్వడం వల్లే తాను విచారణకు వచ్చానని తెలిపాడు. గతంలో తాను ఓ పబ్‌ను నిర్వహించడంతో అప్పటి ఘ టనలపై ఆరా తీశారని నవదీప్ తెలిపాడు. గతంలో తనను ఈడీతో పాటు సిట్ వి చారించిందని, ఇప్పుడు నార్కోటిక్ విభాగం విచారిస్తోందని అతను తెలిపాడు. అధి కారులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం చెప్పానని, అవసరం అయితే మరోసారి విచారణకు పిలుస్తామని చెప్పారని నవదీప్ తెలిపాడు. తన సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారని అతను తెలిపాడు. తన ఏడేళ్ల ఫోన్ కాల్ డే టా ఆధారంగా విచారణ చేసినట్లు అతను చెప్పాడు. డ్రగ్స్ కేసులో నార్కోటిక్ విభాగం బాగా పనిచేస్తోందని నవదీప్ కితాబునిచ్చాడు.

## వారం - వర్జ్యం

**24-9-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
నవమి ఉ.10.23, దశమి తె.4.21
పూర్వాషాఢ మ.1.41
వర్జ్యం: రా.9.06-10.35
దుర్ముహూర్తం: సా.4.25-5.13
శుభ సమయం: లేదు
రాహుకాలం: సా.4.30-6.00 వరకు

## వారఫలం

**మేషం:** శ్రమకు ఫలితం దక్కుతుంది. పనులలో పురోగతి ఉంటుంది. క్రయ-విక్రయాల్లో లాభాలు పొందుతారు.

**వృషభం:** నూతన ప్రయత్నాలు అనుకూలించవు. రాబడి తగ్గుతుంది. సోదరుల నుండి ధన లాభం.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల ప్రస్తావన ఉంటుంది. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం:** మనస్పర్థలు తొలగుతాయి. ఆర్థికంగా బాగుంటుంది. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**సింహం:** పనులలో విజయం సాధిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. అరుదైన ఆహ్వానం అందుకుంటారు.

**కన్య:** మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల:** ఆకస్మిక ధన లాభం. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. వ్యాపారం విస్తరిస్తారు.

**వృశ్చికం:** పనులలో విజయం సాధిస్తారు. ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుతాయి. ఆకస్మిక ధన లాభం.

**మకరం:** సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి. వ్యాపారులకు లాభం.

**కుంభం:** శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వివాదాలు తీరుతాయి.

**మీనం:** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఆకస్మిక ధన లాభం పొందుతారు. నూతన వస్తువులు కొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మోడీ రాక

>> ఇందులో భాగంగా అక్టోబర్ 1న ప్రధాని నరేంద్రమోడీ మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. అనంతరం అక్టోబర్ నెలలోనే బిజెపి జాతీయ నేత, కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాలతోనూ బహిరంగ సభలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు

>> 11న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి బయోమెట్రిక్ సహా నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనలన్నింటినీ అమలు చేస్తూ తిరిగి నిర్వహించాలని హైకోర్టు టీఎస్‌పీఎస్‌సీని ఆదేశించింది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనలు అభ్యర్థులతోపాటు టీఎస్‌పీఎస్‌సీ కూడా ఖచ్చితంగా పాటించాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఎప్పటికప్పుడు మార్చుకునే అధికారం టీఎస్‌పీఎస్‌సీకి ఉన్నప్పటికీ.. నిబంధనలను మారిస్తే నోటిఫికేషన్‌ను సవరించాల్సి ఉంటుందని ఉన్నత న్యాయస్థానం తెలిపింది. పరీక్షను గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించి పేపర్ లీకేజీ తరువాత మళ్లీ నిర్వహించినప్పటికీ గతంలో ఇచ్చిన నోటిఫికేషన్‌లో మార్పులు లేవని హైకోర్టు గుర్తు చేసింది. గ్రూప్-4లో సవరణలు చేసిన విధంగా.. గ్రూప్-1కి చేయలేదని కోర్టు తీర్పులో ప్రస్తావించింది. గ్రూప్-1 ప్రాధాన్యం, అభ్యర్థులపై ప్రభావం తెలిసినప్పటికీ పరీక్ష నిర్వహణ, పరీక్ష రాసిన అభ్యర్థుల డేటా సేకరణలో టీఎస్‌పీఎస్‌సీ తీసుకోవల్సినంత జాగ్రత్తలు తీసుకోలేదని హైకోర్టు తప్పు పట్టింది. పరీక్ష రాసిన వారి సంఖ్య వెబ్‌నోట్‌లో ఒక విధంగా .. కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో మరో విధంగా ఉందని పేర్కొంది. శనివారం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు అంశంపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్‌లో సవాలు చేసేందుకు టీఎస్‌పీఎస్‌సీ సిద్ధం అవుతున్నట్టు తెలుస్తోంది. తీర్పు పూర్తి పాఠం వెలువడిన అనంతరం అధ్యయనం చేసి.. సోమవారం లేదా మంగళవారం వరకు డివిజన్ బెంచ్‌లో తీర్పును సవాలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# గ్రూప్-1 పరీక్షలు రద్దు సర్కారు అసమర్థ పాలనకు నిదర్శనం

● కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వ అసమర్థ ప్రజాపాలన, సరైన నిర్ణయాలు తీసుకోవడలో వైఫల్యం కారణంగానే వరుసగా రెండోసారి రాష్ట్రంలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలు రద్దు కావడం దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న నాలుగు లక్షల మంది యువతో నైరాశ్యం నింపేలా కెసిఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు, నిధుల విషయంలో ఎలాగు దగాపడుతున్నాం, ఇప్పుడు నియామకాల విషయంలోనూ రాష్ట్రం ప్రభుత్వ వైఫల్యం యువతకు శాపంగా మారిందన్నారు. దరఖాస్తుల మొదలుకుని ప్రతి అంశంలోనూ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. హాల్ టికెట్లలపై ఫోటోలు లేకపోవడం, బయోమెట్రిక్ స్క్రీనింగ్‌ను తొలగించడం ద్వారా పరీక్షల్లో అక్రమాలకు ఆస్కారం కల్పించినట్లు అయిందన్నారు. ఇలా గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ విషయంలో సర్కారు నిర్లక్ష్యాన్ని కొందరు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో పరీక్షలను రద్దు చేయడం మినహా న్యాయస్థానం ముందు వేరే అవకాశమే లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో యువత భవిష్యత్తుకు భద్రత, భరోసా కల్పించలేని కెసిఆర్ ప్రభుత్వానికి అధికారంలో ఉండే నైతకి అర్హత లేదన్నారు.

ప్రభుత్వానికి నిరుద్యోగ యవుత పట్ల చిత్తశుద్ధి లేదు: బిజెపి నేత విక్రంగౌడ్ ప్రభుత్వానికి నిరుద్యోగ యువత పట్ల చిత్తశుద్ధి లేదని బిజెపి నేత విక్రంగౌడ్ ఆరోపించారు. మద్యం నోటిఫికేషన్‌పై ఉన్న శ్రద్ధ, ఉద్యోగ నోటిఫికేషన్‌పై లేదన్నారు. బయోమెట్రిక్ విధానం పెడితే ఖర్చవుతుందని, ప్రభుత్వం కక్కుర్తిపడటం వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారన్నారు. టిఎస్‌పిఎస్‌ని వెంటనే ప్రక్షాళన చేయాలని, చైర్మన్ ఈ ఘటనకు బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మద్యం నోటిఫికేషన్ తప్ప, ఏ నోటిఫికేషన్ సక్రమంగా ఇవ్వలేదన్నారు. గ్రూప్ 1 పరీక్షలు రాసిన అభ్యర్థులకు వెంటనే నష్టపరిహారం అందివ్వాలన్నారు.టిఎస్‌పిఎస్‌సి వెంటనే ప్రక్షాలన చేయాలని, చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



## ఖమ్మం జైలును తనిఖీ చేసిన వరంగల్ రేంజ్ డిఐజి

**ఖమ్మం, ప్రభాతవార్త:** సాధారణ తనిఖీల్లో భాగంగా వరంగల్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్(డీఐజీ) ఎం సంపత్ ఖమ్మం దానవాయిగూడెం జైలును శనివారం తనిఖీ చేశారు. డీఐజీగా బాధ్యలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా జిల్లా జైలు, ఖమ్మంను ఆయన సందర్శించారు. తనిఖీల్లో భాగంగా ముద్దాయిల బ్యారక్‌లను పరిశీలించారు. అలాగే ముద్దాయిలకు కల్పించే వసతులు, ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముద్దాయిల పరివర్తన కోసం నడుపుతున్న ఉన్నతి కార్యక్రమంలో భాగంగా విద్యాదాన కార్యక్రమంను, తరగతులను పరిశీలించారు. అనంతరం ముద్దాయిలు నడుపుతున్న పరిశ్రమని(స్టీల్, నర్సరీ)ని, దానవాయిగూడెంలో పెట్రోల్ బంక్‌ను పరిశీలించారు. అలాగే జైలు రికార్డులను, రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. అధికారులతో సమావేశమై జైలు భద్రత, ముద్దాయిల ఆరోగ్యం, ఆహార పరిస్థితులపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జైలు పర్యవేక్షణాధికారి వెంకటేశ్వర్లు, జైలర్లు సక్రూ నాయక్, లక్ష్మీనారాయణ, డిప్యూటీ జైలర్లు, వార్డర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో ఇద్దరు మృతి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో శనివారం వేరు వేరు చోట్ల పిడుగు పడడంతో ఇద్దరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫాబాద్ మండలంలోని హీరాపూర్ గ్రామంలో బోయిరే విట్టు తన పోలంలో యూరియా వేసేందుకు కుటుంబ సమేతంగా వెళ్లాడు. బోయిరే మీనా, ఆమె తల్లి లక్ష్మీ, ఆమె కుమారుడు బందు పొలంలో యూరియా వేస్తున్నారు. ఆకస్మాత్తుగా పిడుగు పడడంతో బోయిరే మీనా అక్కడిక్కడే మృతి చెందగా, తల్లి లక్ష్మీ కొంత దూరంలో ఉండగా, గాయాలయ్యాయి. లక్ష్మిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లక్ష్మీ ఆసిఫాబాద్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుంది. విట్టు, బందు దూరంగా ఉండడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. అద విధంగా మండలంలోని చిర్రకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని గుట్టచెల్మ గ్రామంలో పొలం దున్నుతున్న ఆత్రం దేవ్‌రావు పై కూడా పిడుగుపడడంతో అక్కడక్కకడే మృతి చెందాడు. ఇద్దరి మృతదేహాలు పోస్టుమార్టం నిమిత్తం ఆసిఫాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో వారి గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## స్వరాష్ట్రంలో పెద్ద కొలువులేవి?

వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ఉద్యమంలో గ్రూప్-1 రాయకుండ్రి, మనయ్, మనమే రాసుకుందామని రెచ్చగొట్టిన దొర, ఎక్కడి పోయే స్వరాష్ట్రంలో పెద్ద కొలువులు? అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఊరించి, ఊరించి తొమ్మిది సంవత్సరాలకు ఇచ్చిన ఒక్క నోటిఫికేషన్ గట్టుదాటకపోయే అన్నారు. ఒక్కరికి ఉద్యోగం దక్కకపోయే అంటూ ప్రశ్నించారు. 503 పోస్టులకు రెండుసార్లు పరీక్షలు జరిగిన రద్దైన ఘటన, దేశంలోనే మీ అసమర్థ విధానాలకు ఒక దర్పణం అన్నారు. పాలన చేతకాదనడానికి నిదర్శనం అన్నారు. పోటీ పరీక్షలు పెట్టరాదని బయటపడిన వాస్తవం అన్నారు. సంతో కూరగాయలు అమ్మినట్లు అమ్మడమే అన్నారు. నిరుద్యోగుల జీవితాలో చెలగాటం ఆడటమే అన్నారు. టిఎస్‌పిఎస్‌సికి విశ్వసీయత లేదని చెప్పినా, దర్యాప్తు జరుగుతున్నప్పుడు పాత బోర్డుతో పరీక్షలు వద్దని మొత్తుకున్నా, బయోమెట్రిక్ విధానాన్ని ఎందుకు ఎత్తివేశారని నెత్తినోరు బాదుకున్నా, పట్టింపులేకుండా పరీక్షలు పెట్టిన మీకు హైకోర్టు తీర్పు ఒక చెంపపెట్టు అన్నారు. లీకుల సూత్రదారులను పక్కన పెట్టుంటే, నిరుద్యోగుల డిమాండ్‌లను గౌరవించుకుంటే పకడ్బందీగా పరీక్షల నిర్వహణ చేస్తుంటే మరోసారి 2.37 లక్షల మంది గ్రూప్ 1 అభ్యర్థులకు నష్టం జరిగేది అన్నారు. నియంత కెసిఆర్ దీనికి పూర్తి బాధ్యత వహించాలి అన్నారు. నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## త్వరలోనే రాష్ట్ర కాంగ్రెస్ జాబితా : మాణిక్‌రావ్ ఠాక్రే

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలో చేరేవారికి ఏలాంటి అడ్డంకులు లేవని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం న్యూఢిల్లో వికరాబాద్ జిల్లా తాండూర్ పట్టణం మాజీ మున్సిపల్ చైర్మన్ సంపత్‌కుమార్, వ్యాపారవేత్త పి.శ్రీనివాసరెడ్డి, నకిరెకల్ రాజకీయ నాయకులు అనేక మందిని రేవంత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ రావడానికి సోనియాగాంధీ కారణమని మాణిక్‌రావ్ ఠాక్రే మాట్లాడుతూ అన్నారు. త్వరలోనే జాబితాను ప్రకటిస్తామని తొలి జాబితాలో 50పేర్లువుంటాయని తెలిపారు. కాంగ్రెస్‌లో ఇంకా చేరికలు వుంటాయని ఆయన తెలిపారు.

## చంద్రబాబు అరెస్ట్‌పై కెసిఆర్ స్పందించాలి

● నేడు ఎన్టీఆర్ ఘాట్ వద్ద మోత్కుపల్లి దీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 23:** టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను రాజకీయాలకు అతీతంగా ఖండించాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు కోరారు. చంద్రబాబు అరెస్ట్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో కెసిఆర్ పని చేశారని, తాను ఎన్టీఆర్ ప్రభుత్వంలో పని చేశానని పేర్కొన్నారు. రాజకీయాలు పక్కనపెట్టి కెసిఆర్ స్పందిస్తే... ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. శనివారం ఎన్టీఆర్ ఘాట్‌లో ఎన్టీఆర్ సమాధి వద్ద నివాళులు అర్పించిన అనంతరం ఆయన చంద్రబాబు అరెస్ట్‌పై మాట్లాడారు. తాను బిఆర్ఎస్‌లోనే ఉన్నానని, తాను వ్యక్తిగతంగా చంద్రబాబు అరెస్ట్‌పై స్పందిచానని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబు కచ్చితంగా గెలుస్తారన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఎన్టీఆర్ ఘాట్‌లో నిరసన దీక్ష చేపడతానని, ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిరసన దీక్ష చేస్తానని అన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేయడంపై జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. జైలులో చంద్రాబుకు ఏదైనా జరిగితే జగన్‌దే బాధ్యత అని, జగన్ వైఖరిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు లాంటి నేతలను తీసుకెళ్లి జైలులో పెట్టి రాక్షసానందం పొందుతున్నారని, వైఎస్ కూడా ఇలా ఇప్పుడు పరిపాలన చేయలేదన్నారు. జగన్‌ను నమ్మి ఏపీ ప్రజలు పూర్తిగా మోసపోయారని పేర్కొన్నారు. ఏపీలో దళితులపై ఇన్ని ఘోరాలు గతంలో ఎప్పుడూ జరగేలేదని, ఏపీ సిఎం జగన్ దళిత ద్రోహి అని విమర్శించారు. దళిత డ్రైవర్‌ను చంపి మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చి అప్పగించారని, పులివెందులలో దళిత మహిళను అత్యాచారం చేసి చంపారని ఆరోపించారు.

ప్రజల కోసం ఐదేళ్లలో బడ్జెట్‌లో రూ.7-8 లక్షల కోట్లు ఖర్చు చేసిన పెద్ద మనిషి చంద్రబాబు, అలాంటి వ్యక్తి... ముష్టి రూ.300మ కోట్లను ఆశపడతారా? అని ఏపి ప్రభుత్వాన్ని మోత్కుపల్లి నిలదీశారు. ఎప్పుడూ ప్రజల బిడ్డనని చెప్పుకునే జగన్... ఎవరి బిడ్డా కాదని, విచిత్రమైన బిడ్డ అని ఆయన ఎద్దేవా చేశారు. జైలులో చంద్రబాబుకు ఏదైనా జరిగితే... పూర్తి బాధనయత జగన్‌దేనని పేర్కొన్నారు. రాజమండ్రికి వెళ్లి భువనేశ్వరిని పరామర్శిస్తానని, అవకాశం ఉంటే చంద్రబాబును ములాఖత్‌తో కలుస్తానని తెలిపారు.

## దేశ మూలవాసులకు సాంస్కృతిక పునర్జీవన ఉద్యమం జరగాలి

భారత్ ముక్తిమోర్చా జాతీయ అధ్యక్షుడు వామన్ మేశ్రమ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి) సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** దేశ మూలవాసులకు అసలైన సాంస్కృతిక పునర్జీవన ఉద్యమం జరగాల్సిన అవసరం ఉందని భారత్ ముక్తిమోర్చ జాతీయ అధ్యక్షుడు వామన్ మేశ్రమ్ అన్నారు. జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ స్థాపించడం ద్వారా స్థానిక బహుజనుల స్వతంత్ర ఉద్యమాన్ని ప్రారంభించిన తీవ్రమైన మేథోమధనం



కార్యక్రమంలో పాల్గొన్న భారత్ ముక్తిమోర్చ జాతీయ అధ్యక్షుడు వామన్ మేశ్రమ్, చిత్రంలో సత్యశోధక్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య

అని అన్నారు. శనివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య వి జ్ఞానకేంద్రంలో సత్యశోధక్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య ఆధ్వర్యంలో సత్యశోధక్ సమాజ్ 150 సంవత్సరాలు మహోత్సవ సభ జరిగింది. పూలే దంపతులు 1848 నుంచి 1873 వరకు 25 సంవత్సరాలు ఈ దేశంలో మొట్టమొదటి బీసీ, ఎస్సీ, ఎస్టీ మత మైనారిటీలకు విద్యను అందించడానికి విద్యాఉద్యమం నడిపారని, సత్యశోధక్ సమాజ్ ద్వారా మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఉద్యమించారన్నారు.

పురోహితుల ద్వారా ఏర్పడిన అసత్యమైన సమాజ వ్యవస్థ సత్యాన్ని శోధించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని, అందులో ప్రధానంగా బాల్యవివాహాలకు వ్యతిరేకించడం, కులాంతర వివాహాలు, మతాంతర వివాహాలు నిర్వహించడం, మనిషి పుట్టినప్పటి నుంచి మరణించే వరకు మానవుని జీవన గమనంలో నిర్వహించుకునే ప్రతి కార్యక్రమాన్ని సత్యశోధక్ సమాజ్‌లో నిర్వహించడానికి గల ఒక ప్రణాళిక బద్ధమైన కార్యక్రమాలు రూపొందించారని, అందులో ప్రదానంగా సత్యశోధక్ ఆదర్శ వివాహాలు, నామకరణ మహోత్సవాలు, కేశకండనాలు, జ్ఞాన వస్త్రధారణ మొదలుగు అనేక సంఘసంస్కరణల కార్యక్రమాలు నిర్వహించారన్నారు. సత్యశోధక్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య మాట్లాడుతూ దేశ మూలవాసులకు అసలైన సాంస్కృతిక పునర్జీవన ఉద్యమం జరగాల్సిన అవసరం ఉందన్నారు.

## సందేశాత్మక చిత్రాలతో కోట్లాదిమంది మదిని దోచిన మురళీమోహన్

● స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** 5దశాబ్దాలకుపైగా నటజీవితంతో చలనచిత్ర తదితర ఎన్నోరంగాల్లో తనవంతు సేవలందిస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన ఎం.మురళీమోహన్ ఆదర్శనీయుడని, సినిమాల్లో పోషించిన ప్రతీపాత్రకు నటజీవింపోస్తూ ప్రకృతికి, సమాజానికి దగ్గరగా ఉండే సినిమాంటే సందేశాత్మకంగా ఉండాలని, అలాంటి సినిమాల్లో నటించి కోట్లాదిమంది ఆదరణ, అభిమానం చూరగొన్నవ్యక్తని తెలంగాణ శాసనసభ అధిపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కొని యాడారు.



ఎం.మురళీమోహన్‌కు ఆత్మీయసత్కారం చేస్తున్న అసెంబ్లీ స్పీకర్ శ్రీనివాసరెడ్డి, రమణచారి, రఘురామ్ తదితరులు

డా. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యా సంలో డా. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నింటికీమించి మంచి మనసున్న నంది నాటకోత్సవం- అవార్డులకు నాందిపలికి మహోన్నతవ్యక్తి మాగంటి మురళీమోహన్‌కు ఆత్మీయ సత్కారం జరగడం ఒక మహాభిషేకమని అభివర్ణించారు. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మవిభూషణ్ నటసమ్రాట్ డా. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి మహోత్సవం సందర్భంగా రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి, ఎం.రఘురామ్ తదితరులతో కలిసి ప్రముఖ సినీనటుడు, నిర్మాత, కిన్నెరసంస్థ ప్రారంభకుడు, మాజీ ఎంపి మాగంటి మురళీమోహన్ సహస్ర చంద్రదర్శనం- సినీజీవిత స్వర్ణోత్సవం సందర్భంగా ఘనంగా ఆత్మీయ సత్కారం కావించి శుభాభినందనలు తెలిపారు. సభకుముందు అక్కినేని సినీసంగీత విభావరి ఆహుతులకు వీనులవిందు కావించింది.

## డిజిటల్ మీడియా విభాగానికి ఐదు కేంద్ర అవార్డులు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** తెలంగాణ డిజిటల్ మీడియా విభాగం 5 కేంద్ర అవార్డులను కైవసం చేసుకుంది. ఈ మేరకు ఢిల్లీలో జరిగిన 17వ గ్లోబల్ కమ్యూనికేషన్ కాంక్లేవ్‌లో ఈ అవార్డులను ప్రదానం చేసినట్లు శనివారం ఒక ప్రకటనలో సంస్థ తెలిపింది. మాజీ కేంద్ర మంత్రి ముఖ్తర్ అబ్బాస్ నఖ్వీ చేతుల మీదుగా డిజిటల్ విభాగం డైరక్టర్ దిలీప్ సోషల్ మీడియా పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సామాజిక మాధ్యమాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులకు ఈ అవార్డును పీఆర్సీ అందిస్తుంది. ఈ అవార్డుతో పాటు, డిటల్ మీడియా విభాగం 2023 సంవత్సరానికి గాను మరో నాలుగు పీఆర్సీ ఎక్సలెన్స్ అవార్డులను గెలుచుకుంది. సోషల్ మీడియా ఉత్తమ వినియోగం అవార్డు, ఉత్తమ వార్షిక నివేదిక అవార్డు (తెలంగాణ ఐటీ శాఖ వార్షిక నివేదిక 2022-23), ప్రజా సేవల ప్రకటనల అవార్డు (మన ట్యాంక్ బండ్‌ని శుభ్రంగా, అందంగా ఉంచుకుందాం వీడియో), ఉత్తమ ప్రభుత్వ కమ్యూనికేషన్ ఫిల్మ్‌కు (కాళేశ్వరం-తెలంగాణ జల విప్లవం వీడియో) పురస్కారాలు లభించాయి. తెలంగాణ డిజిటల్ మీడియా విభాగం తరపున సహాయ సంచాలకులు, డిజిటల్ మీడియా కన్సల్టెంట్ నరేందర్, మాధవ్‌లు ఈ అవార్డులను అందుకున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** తెలంగాణ శాసనససభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ జాబితా కసరత్తు చేస్తూన్నామని ఆయన తెలిపారు. ఈ రోజు కూడా జాబితా రూపకల్పనలో వున్నామని ఏలాంటి గందరగోళం లేదని అందరి సమ్మతితోనే జాబితా వుంటుందని తెలిపారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా తుక్కుగూడా సభ విజయవంతమైందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలకు గౌరవం, సేచ్చలేదని వారు సామాజిక న్యాయం కోరుకుంటున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## తెలంగాణకు భారీ వర్షసూచన

అక్టోబరు తొలి వారంలో రుతుపవనాల తిరోగమనం

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదివారం, సోమవారాల్లో వివిధ జిల్లాల్లో వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఇందులో భాగంగా ఆదివారం నిర్మల్, జగిత్యాల, సిరిసిల్లా, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, సిద్దిపేట్‌లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వివరించింది. సోమవారం కూడా కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని తెలియచేసింది. మరోపక్క నైరుతి రుతుపవనాలు అక్టోబరు మొదటి వారంలో తెలంగాణ నుండి తిరోగమనం ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

హైదరాబాద్‌తో సహా మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెలాఖరు నాటికి సాధారణ వర్షపాతం ఉంటుందని, అక్టోబరు నెల ప్రారంభంలో వాతావరణం క్రమంగా మారుతుందని స్పష్టం చేసింది. కాగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో చెదురుమదురు జల్లులు పడ్డాయి. గడచిన 24 గంటల్లో ఆసిఫాబాద్ జిల్లాలో 17.8 మిల్లీ మీటర్లు, నిర్మల్‌లో 10.3 మిల్లీ మీటర్లు, మంచిర్యాలలో 9.9 మిల్లీ మీటర్లు, ఆదిలాబాద్‌లో 6.6 మిల్లీ మీటర్లు మేర వర్షపాతం రికార్డయింది.

## మహిళా రిజర్వేషన్ బిల్లు బిజెపి ఎన్నికల ప్రచార అస్త్రమేనా?

దేశవ్యాప్తంగా పొత్తు విషయంలో జాతీయ నాయకత్వం చర్చ

కమ్యూనిస్టులకు గౌరవం లేకుంటే ప్రజలకు గౌరవం లేనట్టే

ప్రజాఉద్యమాల చరిత్ర కమ్యూనిస్టు పార్టీది

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**ఖమ్మం, ప్రభాతవార్త:** ఇటీవల నిర్వహించిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా బిల్లును ఆమోదించిందించిన బిజెపి ప్రభుత్వం ఈ బిల్లును ఎన్నికల అస్త్రంగా మార్చుకుంటుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఆరోపించారు.శనివారం రోజున పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్‌ను తామే ఆమోదించామని గొప్పలు చెప్పుకుంటోందని వాస్తవానికి 1996 సంవత్సరంలోనే సిపిఐ పార్టీకి చెందిన అప్పటి పార్లమెంట్ సభ్యురాలు గీతా ముఖర్జీ ఈ బిల్లు ప్రవేశ పెట్టగా అప్పటి నుండి ఎన్నో పోరాటాల ద్వార దేశ వ్యాప్తంగా నిరసనల మధ్య దిక్కు తోచని స్థితిలో మోడీ ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించారన్నారు.ఇక పొత్తుల విషయంలో సిపిఐ,కాంగ్రెస్ జాతీయ నాయకత్వం చర్చలు జరుపుతోందని,ఇండియా కూటమితో వామపక్షాలు దేశ రాకీయాలు మార్చేందుకు బిజెపి హటావో దేశ్‌కి బచావో నినాదంలో ఎవరితో పొత్తు ఉన్నా లేక పోయినా సిపిఎం పార్టీతో కలసి పోటీకి దిగుతున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఉధ్యమాలు చేసిన ఘనత సిపిఐ పార్టీకే దక్కుతోందని ఈ ప్రాంతంలో కమ్యూనిస్టులకు గౌరవం లేకపోతే ప్రజలకే గౌరవం లేనట్టేనని పేర్కొన్నారు.హుస్నాబాద్ గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని గతంలో ఆరుసార్లు కమ్యూనిస్టు ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి చెరిత్ర సృష్టించిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రజా ఉధ్యమాల ద్వారానే హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా సిపిఐ పార్టీ ఎమ్మెల్యే ఉన్న సమయంలోనే ప్రతీ గ్రామానికి వ్యవసాయ భూములు,ఇండ్ల స్థలాలు ఇండ్లు ఇప్పిచడంతో పాటు మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందిచాలనే ఉద్దేశంతో గౌరవెల్లి ప్రాజెక్టును సైతం తీసుకొచ్చామని గుర్తు చేస్తూ ..ప్రజా బలంతోనే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ బరిలో సిపిఐ పార్టీ పోటీకి దిగుతోందన్నారు.అంతే కాకుండా రాష్ట్రంలో పార్టీ బలంగా ఉన్న అన్ని ప్రాంతాలల్లో సైతం బరిలో ఉంటుందని స్పష్టం చేశారు.వచ్చే ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు బలహీన వర్గాల ఆశాకిరణమైన తమ పార్టీని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవణ్,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపెల్లి శ్రీనివాస్‌రావు,జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకటస్వామి,బిక్షపతి,పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్,పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షులు కొమ్ముల భాస్కర్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్,అధ్యక్షులు సంగెం మధుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులతోపాటు బదలీలు చేపట్టాలి

మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులతోపాటు బదలీలను కూడా చేపట్టాలని మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. మల్టీజోన్-2లోని ప్రధానోపాధ్యాయుల పదోన్నతులను కోర్టు ద్వారా అనుమతి తీసుకొని ప్రక్రియ చేపట్టాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణకు లేఖ ద్వారా చెప్పారు. వాస్తవానికి ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు మల్టీజోన్-2లోని 14 జిల్లాల నుంచి స్కూల్ అసిస్టెంట్ సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని మల్టీజోన్-2 సీనియారిటీ తయారుచేస్తారు. కాబట్టి ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు ఎలాంటి న్యాయపరంగా సమస్య లేదు. కావున అట్టి విషయాన్ని కోర్టుకు తెలిపి అనుమతి తీసుకొని ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలని కోరారు. 8 సంవత్సరాల తరువాత పదోన్నతులు జరుగుతున్నాయని ఒకదాని తరువాత ఒకటి ప్రస్తుత షెడ్యూల్‌లోనే నిర్వహించాలని కోరడం జరిగిందన్నారు. హైకోర్టు తుది తీర్పుకు అనుగుణంగా పండిట్స్, పీఈటీల పదోన్నతులు ప్రస్తుత షెడ్యూల్‌లోనే చేపట్టాలని కోరారు. అదేవిధంగా ముఖ్య మంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా 10,000 పీఎస్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసి పదోన్నతులు వెంటనే చేపట్టాలని మంత్రిని ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి లేఖలో కోరారు.

## మూసివేతలో పత్తి మిల్లులు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పత్తి మిల్లులు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. యార్న్ ధరలు పెరిగి మల్టీ నేషనల్ కంపెనీల నుండి ఆర్డర్లు లేకపోవడంతో ఉన్న కొద్ది పాఇ పత్తిని జిన్నింగ్, స్పిన్నింగ్ చేసేలా కన్పించడం లేదు. దీంతో సరుకు లేక మిల్లులు మూసేసుకుంటున్నారు. పెరిగిన పత్తి ధర, మార్కెట్‌లో యార్న్‌కు పడిపోయిన ధరలతో, కరెంటు బిల్లులు, సిబ్బంది వేతనాలు ఇచ్చే పరిస్థితి మిల్లు యజమానులకు కనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో మిల్లులు నడిపితే కోటి నుండి 3 కోట్ల రూపాయల వరకూ నష్టం వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో మిల్లులను నడపకుండా ఉంటే 50 లక్షల రూపాయల వరకూ సీజన్‌లో నిర్వహణ ఖర్చుల కింద చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు. దీనికి తోడు పత్తి పెద్ద ఎత్తున మిల్లులకు వస్తే హామీలీల చార్జీలు వసూలు చేసుంటారు, అదే పత్తి రాని క్రమంలో వారికి గిట్టుబాటు కాదు. ఈ నేపథ్యంలో పత్తి మిల్లుల యజమానుల నుండి వేతనాల రూపంలో వసూలు చేస్తారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం. 12/SE/TS/R&B/MBNR/2023-24,
తేది: 22-09-2023
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం క్రింద మహబూబ్‌నగర్ జిల్లాలో (నాలుగు) పనులు, నారాయణ్‌పేట జిల్లాలో (రెండు) 2 పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండరుదారులు, టెండర్ షెడ్యూల్స్‌ను https://tender.telangana.gov.in పై 26.09.2023 మ.3.00గం. నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేది: 04.10.2023 మ.3.30గం. వరకు.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్ : మహబూబ్‌నగర్.
DIPR.No. 1766-DP/CL/Advt/1/2023-24
తేది: 23.09.2023

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.15/2023-24
తేది: 22-09-2023
ఖమ్మం, (R&B) డివిజన్ పరిధిలో, 16నం.ల FDR పనులు మరియు 6నం॥ల భవన మరమ్మతు పనులకు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ క్రింద టెండర్లు కోరబడుతున్నవి. టెండరుదారులు, టెండర్ షెడ్యూల్‌ను https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేదీ: 30.09.2023 మ.3.00గం. వరకు. తదుపరి వివరాలు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వద్ద చూడవచ్చును. ఫోన్ నం. 9440818085.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) డివిజన్:: ఖమ్మం.
DIPR.No. 1760-DP/CL/Advt/1/2023-24
తేది: 23.09.2023

పేద, మధ్య తరగతి వర్గాలను ఎవరిని కదిలించినా పదిమాటల్లో కనీసంరెండు మూడు అయినా పెరిగిన ధరల గురించే ఉంటున్నాయి. బియ్యానికి రెక్కలొచ్చాయి. పెద్ద ఎత్తున పెంచిన కరెంటుబిల్లులు షాక్ ఇస్తున్నాయి. పాల ధరలు పెరిగాయి. పప్పుల రేట్లు అందకుండా పోయాయి. పెరిగిన ఛార్జీలతో బస్సుల్లో ప్రయాణించడం సామాన్యునికి పెద్ద భారంగా పరిణమించింది. మాగీ, టీ, కాఫీ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. వంట నూనెల ధరలు తారాస్థాయిలో ఉన్నాయి. పెట్రోలు, డీజిల్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. వీటన్నింటి కొద్దిసేపు మరచిపోవడానికి సినిమా థియేటర్‌కు వెళదామనుకుంటే అక్కడ కూడా భారీగా పెంచిన టికెట్, స్నాక్స్, పార్కింగ్ ధరలు సగటు మనిషిని భయపెడుతున్నాయి. ఆస్తిపన్ను దగ్గర నుండి రవాణా వాహనాల పన్ను, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ల చార్జీలు ఇలా ఏది టచ్ చేసినా సామాన్యుడు విలవిల్లాడాల్సిన పరిస్థితి. ఇప్పటికే కరోనా వైరస్ ఆర్థికంగా చిదిగిపోయిన పలు కుటుంబాలు అర్ధాకలితో నెట్టుకొస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అన్నిరకాలుగాను ప్రజలపై భారాలువేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతున్నాయి. వీటికి తోడు చమురు సంస్థలు కూడా ప్రజలపై కన్నెర్ర చేస్తున్నాయి. ఎడాపెడాపన్నులు, ఛార్జీలు పెంచుతూ ప్రభుత్వాలు సామాన్యుల నడ్డివిరుస్తున్నాయి. కేంద్రం తమ పరిధిలోఉన్న వాటిధరలు పెంచుకుంటూ పోతుండగా, ఇందులో తామేమీ తీసుపోమన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వాలు తమకు అవకాశం ఉన్నంత మేరకూ ప్రజలపై ఛార్జీలు, పన్నులు వంటి భారాలను పెంచుకుంటూ పోతున్నాయి. జీఎస్టీ తదితర పన్నులు పెంచడంతో దాని ప్రభావం వివిధ వస్తువుల ధరలపై తీవ్రంగా పడుతుండగా, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్, బస్ చార్జీలు, భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు, వాహనాల పన్నులు, మున్సిపల్ పన్నులు వంటి వాటిని పెంచుతూ ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. మొత్తానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భారాలు వేస్తూ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నాయి.

# ధరలతో బతుకు భారం

**సిహెచ్ వి వి రఘుబాబు**

ధరల పెరుగుదల సామాన్య కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఇద్దరు పిల్లలు కలిగిన ఒక సాధారణ కుటుంబానికి మూడేళ్ల క్రితం 3 నుండి 4 వేల రూపాయలు అయ్యే నెలవారీ ఒక్క కిరాణా బడ్జెట్ ఇప్పుడు 13 వేల రూపాయలకు భారీగా పెరిగింది. ఇంకా స్కూలు ఫీజులు, ఒక మాదిరి ఇంటి అద్దెతో కలిపితే మరో 15 వేల రూపాయలకు చేరింది. కడుపు నింపుకోవాలంటే ముఖ్యంగా అవసరమైంది బియ్యం. వాటి ధరలు కూడా ఇప్పుడు భారీగా పెరుగుతున్నాయి. సన్న బియ్యం ధరలు పెరగడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజుల వ్యవధిలో సన్నరకం బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. బీపీటీ, సాయిరాం, హెచ్ఎంటి తదితర రకాల బియ్యం ధరలు క్వింటాలుకు 500 రూపాయలకు పైగానే పెంచారు. నెల రోజుల క్రితం క్వింటాల్ సాయిరాం రకం సన్న బియ్యం పాతవి 5,600 రూపాయల ఉండగా, ఇప్పుడు వాటిని వ్యాపారులు 6 వేల రూపాయలకు పైగా పెంచి అమ్ముతున్నారు. అదే హెచ్ఎంటి 4,600 రూపాయలు ఉండగా, అది 4,900 రూపాయలు, బీపీటీ 4 వేల రూపాయలు ఉన్న ధర 4,500 రూపాయలకు పెంచి విక్రయిస్తున్నారు. అలాగే ఫిబ్రవరి నెలలో కిలో 110 రూపాయల నుండి 120 రూపాయలు ఉన్న కందిపప్పు ప్రస్తుతం 170 రూపాయలకు చేరింది. తెలంగాణకు మహారాష్ట్ర నుండి కందిపప్పు దిగుమతి అవుతుంది. అయితే మహారాష్ట్రలో వర్షాలు లేక దిగుబడి తగ్గింది, దీంతో అక్కడి నుండి దిగుమతి చేసుకుంటున్న తెలంగాణలో కంది పుప్పు ధరల్లో పెరుగుదల చోటు చేసుకుంటోందని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో కంది పప్పు కొనుగోలు చేయలేక సమాన్యులు దానికి ప్రత్యమ్నాయంగా ఎర్రపప్పు, పెసరలను వినియోగిస్తున్నారు. ఇక వంటకాల్లో నిత్యం వినియోగించే జీలకర్ర ధరలు సైతం భారీగానే పెరిగాయి. ఈ ఏడాది మొదట్లో కిలో జీలకర్ర 250రూపాయల నుండి 300 రూపాయల వరకూ ఉండగా, ప్రస్తుతం కిలో జీలకర్ర 700 రూపాయలకు పైగా ధర పలుకుతోంది. శనగప్పు కిలో 65 రూపాయల ఉండగా, ప్రస్తుతం అది 75 నుండి 80 రూపాయలకు పెరిగింది. చింతపండు కిలో 120 రూపాయల నుండి 150 రూపాయలకు, పాలు లీటరుకు 5 రూపాయలు చొప్పున పెరిగింది. కాగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో ఇంట్లోనుండి వాహనాలను బయటకు తీసే పరిస్థితిలేదు. వాటి ప్రభావం నిత్యావసర సరుకుల పైనా పడుతోంది. పెట్రోల్, డీజిల్‌తోపాటు, గ్యాస్ ధరలు పెంచి ఠారెత్తిస్తున్నాయి. హైదరాబాద్‌లో గృహావసరాలకు వినియోగించే సిలెండర్ ధర 1,055 రూపాయల నుండి 1,105 రూపాయలు చేరింది. అయితే తాజాగా 300



రూపాయలు తగ్గించడం ఒకింత ఉపశమనం కలిగించింది. కాగా ఇటీవల అమూల్ పాలు, మదర్ డెయిరీ ధరలు పెరిగాయి. పెరుగుతున్న సేకరణ ధరలు, ఇంధన ఖర్చులు, ప్యాకేజింగ్ మెటరియల్ ఖర్చుల దృష్ట్యా పాల ధరలను పెంచాల్సి వచ్చిందని ఆయా సంస్థలు ప్రకటించాయి. వీటితో పాటు నెస్కేఫ్, బ్రూ, తాజ్‌మహల్ టీ, బ్రూక్ బాండ్ ఉత్పత్తుల ధరలు కూడా భారీగానే పెరిగాయి. మ్యాగీ మసాలా 560 గ్రాముల నూడుల్స్ ప్యాకెట్ ధర 96 రూపాయలు ఉండగా, దాన్ని ఆ సంస్థ 105 రూపాయలకు పెంచింది. మరోపక్క గత కొంత కాలంగా వంట నూనెల ధరలు భగ్గుమంటున్నాయి. దీంతో సామాన్యులు వంట నూనెలు కొనాలంటే వణికిపోతున్నారు. 2019 ప్రాంతంలో 90 రూపాయలు సుమారుగా ఉండేది, తరువాత 120 రూపాయలు అయింది. ఇటీవల 220 రూపాయలకు చేరింది. అయితే కొన్ని రోజులుగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఎడిబుల్ ఆయిల్ ధరలు కాస్త తగ్గడంతోపాటు, కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాలను తగ్గించడంతో దేశంలో పామాయిల్, సోయా తదితర వంట నూనెల ధరలు ఇప్పుడిప్పుడే నెమ్మదిగా తగ్గుముఖం పడుతున్నాయి. దీంతో ప్రస్తుతం సన్‌ఫ్లవర్ వంట నూనె లీటరు 130 రూపాయలుగా ఉంది. ఇది ఇంకా తగ్గాల్సి ఉంది. ఇక ప్రజలపై కేంద్ర ప్రభుత్వం పన్నుభారం వేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఎన్నో వస్తువులపై పన్నువేసింది. ఇప్పుడు సామాన్యులకు అవసరమైన వాటిపై కూడా పాలు, పెరుగులపై కూడా పన్ను విధించింది. 14.4 శాతంగా ఉన్న సగటు జీఎస్టీ రేటు ప్రస్తుతం 11.6 శాతానికి పడిపోయిన నేపథ్యంలో దీన్ని హేతుబద్ధీకరణ చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం కొన్ని ఆహార పదార్థాలు, పాల ఉత్పత్తులపై ఉండే మినహాయింపులను తొలగించడంతో గత కొంతకాలంగా వీటి ధరలు పెరిగాయి. ప్రీప్యాక్డ్, ప్రీ లేబుల్డ్ పెరుగు, లస్సీ, బటర్‌మిల్క్ లాంటి వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. పెరుగు, లస్సీ లాంటి పాల ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ వర్తించుతుంది. దీంతో పాలు, పెరుగు లేనిదే పూట గడవని వారికి మరింత భారం అయ్యాయి. పెరుగు, వ్యవసాయ ఉత్పత్తులు, పండ్లు, గుడ్లను శుభ్రపరిచేందుకు ఉపయోగించే యంత్రాలు, డెయిరీ పరిశ్రమలో వాడే మెషీన్లు, ఎల్ఈడీ బల్బులు, లైట్లు, ఇతర పరికరాలు, విత్తనాలు, ధాన్యం కోసం ఉపయోగించే యంత్రాలు, మిల్లింగ్ పరిశ్రమలో వాడే యంత్రాలు వంటి వాటిపై జీఎస్టీని పెంచారు. ఆహార పదార్థాలపై కూడా పన్ను విధించారు. అందులో ముఖ్యంగా మాంసం, చేపలు, తేనె వంటి ఆహార పదార్థాల విషయంలో ముందే ప్యాక్ లేదా లేబుల్ చేసినవి ఉన్నాయి. ఈ పన్ను వల్ల ఆ వస్తువుల ధరలు మరింత పెరిగాయి. చెక్కుల జారీకి బ్యాంకులు వసూలు చేసే రుసుముపై కూడా జీఎస్టీ అమలవుతోంది. మరోపక్క తెలుగు రాష్ట్రాల్లో కరెంటు, బస్, రిజిస్ట్రేషన్ చార్జీలు, మున్సిపాలిటీ పన్నులు, వాహనాలకు సంబంధించిన పన్నులు, చివరకు సినిమా, కరెంట్ పట్టుకుంటే కొట్టే షాక్ కంటే వాటి బిల్లుల ద్వారా ఇచ్చే షాక్ హై వోల్టేజ్ (హెచ్‌టి) రేంజ్‌లో ఉంటూ వినియోగదారులను కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. అదే కరెంట్, అదే వాడకం కానీ బిల్లులు మాత్రం గుండెలు బాదుకునేలా చేస్తోంది. ఇప్పటికే గ్యాస్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో సతమతమవుతున్న సామాన్యులకు భారీగా వస్తున్న కరెంటు బిల్లులు మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా తయారైంది. వందలమీద ఉండే బిల్లులు ఇప్పుడు వేల మీదకు పెరిగాయి. అలాగే ఆర్టీసీ బస్ చార్జీలు సైతం భారీగా పెరిగాయి. టికెట్ రౌంటప్, టోల్ ప్లాజాలు, ప్యాసింజర్స్ సెస్, డీజిల్‌సెస్ ఇలా రకరకాల పేర్లతో బస్ చార్జీలను పెంచి సామాన్య ప్రయాణీలకు ప్రయాణం చేయడం అంటే భయం కలిగించే పరిస్థితికి చేరుకుంది. వీటితోపాటు, పెంచిన భూముల విలువతో సామాన్యులు సెంటు స్థలాన్ని కూడా కొనలేని పరిస్థితి నెలకొంది. స్కూలు ఫీజులు అయితే కరోనా తరువాత సామాన్యులు వాటిల్లో చదివించే పరిస్థితి లేకుండా పోయింది. ఇలా పెరిగిన ధరలు సామాన్య, మధ్య తరగతి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొద్దికాలంపోతే మనం నిలబడే స్థలానికి, పీల్చే గాలికి కూడా బిల్లు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చినా ఆశ్చర్య పోనక్కర లేదు. ●

# యాత్రల 'పోటీ'!

మధ్యప్రదేశ్

ఎన్నికలొస్తున్నాయంటే రాజకీయ నాయకులకు పండుగ వచ్చినట్లే. వారికి ఇది యాత్రల పండుగ. ఛోటామోటా నాయకుల నుంచి బడా నాయకుల వరకు అందరు యధాశక్తి యాత్రల బాట పడుతూంటారు, ఆ బాటలో పోటీలు పడుతూంటారు. పాద యాత్రలు, సైకిల్ యాత్రలు, రిక్షా యాత్రలు, బస్సు యాత్రలు, రథయాత్రలు.. ఇలా ఎవరిశక్తి కొద్దీ వారు ఏదో ఒకయాత్రను ఎంచుకొంటూ ఉంటారు. వీటన్నిటిలో ఎక్కువ మంది చేపట్టేవి పాదయాత్రలు. మిగిలిన యాత్రల కంటె సౌకర్యంగా ఉండేవి పాద యాత్రలే. ఎక్కడ కావాలంటే అక్కడ ఆగిపోయి ఓ ప్రసంగం ఇచ్చేయవచ్చు. ప్రజల నుంచి 'సానుభూతి' కూడా వీలయినంత ఎక్కువగా పొందడా నికి పాదయాత్రలే అనుకూలంగా కనిపిస్తాయి. కన్యా కుమారి నుంచి కాశ్మీర్ దాకా ఈ మధ్య రాహుల్ సుదీర్ఘ పాదయాత్ర చేసింది అందుకే. ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు మూడు, నాలుగు నెలల్లో జరుగనుండడంతో ఆయా ప్రాంతాలలో అందుకే యాత్రలజోరు ఇప్పుడు ఎక్కువగా కనిపిస్తోంది. రాహుల్ గాంధీ జాతీయ స్థాయి నాయకుడు కనుక 'భారత్ జోడో యాత్ర-2' కూడా ఆయన సుదీర్ఘంగానే ప్లాన్ చేస్తున్నారు. బిజెపిలో నడ్డా, రవిశంకర్‌ప్రసాద్ వంటి జాతీయ నాయకులు కూడా సుదీర్ఘయాత్రలనే చేపడుతున్నారు. వారు ఒక రాష్ట్రంనుంచి మరో రాష్ట్రంలోకి యాత్రలను సాగిస్తుండగా, కొందరు నేతలు రాష్ట్రానికే పరిమితమైవారి సొంత రాష్ట్రంలోనే వీలయినన్ని ఎక్కువ పర్యటనలు చేస్తూ ప్రజలను వీలయినంత ఎక్కువగా ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. తాము చేపట్టబోయే కొత్త పథకాల గురించి ఈ యాత్రలలోనే వారు ఎక్కువగా వివరిస్తుండడంతో 'మౌత్ పబ్లిసిటీ' ఎక్కువగా జరిగి, ప్రజలకు ఎక్కువ సన్నిహితం కావడానికి కూడా తోడ్పడుతోంది. యువనేతల సందడి కూడా యాత్రల్లో ఎక్కువ కావడం ఇప్పుడు కొత్తగా కనిపిస్తున్న 'ట్రెండ్' అనవచ్చు. తండ్రులు పోటీలో ఉంటే, వారి కొడుకులు పాదయాత్రలు చేస్తూ ఆకట్టుకోవడం రాజస్థాన్, తెలుగు రాష్ట్రాలలో మొదలయింది. గతంలో యాత్రలు చేపట్టి

**ఎ.వి.వి ప్రసాద్**

నవారు సాధారణంగా తమనియోజకవర్గాలలోనో, లేక 'జనరల్' మార్గంలోనో చేసేవారు. ఇప్పుడు ఆ 'మార్గం'లో కూడా కొంతమార్పువచ్చి 'ప్రత్యర్థుల' నియోజకవర్గాలలో యాత్రలు చేయడానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. మరోమూడు నెలల్లో ఎన్నికలు జరిగే మధ్యప్రదేశ్‌లో ఈపరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. అధికార బిజెపి ఈరాష్ట్రంలో 'జన్ ఆశీర్వాద్ యాత్ర'ల పేరుతో విస్తృతంగా యాత్రలు చేపడుతోంది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రులు, కేంద్రమంత్రులు, ఎంపిలు రంగంలోకిదిగిపోయారు.



బిజెపి

ఎమ్మెల్యేల స్థాయి నాయకులు సరేసరి. కాస్తంత 'నాయకుడు 'అనిపించుకొంటున్న ప్రతి నాయకుడు ఏదోరకమైన యాత్రలు చేయడమే ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో కనిపిస్తున్న దృశ్యం. గత రెండు, మూడు రోజులుగా అసోం సిఎం హిమంత బిశ్వశర్మ, కేంద్రమంత్రి స్మృతిఇరానీ, కేంద్ర మాజీమంత్రి రవిశంకర్ ప్రసాద్ మరికొందరు జాతీయస్థాయి నేతలు మధ్యప్రదేశ్‌లోనే తిష్టవేసి వరుసగా యాత్రలు చేపడుతూ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు 'సాయం' చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ అగ్రనేతగా రాష్ట్రంలో చక్రంతిప్పిన కమల్ నాథ్ నియోజకవర్గం, ఆయన అనుచరుల నియోజకవర్గాలపై దృష్టికేంద్రీకరించి యాత్రలు చేయడం బిజెపి నేతల 'ప్రత్యేకత'గా ఈఎన్నికల్లో కనిపిస్తోంది. రాష్ట్రంలోని పెద్దజిల్లా అయిన చింద్వారా కమల్‌నాథ్ 'అడ్డా'గా ఉండడంతో స్మృతి ఇరానీ, రవిశంకర్ ప్రసాద్ పట్టువదలకుండా ఆ నియోజకవర్గం నుంచే తమ పాదయాత్రలను ప్రారంభించడం విశేషం. మరో మాజీ సిఎం, రాజ్యసభ సభ్యుడైన కాంగ్రెస్ అగ్రనేత దిగ్విజయ్‌సింగ్ 'అడ్డా' అయిన గుణాజిల్లాలో అసోం సిఎం శర్మవిస్తృతంగా ఇప్పటికే పాదయాత్రలు చేపట్టికాంగ్రెస్ నేతలలో గుబులు పుట్టించారు. హర్యానా సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సిఎంలు దేవేంద్ర ఫడ్నవిస్, బ్రిజేష్ పాఠక్ కూడా దిగ్విజయ్, కమల్ నాథ్ నియోజకవర్గాలపైనే దృష్టి కేంద్రీకరించి పాద యాత్రలు చేస్తున్నారు. తమిళనాట డిఎంకె మంత్రి, ముఖ్యమంత్రి కుమారుడైన ఉదయనిధి స్టాలిన్, కర్ణాటకమంత్రి మల్లికార్జున్ ఖర్గే కుమారుడైన ప్రియాంక ఖర్గే 'సనాతన ధర్మా'నికివ్యతిరేకంగా చేసిన వ్యాఖ్య లను తిప్పికొడుతూ బిజెపి నేతలుతీవ్ర విమర్శలు చేస్తుండడంతో కాంగ్రెస్ నేతలు అయోమయంలో పడుతున్నారు. ఆ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేకపోయినా 'ఇండియా కూటమి'లో డిఎంకె ఉన్నది గనుక కాంగ్రెస్ కూడా విమర్శలను భరించవలసిందే అనే ధోరణిలో వారుసాగుతున్నారు. హిందూమతాన్ని అవమానించడమే కాంగ్రెస్ నాయకులకు తెలిసిన విషయమంటూ అసోం ముఖ్యమంత్రి శర్మ చేస్తున్న ఆరోపణలు యువ ఓటర్లపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. ఇదిలాఉండగా ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ కూడా భారీస్థాయిలోనే యాత్రలు చేపట్టడం గమనించవలసిన అంశం. బిజెపికి ఎంత మాత్రం తగ్గకుండా ప్రత్యారోపణలు చేయడం, పాదయాత్రలు చేపట్టి ఎలాగైనా అధికారంలోకి రావాలని బలాన్ని, బలగాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తోంది. బిజెపి'జన్ ఆశీర్వాద్‌యాత్ర'లునిర్వహిస్తుంటే, దానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ 'జన్‌ఆక్రోశ్ యాత్ర'లు జరుపుతోంది. మాజీ సిఎం కమల్‌నాథ్ కాలికి బలపం కట్టు కొని యాత్రలు నిర్విరామంగా సాగిస్తుండగా, మాజీ విపక్ష నేతలైన గోవింద్‌సింగ్, అజయ్‌సింగ్, కేంద్ర మాజీమంత్రి అరుణ్‌యాదవ్, మరికొందరు నేతలు యాత్రలు సాగిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. వారు సాగిస్తున్న పోటాపోటీ యాత్రలు చూస్తుంటే అధికారంకోసం వారు పడే 'కష్టం'ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈ యాత్రలు ముందు ముందు మరింత ఉధృతమయ్యే అవకాశం కూడా ఉంది. ●

# ట్రూడోకు కొత్త చిక్కులు!

కెనడా

జి20 దేశాల్లో ఆర్థికంగా అభివృద్ధిచెందిన దేశం. మరోపక్క సిక్కుజనాభా కూడా అత్యధికంగా ఉన్న దేశం. ఆర్థికంగా దినదినప్రవర్థమానం అవుతున్న తరుణంలో ఆదేశంలో ఏర్పడిన ఖలిస్థానీ ఏర్పాటువాదం దేశ పాలకులకు ముప్పు తెచ్చిపెడుతోంది. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ అని పేర్కొంటున్న హర్‌దీప్‌సింగ్ నిజ్జర్‌ను కెనడాలోని సర్రే ప్రాంతంలో మసీదువద్దనే దుండుగులు హత్యచేసారు. దీనితో ఒక్కసారిగా కెనడా ఇంటెలిజెన్స్, భద్రతా బలగాలు అప్రమత్తం అయ్యాయి. కెనడాలోని భారత దౌత్యకార్యాలయాలపై దాడులు జరుగుతున్నాయి. దౌత్యవేత్తల సిబ్బందికూడా కొంతమందికి గాయాలయినట్లు భారత విదేశాంగ సైతం కెనడాను దౌత్యస్థాయిలో హెచ్చరించింది. ఇదిలా ఉంటే నిజ్జర్ హత్యతో ఇపుడు రెండు దేశాలమధ్య దౌత్య బంధాలకు బ్రేక్ పడింది. ఉగ్రవాదులకు, వేర్పాటువాదులకు అడ్డాగా కెనడా నిలుస్తోందని, ఖలిస్థానీ వేర్పాటువాదులకు అడ్డాగా కెనడా మారిందని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కెనడాకు అల్టిమేటమ్ ఇచ్చింది. అయితే ఈ తరుణంలో కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో చేసిన వ్యాఖ్యలు ఇపుడు రెండుదేశాల దౌత్యబంధాలను దెబ్బ తీసాయనే చెప్పాలి. నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ఏజెన్సీల హస్తం ఉందని చేసిన వ్యాఖ్యలు భారత్‌కు గుస్సా తెప్పించాయి. భారత సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించబోమని, విదేశీ గడ్డపైనుంచి భారత్‌కు ముప్పుతెచ్చే ఎలాంటి చర్యలకైనా మద్దతివ్వవద్దని కెనడాకు గట్టిగా అల్టిమేటమ్ ఇచ్చింది. ఇదే వాగ్వాదాలు రెండువైపులా కొనసాగుతూ రెండుదేశాలు కూడా దౌత్యవేత్తలపై వేటు వేసాయి. భారత్ మరో అడుగు ముందుకేసి కెనడా పౌరులకు వీసాలను నిలిపివేసింది. భారత కార్యాలయాల్లో వీసాల ప్రక్రియను తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకూ నిలిపి వేయడంతో లక్షలాదిగా ఉన్న కెనడా పౌరులకు ఇపుడు సంకటపరిస్థితి ఎదురైంది. కెనడా భారత్‌ల మధ్య జరగాల్సిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కూడా నిలిచిపోయింది. ఇదిలా ఉంటే ఖలిస్థానీ నేత నిజ్జర్ హత్యకు కుట్ర

**గన్ని మోహన్**

జరుగుతున్నట్లు ఒక విదేశీ గడ్డపై ఉన్న ప్రైవేటు నిఘా వ్యవస్థనుంచి సమాచారం అందిందని కెనడా ఇంటెలిజెన్స్ పేర్కొంటోంది. ఫైవ్ ఐస్ ఇంటెలిజెన్స్ అలయన్స్ "పేరిట ఉన్న కెనడా, అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్" ఈ ఐదు దేశాల్లోని ఏదో ఒక దేశంనుంచి ఈ కీలక సమాచారం వెలువడిందని, ఇదే అంశాన్ని తాము భారత్‌తోకూడా పంచుకున్నట్లు కెనడా చెపుతోంది. జి20 సమావేశాలపరంగా భారత ప్రధానికిసైతం ఈ సమాచారం తెలిపినట్లు కెనడా ప్రధాని చెపుతున్నారు.



ప్రధాని జస్టిన్‌ట్రూడో


అంతేకాకుండా కెనడా జాతీయ భద్రత నిఘా సలహాదారు జోడీ థామస్ రెండుసార్లు భారత్‌కు వచ్చి నిజ్జర్ హత్యపై దర్యాప్తులో సహకారం కోరారని చెపుతున్నారు. అలాగే జి20 సదస్సుకు కూడా కెనడా ప్రధాని ట్రూడోతో కలిసి జోడీథామస్ వచ్చారని కేవలం నిజ్జర్ హత్యకు సంబంధించిన వివరాల కోసమేనని తెలుస్తోంది. ఐక్య రాజ్యసమితిలో కూడా కెనడా ప్రధాని నిజ్జర్ హత్యోదంతాన్ని భారత ప్రధాని వద్ద ప్రస్తావించానని చెప్పారు. అయితే హత్యకుగల నిజనిజాలు నిగ్గుతేల్చేందుకు దర్యాప్తులో భారత్ సహకరించాలని ప్రధాని సమితి వేదికగానే స్పష్టం చేసారు. వాస్తవానికి హర్‌దీప్‌సింగ్ నిజ్జర్‌పై భారత ప్రభుత్వం పదిలక్షల రివార్డును కూడా ప్రకటించింది మోస్ట్ వాంటెడ్ వేర్పాటువాదుల జాబితాలో ఉన్నాడు. అందుకోసమే జాతీయ దర్యాప్తుసంస్థ నిజ్జర్ కోసం వేట కూడా ముమ్మరం చేసింది. చట్టపరంగానే నిజ్జర్‌ను భారత్‌కు రప్పించేందుకు ప్రభుత్వం తనవంతు ప్రయత్నాలు చేస్తున్న క్రమంలోనే నిజ్జర్ హత్య జరిగింది. హత్యపరంగా అమెరికా సాయంతో భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు కెనడా ప్రధాని ట్రూడో చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దర్యాప్తులో సహకరించాలని మాత్రమే సూచన చేసింది. కెనడా తమ దేశ అంతర్గత దౌత్యవ్యవహారాల్లో మితిమీరిన జోక్యం చేసుకుంటున్నదని భారత్ ప్రత్యారోపణలు చేసింది. వారం రోజుల నుంచి కొనసాగుతున్న ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో ఖలిస్థానీ వేర్పాటు వాదులు ఇచ్చిన పిలుపు కూడా ఇపుడు మరోసారి మతపరమైన విద్వేషాలను రెచ్చగొడుతోంది. ఈ దౌత్య విభేదాలకు బీజం పడింది కూడా జి20 సదస్సులోనే. భారత ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ ఖలిస్థానీ వాదులు కెనడాలోని భారత దౌత్యకార్యాలయాలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. సదస్సు జరిగిన వారం రోజుల తర్వాత ప్రధాని నిజ్జర్ హత్యలోభారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందని ఆరోపణలు చేసారు. నిజ్జర్ కెనడా పౌరసత్వం ఉన్నవాడని, నిరసన తెలిపే స్వేచ్ఛ ఉందని, సిక్కుమతస్తులకు వారి భావప్రకటనా స్వేచ్ఛ వారికి ఉందని చెపుతూ భారత్ వైఖరివల్లనే నిజ్జర్ హత్య జరిగిందన్న భావన తెరపైకి తెచ్చారు. కెనడాలో సిక్కు వేర్పాటువాదులకు స్థావరాలు ఎక్కువ ఉన్నాయి. గడచిన కొన్నేళ్లుగా ఖలిస్థానీ కార్యకలాపాలు ఉధృతం అయ్యాయి. అలాగే ఉగ్రవాదం కూడా వేళ్లూనుకుంటున్నదని నిఘా ఏజెన్సీల సమాచారం. భారత్ జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ పదిమంది వాంటెడ్ ఖలిస్థానీ వాదుల ఫోటోలను విడుదలచేసి సంచలనం సృష్టించింది. ఇవన్నీ దర్యాప్తులో తేలాల్సిన అంశాలే. ఎటొచ్చీ రాజకీయంగా కెనడాలో ప్రతిపక్షాలకు బ్రహ్మాస్త్రం లభించినట్లయింది. ట్రూడోపై విమర్శలు ఎక్కుపెడుతున్నారు. విదేశాంగ విధానం వైఫల్యం వల్లనే నిజ్జర్ హత్య జరిగిందని, భారత్ జి20 సదస్సులో కెనడా ప్రధానికి ప్రోటోకాల్ పరంగాకూడా అవమానం జరిగిందంటూ విమర్శల స్వరం పెంచారు. ఏది ఎలా ఉన్నా ఈ ఖలిస్థానీ వేర్పాటు వాదుల హబ్‌గా నిలుస్తోందని చెపుతున్న కెనడాలో ప్రస్తుత ప్రధాని ట్రూడోకు రాజకీయంగా మరిన్ని సవాళ్లు ఎదురవుతాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# దేశాభివృద్ధికి రాజ్యాంగమే గీటురాయి



**డా॥ కత్తి పద్మారావు**

భారతీయులు లౌకికవాదులు, అనేక జాతుల సంస్కృతుల, జీవన విధానాల సమ్మేళనంతోనే భారతీయులు రూపొందారు. గోల్వాల్కర్ రాసిన 'వి అండ్ పవర్ నేషన్ హుడ్ డిఫైన్డ్' పుస్తకంలో ఒక వాక్యం చూడండి 'మనం పుట్టకముందే తల్లి గర్భంలోనే హిందువులుగా ఉన్నాం. మనం హిందువులుగానే పుట్టాం. కాని మిగిలిన వాళ్లందరూ అంటే ముస్లింలు, క్రైస్తవులు ఊరూ పేరూలేని అనామకులుగా భూమి మీదకు వచ్చారు. సున్తీ జరిగితే ముస్లిం అవుతారు. బాప్తిజం జరిగితే క్రైస్తవులు అవుతారు. పుట్టుకతో వారేమికాదు. హిందువులుగా మనం మాత్రం గర్భంలో ఉన్నప్పుడే అనేక సంస్కారాలు పొంది, హిందువులుగా తయారై అప్పుడు జన్మిస్తాం' అని గోల్వాల్కర్ రాశాడు. ఎంతఅమానుషం! ఎంత అవాస్తవం. అసలు మనిషి పుట్టుక గురించి శాస్త్ర పరిజ్ఞానం గురించి తెలిసిన ఎవరైనా అబద్ధాలు రాయగలరా? నమ్మగలరా? బంచ్ ఆఫ్ థాట్స్‌లో ఇటువంటి విషయాలెన్నో ఎదురవుతాయి. బంచ్ ఆఫ్ థాట్స్ గ్రంథమంతా విద్వేషంతో కూడి ఉంది. కాని అన్ని మతాల వారు భారతదేశంలోనే పుట్టారు. ఆయా కాలాల్లో ఆయా మతాలు స్వీకరించారు. మతం అనేది ఒక విశ్వాసానికి సంబంధించింది. మతం విద్వేషానికెళ్తే భారత దేశంలో అంతః సంఘర్షణలు పెరుగుతాయి. నిజానికి భారత దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ శక్తులు ఉత్పత్తి క్రమంలో లేవు. ఉత్పత్తి అనేది మానవాభ్యుదయానికి సోపానం. ఉత్పత్తేతరమైన జీవితం అభ్యర్థనకు దారి తీస్తుంది. అందుకనే ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్‌దళ్, బిజెపి శక్తులు దేవాలయాలను, స్వాములను, యోగులను, బాబాలను, ఆశ్రమాలను ఆశ్రయించి బతుకుతున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ విశ్వహిందూ పరిషత్, బిజెపి ప్రభావం తెలుగు రాష్ట్రాల మీద కూడా ఉంది. చిరుతపులులు పిల్లల్ని వేటాడుతున్న తిరుపతిలో రోజుకి 20 కోట్ల రూపాయల ఆదాయాన్ని పొందుతూ తిరుపతి లడ్డులతో, ఊరేగింపు సేవలో ప్రజలను రెచ్చగొడుతున్నారు. ప్రజలకు రక్షణ లేదు. పార్లమెంటులో ఉండే వారి ఆస్తుల మీద పరిశోధన చేసినా అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ ఇలా వివరాలు వస్తున్నాయి. పెద్దల సభలో అత్యధిక ఆస్తులున్న ఎంపిలుగా తొలి రెండు స్థానాల్లో భారాస ఎంపి బండి పార్థసారధిరెడ్డి, వైకాపా ఎంపి ఆళ్ల అయోధ్య రామిరెడ్డిలు నిలిచారు. పార్థసారధి రెడ్డి ఆస్తుల విలువ రూ. 5,300 కోట్లు కాగా అయోధ్యరామిరెడ్డి ఆస్తుల విలువ రూ. 2,5,77 కోట్ల మేర ఉంది. రాజ్యసభలో 225 మంది సభ్యుల ఆస్తుల విలువ రూ. 18,210 కోట్లు కాగా, అందులో వీరిద్దరి సంపదే 43.25 శాతం ఉంది. భారాస, వైకాపాలకు చెందిన 16 మంది ఆస్తుల విలువలో వీరి వాటా ఏకంగా 86.02 శాతం. తర్వాతి స్థానంలో రూ.1001 కోట్లతో అమితాబ్ బచ్చన్ భార్య, సమాజ్‌వాది పార్టీ ఎంపి జయాబచ్చన్ నిలిచారు. ప్రస్తుత రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న 233 మంది సభ్యుల్లో 225 మంది అఫిడవిట్‌లను పరిశీలించి ఏడిఆర్ సంస్థ ఈ వివరాలు వెల్లడించింది. రాజ్యసభలో అతిపెద్దపార్టీలుగా ఉన్న బిజెపి 85, కాంగ్రెస్ 30లకు చెందిన 115 మంది సభ్యుల మొత్తం ఆస్తుల విలువ రూ. 4.128 కోట్లయితే భారాస (7) వైకాపా (9)లకు చెందిన 16 మంది సభ్యుల ఆస్తి విలువ రూ. 9157 కోట్ల మేర నమోదైంది. ఈ వివరాలను మనం చూస్తే పార్లమెంట్ నిండా పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లు, బ్యాంకులకు డబ్బులు ఎదగోసిన వారు పార్లమెంట్‌ను ఆక్రమించారని మనకర్థమవుతుంది. ఆయా రాష్ట్రాల్లో పరిపాలిస్తున్న ముఖ్యమంత్రులను, మంత్రులను అవినీతి ఊబి కేసుల్లో ఇరికించి వారిని కూడా తమ గుప్పెట్లో



*జాతిద్వేషం, భాషా ద్వేషం, కులద్వేషం, ప్రాంతీయ ద్వేషం, మాండలిక ద్వేషం, మత ద్వేషాలతో నిరంతరం పోట్లాడుకుంటూ ఉన్న దేశాన్ని గూర్చి అంబేద్కర్ లోతుగా సామాజిక సమతా భావనలను విశ్లేషణాత్మకంగా వివరించారు. కులాన్ని ఆధునికంగా పరిశోధిస్తున్న పరిశోధకులు వెలువరి స్తున్న చారిత్రక సత్యాలన్నిటికి పునాదులు అంబేద్కర్ కూర్చారు. డా॥ బి.ఆర్ అంబేద్కర్ తన అపూర్వ పరిశోధనలో తేల్చిన అంశం అస్పృశ్యత కుల నిర్మూలన కాకుండా నాశనం కాదు. కులం, హిందూ మతం నిర్మూలింపబడకుండా నిర్మూలించబడదు. అందువలన సాంఘిక విప్లవం ద్వారా హిందూమతాన్ని కులాన్ని, అస్పృశ్యతను నిర్మూలించాలని ఆయన సిద్ధాంతీకరించారు.*

పెట్టుకోవడం మనం చూస్తున్నాం. నిజానికి కులాంతర వివాహం అనేది రాజ్యాంగ బద్ధమైన చర్య. ఎంతో మంది దళిత విద్యార్థులను అగ్రవర్ణాల, అగ్రకులాల వారిని ప్రేమించారని నెపంతో దారుణంగా చంపి కులాంతర వివాహ వ్యవస్థను ధ్వంసం చేయాలని చూస్తున్నారు. నిజానికి భారతీయ రుషులుగా చెప్పబడుతున్న వారు ఎవరిని వివాహమాడారు? వశిష్టుడు అరుంధతిని పెళ్లాడలేదా? మనం చరిత్రలోకి వెళ్తే అంబేద్కర్ అన్నట్లు భారత 'దేశమంతా సంకరజాతే. ఆ విషయాన్ని ఒప్పుకోలేక హిందువులందరు ఒక జాతని చెప్పుకున్నారు. ఇకపోతే ఈ వంశతత్వం, జాతితత్వం, వర్ణతత్వాలే భారతదేశంలో విభిన్న జీవన విధానాలకు పునాదులు వేశాయి. ఈ దేశానికి ఆర్యులు, పార్శీకులు, యవనులు, శకులు, కుషానులు, హుణులు, అహోములు, అరబ్బులు, తురుష్కులు ఇంకా ఎందరో వచ్చి స్థిరపడ్డారు. జాతి వైవిధ్యం, భాషా వైవిధ్యం అందువల్లనే కొట్టవచ్చినట్లు కనబడుతోంది. 280 భాషలు, 500 మాండలికాలు వాడుకలో ఉన్నాయి. జాతిద్వేషం, భాషా ద్వేషం, కులద్వేషం, ప్రాంతీయ ద్వేషం, మాండలిక ద్వేషం, మత ద్వేషాలతో నిరంతరం పోట్లాడుకుంటూ ఉన్న దేశాన్ని గూర్చి అంబేద్కర్ లోతుగా సామాజిక సమతా భావనలను విశ్లేషణాత్మకంగా వివరించారు. కులాన్ని ఆధునికంగా పరిశోధిస్తున్న పరిశోధకులు వెలువరిస్తున్న చారిత్రక సత్యాలన్నిటికి పునాదులు అంబేద్కర్ కూర్చారు. డా॥ బి.ఆర్ అంబేద్కర్ తన అపూర్వ పరిశోధనలో తేల్చిన అంశం. అస్పృశ్యత కుల నిర్మూలన కాకుండా నాశనం కాదు. కులం, హిందూ మతం నిర్మూలింపబడకుండా నిర్మూలించబడదు. అందువలన సాంఘిక విప్లవం ద్వారా హిందూమతాన్ని కులాన్ని, అస్పృశ్యతను నిర్మూలించాలని ఆయన సిద్ధాంతీకరించారు. ఈ శాస్త్రీయ సిద్ధాంతానికి హిందూ సమాజమంతా తల్లడిల్లింది. దీనికి ప్రత్యామ్నాయంగా బౌద్ధ మతాంతీకరణ చెందాలనే అంబేద్కర్ పిలుపు మొత్తం మౌఢ్య కుడ్య ప్రాకారాలను కుదిపివేసింది. కుల నిర్మూలనే ప్రధానమైన పరిష్కారం రక్త సమ్మేళనం. కులాంతర, వర్ణాంతర వివాహ ఆచరణ కుల నిర్మూలనకు ప్రధాన వాహిక అని అంబేద్కర్ చేసిన సిద్ధాంతాలకు హిందూ ధార్మిక లోకం హతాహతం అయింది. ఈ సిద్ధాంతాలకు ప్రత్యామ్నాయ ప్రబోధాన్నివ్వాలని గాంధీ ప్రయత్నం చేశాడు. 1936 ఆగస్టు 15న గాంధీ అంబేద్కర్ కుల నిర్మూలనా సిద్ధాంతాన్ని విభేదిస్తూ ఇలా రాశారు. వర్ణం, ఆశ్రమం అనేవి కులాలతో సంబంధం లేని వ్యవస్థలు. వర్ణం చెబుతున్నదేమిటంటే అనువంశికమైన వృత్తులను అనుసరించి ఎవరి తిండిని వారు సంపాదించుకోవాలని, మన హక్కుల్నికాక, మన బాధ్యతల్ని వర్ణధర్మం నిర్వచిస్తుంది. మానవ సంక్షేమానికి అనుకూలంగా ఉండే వృత్తులను ప్రతి మానవుడు అనుసరించాలని దీని ఉద్దేశ్యం. గాంధీ గారి ఆలోచనలను అంబేద్కర్ ఆనాడే ఖండించాడు. మీరు వైశ్యులైనప్పుడు మీరువ్యాపార వృత్తినే చేయాలి కదా? రాజకీయాలలోకి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. అంతేకాదు జవహర్‌లాల్‌నెహ్రూ కాశ్మీర్ పండిట్ కాదా? పౌరోహిత్యం చేయకుండా ప్రధానమంత్రిని ఎందుకు కోరుకుంటారు? అలాగే రాజేంద్రప్రసాద్‌గారు కాయస్తుడు కదా! వ్యవసాయం చేయకుండా ఆయన ఎందుకు రాజకీయ పదవులు కోరుకున్నారు? నీకొక న్యాయం? దళిత బహుజన స్త్రీలకు ఒక న్యాయమా? ఆనాడే అంబేద్కర్ నిలదీశారు. ఈనాడు ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి రాజ్యాంగాన్ని రద్దు చేసి మతోన్మాద, కులోన్మాద సౌదం మీద భారతదేశాన్ని చీకటి రాజ్యంగా చేయాలని చూస్తున్నారు. కానీ అది వారికి సాధ్యం కాదు. ఎందుకంటే ప్రపంచమంతా ఈ రోజు అంబేద్కర్ భావజాలంలోకి ప్రజాస్వామ్య, లౌకికవాద, సామ్యవాద, శాస్త్రీయవాద, సిద్ధాంత భూమిక మీద పునర్నిర్మించబడుతుంది. అందుకే ఈ సందర్భంగా లౌకికవాద, పురోగామి శక్తులందరు అంబేద్కర్ ఆలోచనా విధానంలో, భారతదేశ పునరుజ్జీవనానికి పాటుపడాల్సిన సమయం ఆసన్నమైంది. పోరాడితే ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప. ●



శనివారం న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సులో పాల్గొన్న ప్రధాని మోడీ



ఘజియాబాద్‌లో సిలిండర్ పేలుడుతో ఇల్లు ధ్వంసమైన దృశ్యం

# అమెరికా మొగ్గు భారత్‌వైపే!

## కెనడా, ఇండియా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 23:** ఖలిస్థానీ అంశంలో భారత్‌పై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేస్తోన్న వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య సంబంధాలు దిగజారుతున్నాయి. ఈ సమయంలో రెండు మిత్ర దేశాల విషయంలో అమెరికా మొగ్గు ఎటువైపు ఉంటుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వీటికి పెంటగాన్ మాజీ అధికారి మైఖెల్ రూబిన్ ఏం చెప్పారంటే రెండు మిత్రదేశాల విషయంలో అమెరికా ఒకరికి మద్దతుగా నిలుస్తుందని నేను అనుకోవడం లేదు. ఒకవేళ అలా ఎంచుకోవాల్సి వస్తే ప్రస్తుత వ్యవహారంలో అమెరికా మొగ్గు భారత్ వైపే ఉంటుంది. ఎందుకంటే నిజ్జర్ ఒక ఉగ్రవాది. అమెరికాకు భారత్ చాలా ముఖ్యమైంది. మా బంధం చాలా ముఖ్యమైంది. కెనడా ప్రధాని హోదాలో జస్టిన్ ట్రూడో ఎక్కువ కాలం కొనసాగకపోవచ్చు. ఆయన వెళ్లిపోయిన తర్వాత కెనడాతో మా బంధాన్ని పునర్నిర్మించుకుంటాం అంటూ అమెరికా వ్యవహారశైలి గురించి మాట్లాడారు. అలాగే ఈ విషయంలో అమెరికా బహిరంగంగా జోక్యం చేసుకుంటుందా? అని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. నిజం చెప్పాలంటే ఈ ఘర్షణ భారత్ కంటే కెనడాకే ఎక్కువ ప్రమాదం. ఘర్షణే కావాలనుకుంటే అది ఏనుగుతో చీమ పోరాటం లాగే ఉంటుంది. భారత్



ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమనేది వాస్తవం. చైనాను ఎదుర్కొనే విషయంలో వ్యూహాత్మకంగా భారత్‌తో మా బంధం చాలా ముఖ్యమైంది అని స్పష్టం చేశారు. అలాగే ట్రాన్స్‌నేషనల్ రిప్రెషన్ అంటూ అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ చేసిన వ్యాఖ్యలను మైఖెల్ తప్పుపట్టారు. మనల్ని మనం మోసం చేసుకోకూడదు. నిజ్జర్ కేవలం ప్లంబర్ కాదు. ఒసామా బిన్ లాడెన్ ఒక ఇంజనీర్ కాదు. ఎన్నో దాడులు చేసి నిజ్జర్ చేతులు రక్తంతో తడిసిపోయాయి. మనం మాట్లాడుతున్న సీమాంతర అణచివేత గురించి కాదు. సీమాంతర ఉగ్రవాదం గురించి అని అన్నారు. అమెరికా ట్విన్ టవర్స్ కూల్చి దాదాపు 3 వేల మందిని పొట్టనబెట్టుకున్న అల్‌ఖైదా అధినేత బిన్ లాడెన్‌ను 2011 మే 2న అమెరికా దళాలు హతమార్చిన విషయం తెలిసిందే. ప్రత్యేక కమాండో ఆపరేషన్ చేపట్టి పాకిస్థాన్‌లోని అబొటాబాద్ కంపౌండ్‌లో నక్కిన లాడెన్‌ను మట్టుబెట్టింది. ఇలా తమ దేశానికి హాని కలిగించిన ఉగ్రవాదిని అమెరికా దళాలు పాక్‌లోకి ప్రవేశించి హతమార్చాయని ఈ సందర్భంగా బ్లింకెన్‌కు మైఖెల్ గుర్తుచేశారు.

# చైనా యుద్ధానికి సిద్ధమవుతోంది

## నిక్కీహేలీ కీలక వ్యాఖ్యలు



**వాషింగ్టన్, సెప్టెంబరు 23:** అమెరికాకు మాత్రమే కాదు యావత్ ప్రపంచం మొత్తానికి చైనా పెద్ద ముప్పుగా ఉంది. ఆ దేశం యుద్ధానికి సిద్ధమవుతోంది. అందరూ జాగ్రత్తగా ఉండాలి అని అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న నిక్కి హేలీ కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూహ్యాంప్‌షైర్‌లో ఏర్పాటు చేసిన ఆర్థికవ్యవస్థ విధి, విధానాలపై ఏర్పాటు చేసిన ప్రసంగంలో చైనాను ఉద్దేశించి ఈ హెచ్చరికలు చేశారు. అమెరికాకు చైనాతో ప్రమాదం పొంచి ఉంది. అది యుద్ధానికి సిద్ధమవుతోంది. అమెరికాను ఓడించేందుకు చైనా 50 ఏళ్ల నుంచి పన్నాగాలు పన్నుతోంది. కొన్ని విషయాల్లో చైనా సైన్యం ఇప్పటికే అమెరికాసాయుధ బలగాలతో సమానంగా ఉంది. మనదేశ మనుగడకు, ముఖ్యంగా కమ్యూనిస్టు చైనాను ఎదుర్కొనేందుకు బలం, ఆత్మాభిమానం చాలా అవసరం. చైనా మన వాణిజ్య రహస్యాలను తెలుసుకుంటోంది. వారు మనపై గెలవాలని భావిస్తున్నారు అని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆమె ఆర్థిక ప్రణాళికను పంచుకుంటూ మధ్య తరగతి ప్రజలకు నిజమైన ఆర్థిక స్వేచ్ఛను అందించడానికి బలోపేతం చేస్తారని నమ్మకం ఉంది. ఫెడరల్ గ్యాస్, డీజిల్ పన్నును పూర్తిగా తొలగిస్తాం. దానివల్ల రికార్డు స్థాయి గ్యాస్ ధరలతో పోరాడుతున్న కుటుంబాలకు మేలు కలుగుతుంది. దేశ అధ్యక్షురాలిగా ఎన్నికైతే శ్రామిక కుటుంబాలకు ఆదాయపు పన్ను తగ్గిస్తా. బైడెన్ ప్రభుత్వం చేపట్టిన 500 మిలియన్ డాలర్ల గ్రీన్ ఎనర్జీ సబ్సిడీలను కూడా తొలగిస్తా. దీంతో శత్రుదేశానికి మనదేశం నుంచి ఆర్థిక ద్వారాలు మూసుకుపోతాయి. రాజకీయ నాయకులకు మాత్రమే కాకుండా ప్రభుత్వ అధికారులకు కూడా అయిదేళ్లకు మించి ఒకే పదవిలో ఉండకూడదు. కాలపరిమితిని అమలు చేయడం వల్ల వారు మంచి ప్రజా సేవకులుగా పనిచేస్తారు. అంతేకాకుండా మన ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించే రాజకీయాలకు దూరంగా ఉంటారు అని అన్నారు. వివేక్ రామస్వామి ఒహియోలో చైనాపై విదేశాంగ విధాన ప్రసంగం చేసిన రెండు రోజుల తర్వాత నిక్కి హేలి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# ఇవిఎంల సాఫ్ట్‌వేర్ ఆడిట్‌పై పిల్‌ను తిరస్కరించిన 'సుప్రీం'



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో ఉపయోగించిన సాఫ్ట్‌వేర్‌పై ఆడిట్ నిర్వహించి, ఆ నివేదికను ప్రజలకు బహిర్గతం చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు భారత సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాజ్యాంగపరమైన నిబంధనలు ఉల్లఘించినట్లు చూపించే ఆధారాలేవీ పిటిషనరు సమర్పించలేదని పేర్కొంది. ఇవిఎం సోర్స్ కోడ్‌పై సందేహాలు వ్యక్తం చేస్తూ దాఖలైన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని పరిశీలించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పర్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. ఎన్నికల నిర్వహణను కేంద్ర ఎన్నికల సంఘానికి అప్పగించారు. ఇసి నిబంధన ఉల్లంఘనలకు పాల్పడిందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలను పిటిషనరు కోర్టుకు అందించలేదు. ముఖ్యంగా ఇవిఎంలపై అనుమానాలు కలిగించే ఏ సమాచారాన్ని ఇవ్వలేదు అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. విధానపరమైన అంశాల్లో తాము జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. సోర్స్ కోడ్‌ను బహిర్గతం చేస్తే దానిని ఎవరు హ్యాక్ చేయగలరో మీకు తెలుసంటూ పిటిషనరును ఉద్దేశించి సిజెఐ వ్యాఖ్యానించారు. పిటిషను దాఖలుకు ముందు స్వచ్ఛంద ఆడిట్ కోసం ఇసినే కోరి ఉంటే బాగుండేదని అన్నారు. సోర్స్‌కోడ్ అనేది ఇవిఎంకు ఎంతో కీలకం. ఇది ప్రజాస్వామ్య మనుగడకు సంబంధించిన అంశం అని పేర్కొంటూ సునీల్ అహ్యా అనే వ్యక్తి ఈ పిల్‌దాఖలు చేశారు. బ్యాలెట్ల స్థానంలో ఇవిఎంలు వచ్చాక పలు సందర్భాల్లో వాటి పనితీరుపై సందేహాలు వ్యక్తమవుతూ వస్తున్న విషయం తెలిసిందే.

# సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానండి

## కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన పాకిస్థాన్‌కు భారత్ కౌంటర్

**న్యూయార్క్, సెప్టెంబరు 23:** అంతర్జాతీయ వేదికలపై భారత్‌పై విషంకక్కే దాయాది దేశం పాకిస్తాన్ ప్రతిసారి అబాసుపాలవుతూనే ఉంటుంది. మన దౌత్యవేత్తల చేతిలో గట్టి దెబ్బలు తింటున్నా దాని వైఖరిలో మాత్రం మార్పు కనిపించదు. తాజాగా న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి 78వ సర్వ ప్రతినిధి సమావేశాల్లో మాట్లాడుతూ పాకిస్తాన్ మరోసారి కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించింది. దీనికి మనదేశం గట్టి కౌంటర్ ఇచ్చింది. పాక్ చేయాల్సిన మూడు పనుల గురించి చెప్పింది. పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధాని అన్వర్ కాకర్ ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై భారత్ స్పందిస్తూ నిరాధార ఆరోపణలు, తప్పుడు ప్రచారంతో అంతర్జాతీయ వేదికలను దుర్వినియోగం చేయడం పాకిస్తాన్‌కు అలవాటుగా మారింది. మానవ హక్కుల విషయంలో తన దారుణమైన రికార్డు నుంచి అంతర్జాతీయ సమాజం దృష్టి మరల్చడానికే ఈ కుయుక్తులని అందరికీ తెలుసు. జమ్మూ కశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాలు భారత్‌లోని అంతర్భాగాలని మేం పునరుద్ఘాటిస్తున్నాం. అక్కడి విషయంలు మా అంతర్గతం. మా విషయాలపై మాట్లాడటానికి పాకిస్థాన్‌కు ఎలాంటి హక్కులేదు. దక్షిణాసియాలో శాంతియుత పరిస్థితుల కోసం పాక్ మూడు పనులు చేయాల్సి ఉంది. ఒకటి సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించవద్దు. ఉగ్రకార్యకలాపాలను నిలిపివేయాలి. రెండు



తన దురాక్రమణలో ఉన్న భారత భూభాగాలను వెంటనే ఖాళీ చేయాలి. మూడు పాకిస్థాన్‌లో మైనారిటీల హక్కు ఉల్లంఘనను అరికట్టాలి అని గట్టి బదులిచ్చింది. ఇదివరకు అన్వర్ కాకర్ మాట్లాడుతూ భారత్‌తో పాకిస్థాన్ శాంతిని కోరుకుంటోందని, రెండు దేశాల మధ్య శాంతికి కశ్మీర్ కీలకమంటూ వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం ఉన్నచోట చర్చలకుతావులేదని భారత్ ప్రభుత్వం పాక్‌కు ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. ఇక ఈ సర్వప్రతినిధి సమావేశాలకు భారత్ తరఫున ప్రధాని మోడీ స్థానంలో విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరవుతారు. ఆయన సెప్టెంబర్ 26న ప్రసంగిస్తారు.

# కొత్త పార్లమెంట్ మోడీ మల్టీప్లెక్స్

## కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** నూతన పార్లమెంట్ మోడీ మల్టీప్లెక్స్ అని కాంగ్రెస్ విమర్శించింది. నూతన భవనంలో చర్చలు కనుమరుగయ్యాయని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్ ట్విటర్ వేదికగా ఆరోపించారు. కొత్త పార్లమెంట్‌లో నాలుగురోజుల పాటు జరిగిన సమావేశాలను ప్రస్తావిస్తూ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు బిజెపి గట్టి కౌంటర్ ఇచ్చింది. నూతన పార్లమెంట్ మోడీ మల్టీప్లెక్స్ లేదా మారియట్. కొత్త భవనంలో నాలుగు రోజులపాటు జరిగిన సమావేశాల్లో చాలా విషయాలను గమనించా. ఈ భవనం ప్రధాని మోడీ లక్ష్యాలను చాలా బాగా అర్థం చేసుకోగలిగింది. చట్టసభల్లో చర్చలు కనుమరుగైనట్లుగా అనిపిస్తోంది. పార్లమెంట్ ఆవరణలో కూడా ఇదే కొనసాగుతోంది. రాజ్యాంగంలో ఎలాంటి సవరణలు చేయకుండానే ప్రధాని విజయం సాధించారు అని విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన పాత పార్లమెంట్‌ను గుర్తు చేసు కున్నారు. పాత పార్లమెంట్‌లో ప్రతి సభ్యుడితో చర్చలు జరిపే అవకాశం ఉండేదని అన్నారు. ప్రస్తుతం సభ్యులను చూసేందుకు బైనాక్యులర్ అవసరం ఉంటుందేమో అంటూ కేంద్రంపై వ్యంగాస్త్రాలు సంధించారు. ఇవి సమావేశాలను చర్చలను బలహీనపరుస్తాయని ఆరోపించారు. గతంలో సెంట్రల్ హాల్, కారిడార్లలో నడిచేందుకు వీలు ఉండేదని, ఇక్కడ చాలా ఇరుకుగా ఉన్నట్లు అనిపిస్తోందన్నారు. మళ్లీ పాత పార్లమెంట్ వెళ్లేందుకు ఎదురు చూస్తుంటాను అని కాంగ్రెస్ నేత అన్నారు. జైరాంరమేష్ చేసిన వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండించింది. ఈ అంశంపై బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డా స్పందించారు. కాంగ్రెస్ పాటించే అత్యల్ప ప్రమాణాల్లో ఇదీ ఒకటి. ఈ చర్య ద్వారా కాంగ్రెస్ 140కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను అవమానిస్తోంది. పార్లమెంట్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం ఆ పార్టీకి ఇది మొదటిసారి కాదు. గతంలోనూ ఈ విధంగా మాట్లాడి విమర్శల పాలైంది అని కాంగ్రెస్‌కు కౌంటర్ ఇచ్చారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-70

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 70 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,463కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,65,966మంది కోలుకోగా 466 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,031కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది.

మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,416కి చేరగా, 80,22,681 మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,278కి చేరింది.అందులో 68,35,218 మంది కోలుకున్నారు.72,042మంది మరణించారు.



# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఖతార్ ఎయిర్‌లైన్స్ విమానం అత్యవసర ల్యాండింగ్

**శంషాబాద్ సెప్టెంబర్23,ప్రభాతవార్త:** దోహ నుండి నాగపూర్ వెళ్లాల్సిన కత్తర్ విమానం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో శనివారం అత్యవసరంగా ల్యాండింగ్ అయింది.దోహా నుండి మహారాష్ట్రలోని నాగపూర్ బయలుదేరిన ఖతర్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానం శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ అయింది.నాగపూర్‌లో వాతావరణ అనుకూలించపోవడంతో ఆ విమానాన్ని శంషాబాద్‌కు దారి మళ్లించారు.విమానంలో 300మంది ప్రయాణికులు ఉన్నారు.వారంతా ఇక్కడ సురక్షితంగా దిగారు.

# ఐఐటిల అభివృద్ధికి పరిశ్రమల సహకారం అవసరం

## తిరుపతి ఐఐటి విజయాలు,పురోగతి అభినందనీయం: సజ్జన్ జిందాల్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటి స్వల్ప కాలంలో ఎన్నో విజయాలు,పురోగతి సాధించిందని జెయస్‌డబ్ల్యు ఫౌండేషన్ ఛైర్మెన్, మిస్టర్, అశ్విన్ బజాజ్ గ్రూప్ హెడ్‌ఆఫ్ ఇన్వెస్టర్ రిలేషన్స్ అండ్ అకడమి రిలేషన్స్ తిరుపతి ఐఐటి బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్మెన్ సజ్జన్ జిందాల్ అభినందించారు. తిరుపతి ఐఐటి ఏర్పేడు మండల కేంద్రానికి ఒక కిలో మీటర్ల దూరంలో స్థాపించారు.ఐఐటిల మనుగడకు పరిశ్రమల సహాకారం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఐఐటి విద్యార్థులకు అందిస్తున్న విద్యావిధానాలు,సదుపాయాలు అభినందనీయం అన్నారు. సజ్జన్ జిందాల్ తన సతీమణితో రాగా తిరుపతి ఐఐటి మొదటి సారి రాగా సిబ్బంది,విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.ఆయన రాక సందర్భంగా సంస్థ డైరెక్టర్,ఫ్యాకల్టీ, సిబ్బందితో జిందాల్ దంపతులు ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఐఐటి నిర్వాహకులు సాధించిన ప్రగతి అనుసరిస్తున్న విద్యావిధానాలు విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు,క్యాంపస్‌లో పరిస్తితి ఏర్పాట్లును వివరించారు.ఈ ఐఐటి 2015లో స్థాపించినప్పటికి ఐదేళ్ళ పాటు పొరుగు నీడలో ఉంటూ సొంత భవనాలు,విద్యార్థులకు హాస్టల్స్ భవనాలు, విద్యాలయాన్ని ఓ దేవాలయంలా రూపుదిద్దిన నిర్వాహాకుల చొరవను జిందాల్ దంపతులు అభినందించారు.ఇక్కడ పరిశీలించిన జిందాల్ మాట్లాడుతూ ప్రారంభం నుంచి తక్కువ సమయంలో ఇంత ప్రగతి సాధించారంటే మీలోని జవాబుదారితనం పట్టుదల ఎనలేనిదన్నారు. ఇక విద్యార్థులను ఆకట్టుకొనడంలో ఽకూడా ప్రగతి సాధించారన్నారు. జాతీయ స్థాయిలోని ఐఐటిల జాబితాలో ముందంజలో ఉండాలనే సంస్థ లక్ష్యం వారి ప్రగతికి నిదర్శనం అన్నారు.

**ఇన్నోవేషన్ ప్రోత్సాహం ప్రశంసనీయం:** తిరుపతి ఐఐటి శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని ఏర్పేడులో ఏర్పాటు చేయటం అక్కడ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అందిస్తున్న విద్యావిధానంతో పాటు సంస్థ అందిస్తున్న ఇన్నోవేషన్ ప్రోత్సాహం ప్రశంసనీయం అని జిందాల్ అభినందించారు.వ్యవస్థాపకత, భవిష్యత్ అభివృద్ధి, దార్శనికత,మార్గదర్శకత్వాన్ని ఆయన సిబ్బంది, విద్యార్థులతో పంచుకున్నారు.విద్యారంగం,పరిశ్రమల మధ్య పరస్పర సహాకారం ఎంతో ముఖ్యం అన్నారు.విద్యార్థులు తమ కలలను, తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయటంలో పట్టుదలతో కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఇందుకు పట్టుదల అంకిత భావం ఎంతో అవసరమన్నారు.

**అభివృద్ధికి సహాకరిస్తా:** ఈ సందర్భంగా జిందాల్ మాట్లాడుతూ తాను తిరుపతి ఐఐటిని మొదటి సారి దర్శించానని అయితే తాను తిరుపతి ఐఐటిని చూసిన తరువాత ఇక్కడ విద్యార్థులకు కావాల్సిన సకల సదుపాయాలను కల్పించుటకు సహాకరిస్తామని ప్రకటించారు. వివిధ సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు పరిశీలించానని ఇక్కడ సంస్థ విద్యా ర్థులకు అందిస్తున్న సదుపాయలు అద్భుతంగా ఉన్నాయన్నారు. విద్యాప్రమాణాలు ఽకూడా సంతృప్తి కలిగించాయన్నారు.ఈ విద్యాసంస్థ మార్గదర్శకత్వం కోసం సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు.సంస్థ భవిష్యత్తు విస్తరణ అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్‌కే కాకుండా భారత దేశానికే తలమానికంగా అభివృద్ధి చెందాలని కాంక్షిస్తున్నట్లు జిందాల్ ప్రకటించారు.ఈ కార్యక్రమాల్లో డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్ సత్యనారాయణ జెఎస్ డబ్ల్యుకిచెందిన సజ్జన్ జిందాల్ ఆయన సతీమణి సంగీత జిందాల్ పాల్గొన్నారు.



జెఎస్‌డబ్ల్యు నుంచి వచ్చిన జిందాల్‌కు ఐఐటి అభివృద్ధిని వివరిస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ

# ఆర్గాన్ డోనర్స్‌కు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

## స్టాలిన్ ప్రభుత్వం కీలక నిర్ణయం



**చెన్నై, సెప్టెంబరు 23:** తమిళనాడులోని స్టాలిన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అవయవ దాతలు ప్రభుత్వం లాంఛనాలతోనే అంత్యక్రియలు నిర్వహిస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవయవ దానం విషయంలో తమిళనాడు దేశంలోనే అగ్రగామిగా ఉంది. విషాదకర పరిస్థితుల్లో తమ ఆత్మీయుల అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబాల నిస్వార్థమైన త్యాగాల వల్లే ఈ ఘనత సాధ్యమైంది. మరణానంతర అవయవదానం చేయటం వల్ల ఎంతో మంది ప్రాణాలు నిలబడ్డాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తమ బంధుమిత్రులకు తెలియచేయాలి. మిగిలిన వాళ్లు కూడా అవయవ దానం చేసేలా ప్రోత్సహించాలి. అవయవ దాతలు, వారి కుటుంబ సభ్యుల త్యాగాన్ని గుర్తించి ఆర్గాన్ డోనర్స్ అంత్యక్రియలకు రాష్ట్రం తరఫున గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం అని సిఎం స్టాలిన్ తెలిపారు.

# భారతీయ భాషల్లో చట్టాలు తర్జుమా చేయడానికి కేంద్రం చర్యలు : ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:**భారతీయ న్యాయవ్యవస్థ తన చట్టాలను గౌరవిస్తుందని, దేశానికి బలమైన, వ్యక్తిగతమైన న్యాయవ్యవస్థ అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఏ దేశ అభివృద్ధికైనా ఆ దేశం న్యాయవ్యవస్థ పాత్ర కీలకమైందన్నారు. ఇంటర్నేషనల్ లాయర్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సిజెఐ డివై చంద్రచూడ్ కూడా పాల్గొన్నారు. చట్టాలను రెండు విధాలుగా ప్రజంట్ చేయాలని, ఒకటి లీగల్ భాషలో, మరొకటి సామాన్యుడికి అర్థమయ్యే భాషలో ఉండేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు మోడీ అన్నారు. తీర్పులను ప్రాంతీయ భాషల్లో అందుబాటులోకి తెచ్చినందుకు సుప్రీంకోర్టు సిజె చంద్రచూడ్‌ను మెచ్చుకున్నారు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో లాయర్లు కీలక పాత్ర పోషించినట్లు మోడీ తెలిపారు. గాంధీ, తిలక్, సావార్కర్, అంబేద్కర్ అందరూ లాయర్లే అన్నారు. ప్రజలకు న్యాయపరమైన హక్కుల గురించి ఈ సమావేశం చైతన్యం కలిగిస్తుందని ఆశిస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు.



# హామ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

**గాంధీనగర్, సెప్టెంబరు 23:** గుజరాత్‌లోని వల్సాడ్‌లో హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయి. తమిళనాడులోని తిరుచురాపల్లి, శ్రీ గంగానగర్ మధ్య ఈ రైలు నడుస్తోంది. ఇది వల్సాడ్ స్టేషన్ సమీపంలోకి వచ్చిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలుకు చెందిన బ్రేక్ వ్యాన్ కోచ్‌లో మధ్యాహ్నం సమయంలో మంటలు ప్రారంభమయ్యాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. దీంతో పక్క బోగీల్లోని ప్రయాణికులందరినీ వెంటనే దించేశారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం అంతా సురక్షితంగా ఉన్నారని మంటలు అదుపులో ఉన్నాయని తెలుస్తోంది. సమాచారం అందడంతో వెంటనే రైల్వే అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే ఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది.



మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్‌రెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్నమంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

## హరీశ్వర్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు

### మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు హాజరు

### అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**పరిగి, పరిగి రూరల్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్‌రెడ్డికి శనివారం పరిగిలో అధికార లాంఛనాలతో అంతిమ సంస్కారాలు జరిగాయి. శుక్రవారం తన నివాసంలో హఠాన్మరణం చెందిన హరీశ్వర్‌రెడ్డిని కడసారి వీడ్కోలు పలికేందుకు పెద్దఎత్తున జనం తరలి వచ్చారు. మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, టీ.హరీశ్‌రావు, పీ.సబితా ఇంద్రారెడ్డి, పి.మహేందర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మె ల్యేలు మెతుకు ఆనంద్, కాలె యాదయ్య, నరేందర్‌రెడ్డి, పైలెట్ రోహిత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి, ఐఎఎస్ అధికారి రాహుల్ శర్మ, డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి, మాజీఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, పలువురు ప్రముఖులు కొప్పుల పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. హరీశ్వర్‌రెడ్డి తనయుడు, స్థానిక ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని, ఆయన సోదరుడు అనిల్‌రెడ్డిని ఓదార్చారు. హరీశ్వర్‌రెడ్డి సతీమణి గిరిజాదేవీని కూడా పరామర్శించిన ప్రముఖులు కొప్పుల కుటుంబానికి అండగా ఉంటామన్నారు. సాయంత్రం అధికార లాంఛనాలతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

## నిమజ్జనంలో గొడవ.. ఒకరిపై కత్తితో దాడి

**జోగిపేట, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** వినాయకుడి లడ్డూ వేలం పాట విషయంలో గొడవపడిన పోలీసుల జోక్యంతో సద్దుమణిగినప్పటికీ, ఆ విషయాన్ని మనసులో పెట్టుకుని ఉదమం కత్తితో దాడి చేసిన సంఘటన శనివారంనాడు ఉదయం జోగిపేటలో జరిగింది. ఇందుకు సబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జోగిపేటలోని బుడగజంగాల కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకమండపం వద్ద శుక్రవారంనాడు లడ్డూ వేలంపాట నిర్వహించారు. ఈ విషయంలో సంకు రమేష్, చిత్తారి దుర్గయ్యల మధ్య వాగ్వాదం పెరిగి గొడవకు దారితీసింది. విషయం పోలీసులకు సమాచారం అందటంతో వారు అక్కడకు చేరుకుని వారిరువురిని సముదాయించటంతో పరిస్థితి సద్దుమణిగింది. కాగా శనివారంనాడు ఉదయం బస్టాండు సమీపంలోని ఓ హోటల్ దగ్గర వీరంతా కలిసి టీ తాగుతున్న సందర్భంలో మళ్లీ మాటామాటా పెరగటంతో సంకు రమేష్ చిత్తారి దుర్గయ్యను కత్తితో రెండు చోట్ల పొడిచాడు. దీంతో అతనిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, దుర్గయ్య కొడుకు నర్సింలు తన తండ్రిని కత్తిపొడిచాడనే కోపంతో రమేష్ తండ్రి నర్సింలుపై ఇంటివద్ద దాడి చేయటంతో అతను గాయపడ్డాడు. కాగా, నర్సింలును కూడా చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని జోగిపేట ఎస్ఐ గైబప్ప తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతూన్న కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్‌కు టికెటిస్తే మా సత్తా నిరూపిస్తాం: పార్టీ శ్రేణులు

**దుబ్బాక, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో కాంగ్రెస్ నాయకులు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మన తెలంగాణ ఆడ బిడ్డ, బిసి బిడ్డ తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్‌కు ఈసారి దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వాలని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు, ముఖ్యంగా మహిళల తరుపున రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను కోరారు. ఎఐసిసి ప్రతిపాదించిన ఓబిసి ఎమ్మెల్యే క్యాండెట్ల లిస్ట్‌లో దుబ్బాక నియోజకవర్గానికి కత్తి కార్తీక పేరు ఉంది. దుబ్బాక ప్రజలు, కర్యకర్తలు, మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కత్తి కార్తీకకు టికెట్టు ఇస్తే మేము ఏమిటో నిరూపించుకుంటామని దుబ్బాక గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలియ జేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయగౌడ్, భూంపల్లి మండల ఓబిసి సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, రెడ్డిబోయిన శ్రీనివాస్, ఐరేని సాయితేజ్ గౌడ్, కుమ్మరి రవీందర్, నార్సింగి టౌన్‌ప్రెసిడెంట్, టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్‌సెక్రటరీ కర్నల్ శ్రీనివాస్ రావు, చాకలి నాగరాజు, పట్నం రాములు, భిక్షపతి, ఎల్లం, దేవ రాజ్, గిరిబాబు, రాజు నాగిరెడ్డి, అనిల్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్పా సెంటర్ ముసుగులో మహిళలచే పురుషులకు అసభ్యకరరీతిలో మసాజ్

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో స్పా సెంటర్ ముసుగులో మరోసారి గోల్‌మాల్ బాగోతం రట్టయ్యింది. మసాజ్ సెంటర్‌గా వుంటూ స్పా కే ంద్రం నిర్వహించడం ఒక ఎత్తయితే ఇందులో పురుషులకు మహిళలు అడ్డగోలు దుస్తులు ధరించి అసభ్యకర రీతిలో మర్ధనం చేయించడం మరో ఎత్తు. ఇప్పటికే ఇటువం టి స్పా కేంద్రాలు కొన్నింటిని పోలీసులు మూసివేయగా తాజాగా హిమాయత్‌నగర్‌లో ఇటువంటిదే మరో కేంద్రంలో జరుగుతున్న అడ్డగోలు వ్యవహారాన్ని బట్టబయలు చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు నిర్వాహకులతో పాటు మదర్ధనం కోసం వచ్చిన ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని బహదూర్‌పురాకు చెందిన బండి అనిల్ కుమార్ (36) అనే వ్యక్తి హిమాయత్‌నగర్‌లో యంత్రా స్పా అనే మసాజ్ కేంద్రాన్ని నిర్వహిం చసాగాడు. ఇందులో బహదూర్‌పురాకే చెందిన కిషన్ సింగ్ హజారి (36) మేనేజర్‌గా బోరబండకు చెందిన దుర్గాప్రసాద్ (28) రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తున్నాడు. ఈ మసాజ్ కేంద్రం పేరుకే స్పా కేంద్రంగా వున్నా ఇందులో జరి గేదంతా గోల్‌మాల్ వ్యవహారాలే. ఒంటి నొప్పులు తగ్గించుకునే ందుకు మసాజ్ చేయించుకునేందుకు వచ్చే పురుష లకు మహిళలు అదికూడా అర్ధ నగ్నంగా వుండే యువతుల చేత అసభ్యకరంగా మర్ధనం చేయిస్తుంటారు. నిర్వాహకులు వినియోదారుల నుంచి వేల రూపా యలు ఫీజుగా వసూలు చేస్తారు. ఈ పనులు మసాజ్ కేంద్రాల్లో చేయడం చట్టవిరుద్ధం. సర్కారు నిషేధించింది. అయినా కొన్నిచోట్ల కొనసాగుతునే వున్నాయి. కాగా యంత్రా స్పా కేంద్రం గురించి సమాచారం అందుకున్న సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందం శుక్రవారం నాడు దీనిపై దాడులు చేయగా అడ్డగోలు మర్ధనం జరుగు తుండడం వెలుగుచూసింది. ఈ కేంద్రం నిర్వాహకుడు అనిల్ కుమార్‌తోపాటు ఇద్దరు ఉద్యోగులను, మహిళలతో మర్ధనం చేయించు కుంటున్న అజ్మత్‌అలీ అన్సారి, కృష్ణకుమార్ బహేతి, అజయ్‌సింగ్, రామనాథన్, ప్రియేష్ చందులను అరెస్టు చేశారు. ఇదే సమయంలో నలుగురు మహిళా ఉద్యోగులను హోంకు తరలించారు. పట్టుబడ్డ నిందితులను దోమల్‌గూడ పోలీసులకు అప్పగించారు.

# సింగరేణిని నిర్వీర్యం చేసిన ఘనత కెసిఆర్‌దే

### 1.63 లక్షల మంది కార్మికుల సంఖ్య 43 వేలకు ఎందుకు తగ్గింది?

### సిఎండిగా శ్రీధర్‌ను తొమ్మిదేళ్లుగా కొనసాగించడం సిగ్గుచేటు

### మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్

**కొత్తగూడెం / చుంచుపల్లి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణి సంస్థను సీఎం కేసీఆర్ పూర్తిగా నిర్వీర్యం చేశారని, ఈ ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, తెలంగాణ రాకముందు ఉన్న లక్షా 63 వేల మంది కార్మికులను తెలంగాణ వచ్చిన తర్వాత 43 వేల మందికి ఎందుకు తగ్గిపోయారని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు. జిల్లా కేంద్రం సమీపంలోని చుంచుపల్లిలో ఉన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవీ రంగాకిరణ్ నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో ఆయన పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. కేసీఆర్‌కు సింగరేణిని ప్రైవేటీకరణ వైపే మొగ్గు చూపుతున్నారని, సింగరేణి సీఎండీగా శ్రీధర్ గత 9 సంవత్సరాలుగా కొనసాగించడం సిగ్గుచేటని అన్నారు. సింగరేణిని దివాలా తీసేందుకు కృషి చేస్తూ ప్రైవేటీకరణ వైపే అడుగులు వేస్తున్నాడని, గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి వ్యాప్తంగా ఓడిపోతామనే భయంతోనే ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పతనం తప్పదని, ప్రజలు గద్దె దించుతారన్నారు. సింగరేని సంస్థలో రాష్ట్ర వాటా 51 శాతం కలిగి ఉండి కీలక నిర్ణయాలన్నీ రాష్ట్ర ప్రభ్వుమే తీసుకుంటుందని, అయినప్పటికీ కార్మికుల పట్ల సంస్థ అభివృద్ధి పట్ల కేసీఆర్‌కు చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు. ఉద్యమ సమయంలో గత ప్రభుత్వాలు తెలంగాణలో ఓసీల పేరుతో బొందలగడ్డగా తయారు చేసిందని అన్నా కేసీఆర్ ఈరోజు 12 నుంచి 20 ఓసీలకు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. సింగరేణిలో కేవలం మట్టి తీసే పని మాత్రమే ప్రైవేట్ వ్యక్తులు చేస్తారన్న కేసీఆర్ నేడు ఏం జరుగుతుందో కార్మికులు ఆలోచించాలని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, బీఎంఎస్ నాయకులు మాధవ్ నాయక్, రుక్మారావు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, నాళ్ల సుందర్, అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, భైరి ప్రభాకర్, ఏరియా అధ్యక్షుడు మొగిలిపాక రవి తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

# మహిళా బిల్లు లోపాల పుట్ట

- ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్ లేదు
- ఆరు గ్యారెంటీలతో బిఆర్ఎస్, బిజెపికి మతిపోయింది
- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళాబిల్లులో లోపాలు అనేకం వున్నాయని తక్షణమే అమలు చేయని బిల్లును ఇప్పుడు ఎందుకు హడావిడిగా పాస్ చేయడం ఎందుకని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లోనే 33శాతం సీట్లు కేటాయించి మహిళా బిల్లును అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలకు కేటాయించే సీట్లలో ఎస్సీ ఎస్టీ బిసి రిజర్వేషన్ పాటించాలని కోరారు. బిసి జనగణనకి కాంగ్రెస్ కట్టుబడి వుంది. బిసిల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన అన్నారు. రాహూల్ గాంధీ బిసిల అంశం లేవ నెత్తారు. కేంద్రంలో 90 సెక్రటరీలు వుంటే బిసిలు ముగ్గురు మాత్రమే వున్నారు. రాహూల్ బిసిల తరుపున మాట్లాడినందుకు కృతజ్ఞతలు ఆరు గ్యారెంటీలపై ప్రతి ఇంటా చర్చ జరుగుతోన్నది అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ సాధ్యం అయ్యే హామిలు ఇస్తుంది. సోనియా ఆరు గ్యారెంటీలతో ప్రతిపక్షాల మతులు పోతున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎపుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ 80 స్థానాలు గెలుసుకొంటుంది అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## లక్ష్మణ్‌బాబు, నాగజ్యోతి చొరవతో మల్లంపల్లి కొత్త మండలం ఏర్పాటు

### ఎంపిపి గండ్రకోట శ్రీదేవిసుధీర్‌యాదవ్

**ములుగు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసిఆర్ ములుగు జిల్లాలోని మల్లంపల్లిని మండలంగా ప్రకటించడం హర్షణీయమని, మండలం ఏర్పాటులో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, మంత్రులు కేటిఆర్, తన్నీరు హరీష్ రావు, దయాకర్ రావు, సత్యవతి రాథోడ్‌ల కృషి ఉందని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మల్లంపల్లి మండలం ఏర్పాటు ప్రజలు తీరని ఆకాంక్షగా ఇన్ని రోజులు ఉందని, ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజల బాధను అర్థం చేసుకొని నాడు ములుగు జిల్లా ను నేడు మల్లంపల్లి మండలాన్ని ప్రకటించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేసిఆర్‌కు, మ ంత్రులు కేటిఆర్‌కు, దయాకర్ రావుకు, సత్యవతి రాథోడ్‌కు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ రావుకు, బడే నాగజ్యోతిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ వైద్యులకు యుజిసి ఎరియర్స్ విడుదల

### ప్రొఫెసర్ల బదలీలకు గ్రీన్‌సిగ్నల్

### ఉత్తర్వులిచ్చిన సర్కార్

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యులకు రాష్ట్ర సర్కార్ తీపి కబురు చెప్పింది. యూజీసీ ఏరియర్స్‌ను విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. దీంతోపాటు డీఎంఈ పరిధి పనిచేస్తున్న ప్రొఫెసర్ల బదలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నెల రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వైద్య, ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కాపీలను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు వైద్య సంఘాల ప్రతినిధులకు స్వయంగా అందజేశారు. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగం అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. భారీగా బడ్జెట్ కేటాయింపుతో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడంతోపాటు వైద్య సిబ్బందికి ఎటువంటి లోటు రాకుండా చూసుకుంటున్నారని తెలిపారు. టీఎస్‌పీఎస్‌సీ ద్వారా 1479 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. ప్రస్తుతం 7 ఏళ్లు పూర్తయిన వెంటనే ప్రొఫెసర్ పదోన్నతులు పొందుతున్నట్టు తెలిపారు.

టీచింగ్ ఫ్యాకల్టీ వయస్సును 61 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచామన్నారు. కొత్తగా క్రియేట్ అయిన ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఇప్పటికే పనిచేస్తున్న ప్రొఫెసర్లకు ముందుగా అవకాశం ఇచ్చి.. మిగిలిన పోస్టుల్లో పదోన్నతుల ద్వారా నింపాలని అనుకుంటున్నట్టు మంత్రి హరీష్ రావు తనను కలిసి వైద్య సంఘాల ప్రతినిధులకు తెలిపారు. ఏరియర్స్ విడుదలతోపాటు.. బదలీల ఉత్తర్వులను జారీ చేసిన సందర్భంగా వైద్య సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ.. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# భూ వివాదంలో అధికార పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు జోక్యం

### పలు సెక్షన్ల కింద కేసు నమోదు

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లోని ఓ భూ వివాదంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్‌రామిరెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిలపై నార్సింగి పోలీసులు ట్రెస్‌పాస్ ఐపీసీ 447,427,రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వీరితో పాటు మరో ఆరుగురిపై కేసులు పెట్టినట్లు పోలీసులు తెలిపారు. వివరాలలోకి వెళితే... కోకాపేట్ సర్వే నెంబర్ 85.లోని 2.ఎకరాల 30.గుంటల భూమిపై పెట్టుబడిదారులైన చల్లా వెంకట్‌రామిరెడ్డి, డెవలపర్స్ గోల్డ్‌ఫిష్ అడోబ్ సంస్థ ప్రతినిధుల మధ్య గత కొన్ని నెలలుగా వివాదం నడుస్తుంది. ఈ స్థలంలో డెవలపర్ గుండు శ్రవణ్ పనులు చేసేందుకు దినసరి కూలీల కోసం రేకుల షెడ్లు వేసి, అందులో కూలీలను ఉంచాడు.

గురువారం ఉదయం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు చెందిన 60.మంది అనుచరగణం అక్కడికి వచ్చి కూలీలను బలవంతంగా బయటకు గెంటేశారు. వారి బట్టలు, వంట సామాగ్రిని బయటకు విసిరేసి, రేకుల షెడ్లను తొలగించారని, డీసీఎంలో కూలీలను బలవంతంగా ఎక్కించుకెళ్లి కాంటినెంటల్ ఆసుపత్రి సమీపంలో వదిలేశారని, మరోమారు కోకాపేట్ వద్దకు వస్తే మీ అంతు చూస్తామని బెదిరించారని శ్రవణ్ ఆరోపించారు. ఈ సందర్భంగా పలువురు కూలీలకు గాయాలయ్యాయని శ్రవణ్ పేర్కొన్నారు. విషయం తెలుసుకొని నేను అక్కడికి వెళితే నాపై కూడా దాడి చేశారని, డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ ప్రకారం నేను పనులు చేయిస్తుంటే మా కార్మికులపై, నాపై దాడికి చేసి మమ్ములను భయభ్రాంతులకు గురి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రావణ్ కుమార్ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రవణ్ ఫిర్యాదు మేరకు అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేపై కేసులు నమోదు చేసినట్లు నార్సింగి ఇన్‌స్పెక్టర్ శివకుమార్ వివరించారు. అలాగే పెట్టుబడిదారుల ఫిర్యాదుతో డెవలపర్‌పై కూడా కేసులు పెడుతున్నామని తెలిపారు.




టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఆవిష్కరిస్తున్న ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు ఆనంద గోపాలన్ తదితరులు

## శబరిమల వెళ్లే భక్తులకు హైదరాబాద్‌లో సమాచార కేంద్రం

### టోల్ ఫ్రీ నెంబర్ - 18005719984 విడుదల చేసిన ట్రావెన్‌కోర్ దేవస్థానం

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభావార్త:** శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేశారు. సమాచార కేంద్రం తెలంగాణలో అందుబాటులోకి వచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు వెళ్లే అయ్యప్పభక్తులు సమాచార కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని శబరిమలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుసుకోవచ్చు. శబరిమలలో వసతి, పూజా కార్యక్రమాలకు సంబం ధించిన పూర్తి వివరాలు అందు బాటులోకి రానున్నాయి. కాచిగూడలో శనివారం శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ అధ్వర్యంలో శబరిమల ఇన్ఫ ర్మేషన్ సెంటర్ తెలంగాణను ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షులు ఆనంద గోపాలన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా టోల్‌ఫ్రీ నెంబర్ వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు టి.శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు కె.విగ్నేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద గోపాలన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది అయ్యప్ప భక్తులు శబరిమలకు వస్తున్నారని, ఈ సమాచార కేంద్రం ద్వారా అయ్యప్ప భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తతీసుకుంటామని తెలిపారు. అయ్యప్ప భక్తులకు శబరిమలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని దానిని అయ్యప్ప భక్తులు సద్వినియోగం చేసుకోవాలనని కోరారు. ట్రావెన్ కోర్ దేవస్థానం తరపున పలు కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని, వాటిని ఎప్పటికప్పుడు భక్తులు తెలుసుకొని శబరిమలకు రావచ్చునని ఆయన పేర్కొన్నారు. శబరిమలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తృతమైన ఏర్పాటు చేశామన్నారు. శ్రీ అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ అధ్య క్షుడు కె.విగ్నేష్ మాట్లాడుతూ ..అయ్యప్ప భక్తులకు టోల్‌ఫ్రీ నెంబర్ 18005719984ను ఏర్పాటు చేశామని ,దీనికి అయ్యప్ప భక్తులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో మొదటి సారిగా సమాచార కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చామని, శబరిమలలో నిత్యం జరిగే సేవలు, భక్తులకు వసతి వివరాలు, దర్శన వివరాలు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలిపారు. భక్తులకు ఏదైనా సందేహాలు ఉన్నా టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా సమా చారాన్ని తెలుసుకో వచ్చునన్నారు. ఈ కార్య క్రమంలో ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు ఛీఫ్ ఇంజనీర్ ఆర్. అజిత్‌కుమార్, సభ్యులు జీవన్, సుదర్శన్, కమిషనర్ బిఎస్ ప్రకాశ్, అఖిలభారత సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు తెలు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి జనగాం శ్రీనివాస్, కోశాధికారి రాజేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీ వేసేంతవరకు అభ్యర్థులు ఉద్యమించాలి

- టిజెఎస్ చీఫ్ కోదండరామ్ పిలుపు

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 13,500 టీచర్స్ పోస్టులు భర్తీ కోసం మెగా డిఎస్సీ ప్రకటించేంతవరకు నిరుద్యోగ యువత ఉద్య మించాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ పిలుపునిచ్చారు. సాక్షాత్తు సిఎం కెసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా 13,500 పోస్టులు భర్తీ చేయకుండా కేవలం 5 వేల పోస్టులు భర్తీకోసం నోటిఫికేషన్ విడుదల చేయడం దారుణమన్నారు. ఈ ఉద్యమాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేయాలని, సంతకాల సేకరణ, నిరసన ప్రదర్శనలు, పోస్టు కార్డుల ఉద్యమం, ఆమరణ నిరాహారదీక్ష చేపట్టాలని ఆయన సూచించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన డిఎస్సీ నిరుద్యోగుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

ప్రభుత్వానికి సిరియస్‌గా పరీక్షలు నిర్వహించడం ఇష్టం లేదని, ప్రశ్నా పత్రాలను అమ్ముకుంటున్నారని, అందువల్లనే పరీక్షలు రద్దువుతున్నాయని ఆరోపించారు. 2014-15 సంవత్సరం నుంచి రోజురోజుకు నిరుద్యోగ సంఖ్య పెరిగిపోతున్నదని, ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తు ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నదని, విద్యను నిర్వీర్యం చేస్తున్నదని ఆయన విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమం పేరిట ప్రభుత్వం డబ్బులు దండుకుని వచ్చే ఎన్నికల్లో ఓట్లు కొనుగోలు కోసం ప్రయత్నిస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజలు చిన్న, చిన్న ఆశలకు ఆశపడి ఓట్లు అమ్ముకోరాదని కోదండరామ్ సూచించారు. తెలంగాణ నిరుద్యోగ జెఎసి చైర్మన్ నీల వెంకటేష్ మాట్లాడుతూ ఇది బంగారు తెలంగాణ కాదని, బతుకులేని తెలంగాణ అని ధ్వజమెత్తారు.

సిఎం కెసిఆర్ మెగా డిఎస్సీ వేకపోతే ఆయన భరతం పడతామని, ఆయనపైన వందలాది మంది పోటి చేస్తారని, డిఎస్సీ ప్రకటించేంతవరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న డిఎస్సీ అభ్యర్థులు తమ ఆవేదనలను, ఆందోళనలను వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమైనారు. ఈ సమావేశానికి ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు ఉప్పల ఉదయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు అశోక్, మహిపాల్‌యాదవ్, అరుణ, పుట్ట లక్ష్మణ్, నాగేశ్వర్‌రావు, సుమన్, భవాని, నందిని, మధు, శశి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న కోదండరామ్, నీల వెంకటేష్ తదితరులు

# ప్రధాని అప్పులు, ఆస్తులు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్లుగా ఈ పదవిలో ఉన్నారు. అంతకుముందు 14 ఏళ్ల గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. సాధారణంగా 23 ఏళ్లపాటు దేశంలోనే అత్యున్నత పదవులైన సిఎం, పిఎం కుర్చీల్లో కూర్చున్న నాయకుడికి ఎన్ని ఆస్తులు ఉంటాయి. ఊహించుకోవడానికి కూడా అందడంలేదా. అయితే ఈ మార్చి 31వ తేదీతో ముగిసిన 2022, 2023 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రధాన నరేంద్రమోడీ సమర్పించిన ఆస్తులు, అప్పుల వివరాలు చూస్తే ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ.2.59 కోట్లు ఉన్నట్లు తెలిసింది. ఇన్నేళ్ల అధికారంలో ఉన్న నరేంద్రమోడీకి ఇంత తక్కువ ఆస్తులు ఉన్నాయంటే నమ్మడానికి చాలా కష్టమే అయినా ఇది నిజం. అయితే గతేడాది అంటే 2021,2022 ఆర్థిక సంవత్సరంలో ప్రధాని మోడీ ఆస్తులు రూ.2.24 కోట్లు ఉన్నాయి. ఈ యేడాదికి 15.69 శాతం అంటే రూ.35,13,940 పెరిగి రూ.2.59 కోట్లకు చేరుకున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించిన ఆస్తులు లెక్కలు చెబుతున్నాయి. అయితే ప్రధాని మోడీ వద్ద కొంత నగదు ఉన్నట్లు తెలిపారు. దీంతో పాటు బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్లు, మల్టీ ఆప్షన్ డిపాజిట్లు, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్లు, 4 బంగారు ఉంగరాలు ఉన్నాయి. ఇక ఎలాంటి స్థిర, చర ఆస్తులు తన పేరు మీద లేవని ప్రధాని మోడీ వెల్లడించారు. అయితే గత సంవత్సరం ప్రధాని నరేంద్రమోడీ పేరు మీద ఎల్ఐసి పాలసీలు ఉన్నా ఈ సారి వాటి గురించి ఎక్కడా ప్రస్తావనలేదు. ఇక ప్రధాని ఆస్తుల్లో 95.55 శాతం ఆస్తులు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఉన్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్‌బిఐ ఎన్ఎసిసి బ్రాంచ్‌లో ఎఫ్‌డిఆర్, ఎంఒడిల రూపంలో ఉన్నట్లు వెల్లడించారు. ఇక గత ఏడాదితో పోలిస్తే దీని విలువలో 17.64 శాతం పెరుగుదల నమోదైనట్లు తెలిపారు. ఇక అదే ఎస్‌బిఐ బ్రాంచిలోని మరో ఖాతాలో గత ఏడాది రూ.46 వేలు ఉండగా ప్రస్తుతం రూ.574కు తగ్గినట్లు వెల్లడించారు. ఆయన డిపాజిట్లు, పోస్టల్ సేవింగ్స్ సర్టిఫికెట్స్ విలువ ఈసారి పెరిగినట్లు చెప్పారు. అయితే ఆయన సతీమణి జసోదాబెన్ పేరు మీద ఎలాంటి ఆస్తి వివరాలు ఉన్నాయో తనకు తెలియదని ప్రధాని నరేంద్రమోడీ వెల్లడించారు. అయితే సుదీర్ఘకాలం రాజకీయాల్లో అధికారంలో ఉన్న ప్రధానమంత్రి మోడీకి ఇంత తక్కువ ఆస్తులు ఉండటం ఆయన అవినీతిలేని పాలనకు నిదర్శనమని బిజెపి వర్గాలు కొనియాడుతున్నాయి. ఈ సందర్భంగానే ప్రధాని మోడీ స్లోగన్ నా కావూంగా, కా కానే దూంగా అనే నినాదాన్ని గుర్తు చేస్తున్నారు.



## నేడే కాచిగూడ-యశ్వంత్‌పూర్-చైన్నై-విజయవాడ వందే భారత్ రైళ్లు ప్రారంభం

### వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ

### తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను కర్ణాటకతో కలుపనున్న తొలి వందేభారత్

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** ఐ.టీ దిగ్గజలుగా పేరొందిన హైదరాబాద్ మరియూ బెంగళూర్ నగరాలను కలుపనున్న మొదటి వందే భారత్ ట్రైన్. కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై బెంగుళూరు నరగంలోని యశ్వంత్‌పూర్ రైల్వే స్టేషన్‌తో అనుసంధానించబడింది. తెలుగు రాష్ట్రాల ప్రజలకు మరో రెండు వందే భారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. నిత్యం రద్దీగా ఉండే రూట్లలో మెరుగైన సదుపాయాలతో వస్తున్న ఈ రైళ్లు ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉండబోతున్నాయి. కాచిగూడ.... యశ్వంత్‌పూర్, విజయవాడ...చైన్నై వందే భాతర్ రైళ్లు ఈ నెల 24న భారతప్రధాన మంత్రి నరేంద్రమోదీ వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించనున్నారు. కాగా రెగ్యూలర్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీస్ 25తేదీ నుంచి యశ్వంత్‌పూర్ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 26న కాచిగూడ స్టేషన్ నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే టికెట్లను ఇస్తున్నారు. ఈ రైలు 8 కోచ్‌లతో 530 ప్రయాణికుల సీట్ల సార్థ్యంతో రూపొందించారు. దక్షిణ మధ్యరైల్వే అధికారులు వందే భారత్ టికెట్ ధరలను ప్రకటించింది.

**కాచిగూడ టూ యశ్వంత్‌పూర్ రూ.1600**

కాచిగూడ నుంచి యశ్వంత్‌పూర్‌కు బుధవారం మినహా మిగిలిన ఆరు రోజులు వందే బారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులో ఉంటుంది. ఉదయం 5.30 గంటలకు రైలు కాచిగూడ నుంచి ప్రారంభంకానుంది. మధ్నాహ్నం 2గంటలకు యశ్వంత్‌పూర్ జంక్షన్ చేరుకుటుంది. 610 కిలో మీటర్ల దూరానికి 8.30 గంటల ప్రయాణం ఉంటుంది. మహబూబ్‌నగర్, కర్నూల్ సిటీ, అనంతపూర్, ధర్మవరం జంక్షన్‌లో ఆగుతుంది. కాచిగూడ నుంచి యశ్వంత్‌పూర్‌కు చైర్ కార్ టికెట్ ధర రూ. 1600గా రైల్వే శాఖ నిర్ణయించిది. ఎగ్జిక్యూటీవ్ చైర్‌కార్ ధర రూ.2915గా నిర్ణయించింది.

## మహిళా రిజర్వేషన్‌లో ఒబిసి కోటాపై పోరాటం చేయండి

### ఎమ్మెల్సీ కవితతో ఎంపి ఆర్.కృష్ణయ్య భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 23:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, వైసీపీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సమావేశం అయ్యారు. కృష్ణయ్యతో పాటు పలువురు బీసీ నేతలు కూడా కవితతో భేటీ అయ్యారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ కోట అమలు చేసేలా జాతీయ స్థాయిలో కృషి చేయాలని ఆమె కోరారు. 40 ఏళ్ల నుంచి బీసీల కోసం పోరాటం చేస్తున్నామని... ఢిల్లీలో దాదాపు 80 సార్లు ధర్నా చేశామని కృష్ణయ్య పేర్కొన్నారు. అలాగే బీసీల కోసం, బీసీ బిల్లు కోసం 65 సార్లు ప్రధాన మంత్రులను కలిసామని,కానీ ఈనాటికి బీసీలకు తీరని న్యాయం జరుగుతునే ఉందని ఆర్.కృష్ణయ్య అన్నారు.

అన్ని పార్టీలను కలిసి బీసీ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టేలా చేయాలని కవితతో చర్చించామని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాలుగా బీసీ బిల్లుకు మోక్షం కలగటం లేదని ఇప్పటికైనా పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పుడు బీసీల బిల్లు ప్రవేశపెట్టే సమయం వచ్చిందని బీసీల నినాదం ఢిల్లీని తాకిందన్నారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కలిసి కట్టుగా పోరాటం చేయాలని అన్నారు. మహిళ బిల్లులో ఓబీసీ సబ్ కోటా ఏర్పాటు చేయాలని కోరామని కృష్ణయ్య తెలిపారు. ఈనెల 26న హైదరాబాద్‌లోని జలవిహార్‌లో బీసీ సంఘాలు,బీసీ కుట సంఘాలతో పెద్ద ఎత్తున సమావేశం కానున్నట్లు ఆయన వెల్లడించారు. మహిళా బిల్లు ప్రవేశపెట్టినప్పుడు పార్టీలకు అతీతంగా సపోర్ట్ చేశారని, మహిళా బిల్లు రావడంతో బీసీ బిల్లు అంశం ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని, బీసీ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు అందించాలని కృష్ణయ్య కోరారు. కవితతో ఆర్.కృష్ణయ్య భేటీ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు తదితరులు కూడా సమావేశమయ్యారు.

## మౌలాలి జోనల్ ఆర్‌పిఎఫ్ శిక్షణ కేంద్రంలో

# ఆర్‌పిఎఫ్ రైజింగ్ డే వేడుకలు

### ● 42 మంది సిబ్బందికి పోలీసు, ఇతర పతకాల అందజేత



ఆర్‌పిఎఫ్ అధికారికి పోలీస్ పతకాలను అందజేస్తున్న రైల్వే సహాయమంత్రి రావు సాహెబ్‌పాటిల్ దాన్వే

**హైదరాబాద్ (మెట్టుగూడ), సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** హైదరాబాద్ మౌలాలిలోని ఆర్‌పిఎఫ్ ట్రైనింగ్ సెంటర్‌లో రైల్వే ప్రొటక్షన్ ఫోర్సు (ఆర్‌పిఎఫ్) 39వ రైజింగ్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ స్థాయి కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైల్వే సహాయ మంత్రి రావుసాహెబ్ పాటిల్ దాన్వే పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పాటిల్ దాన్వే మాట్లాడుతూ సంక్షోభ సమయంలో ఆర్‌పీఎఫ్ ఎల్లప్పుడు సిద్దంగా ఉంటూ దేశానికి సేవందించిందని కొనియాడారు. ముంబైలో జరిగిన 22 బై 11 వంటి దాడుల సమయంలో,బాలాసోర్ యొక్క విషాధ సంఘటనలో ఆరపిఎఫ్ సేవలు ఎంతో గొప్పవని స్మరించుకున్నారు. ఆ సమయాల్లో ఆర్‌పీఎఫ్ సిబ్బంది వారి ప్రాణాలను ఫణంగా పెట్టారాని గుర్తు చేశారు. ఆర్‌పిఎఫ్‌లో 9శాతం మంది మహిళలు ఉన్నారని ఇది పారామిలటరీ బలగాల్లో అతిపెద్దదన్నారు.

అమృత్ భారత్ యోజన కింద 1309 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మంత్రి చెప్పారు. బుల్లెట్ ట్రైన్, వందే భారత్త రైలు లేదా అన్ని బ్రాడ్ గేజీల విధ్యుధీకరణ లేదా రక్షణ కవచ్‌తో పాటు అనేక అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి 24 మంది ఆర్‌పీఎఫ్ సిబ్బందికి విశిష్ట సేవలను అందించినందుకు రాష్ట్ర పతి పోలీసు పతకాలు, భారతీయ పోలీసు పథకం, జీవన్ రక్షా పదక్ వంటి పతకాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆర్‌పీఎఫ్ డైరెకటర్ జనరల్ మనోజ్ యాదవ్ ఆర్‌పీఎఫ్ సేవలగురించి వివరించారు. సురక్షితం, సౌకర్యవంతమైన రైలు ప్రయాణాన్ని అందించడానికి ఆర్‌పిఎఫ్ దళం చేపడుతున్న కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. రైల్ మదత్, ట్విటర్ ద్వారం అందిన 3,11,311 ప్రయాణికుల భద్రతకు సంబంధించిన ఫిర్యాదులను రైల్వే ప్రొటక్షన్ ఫోర్సు ద్వార పరిష్కరించడం జరిగిందన్నారు. ఒంటరిగా ప్రయాణించే మహిళా ప్రయాణికుల కోసం మేరి సహేలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. కేవలం ఒక నెలలో 12,024 రైళ్లలో ఒంటరిగా ప్రయాణించే 4,71,845 మందికి భద్రత కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా ఆర్‌పిఎఫ్ సిబ్బంది పరేడ్‌లో ఆర్‌పిఎఫ్‌బ్యాండ్ వాయించి బాణీలకు, లయలకు అనుగుణంగా కవాతు నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ మనోజ్ యాదవ్, జీఎం అరుణ్‌కుమార్ జైన్, తెలంగాణ రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్, ఐజీ అరోమా సింగ్ ఠాగూర్‌తో పాటు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, రాష్ట్ర పోలీసులు, వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ డాక్టర్

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** పదవ తరగతి చదివి కొంత కాలం వైద్యుడి వద్ద సహాయకుడిగా ప నిచేసిన ఓ వ్యక్తి ఏకంగా పైల్స్, ఫిస్టుల్ల, ఫిషర్స్ వ్యాధు లను శాశ్వతంగా నయం చేస్తానని రోగులను నమ్మించి ఏకంగా ఓ దవఖానానే ఏర్పాటు చేసిన వైనం ఇది. అయితే ఇతని బాగోతంపై సమాచారం అందుకున్న టాస్క్‌ఫో ర్స్ పోలీసులు దాడిచేసి గోల్‌మాల్ వ్యవహారాన్ని రట్టు చేయడంతో పాటు నకిలీ డాక్టర్‌ను రట్టుచేశారు. చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రా ధాకిషన్ రావు శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాల జిల్లాకు చెందిన తుహీన్ కుమార్ పండల్ (30) ఓ నకిలీ వైద్యుడు. ఇత ను పదవ తరగతి వరకు మాత్రమే చదివాడు. 2012లో చిత్తూరు జిల్లా మదనపల్లికి వలసవచ్చి ఓ వైద్యుడి వద్ద సహాయకుడిగా చేరాడు. ఈ క్రమంలోనే ఆ వైద్యుడు పైల్స్, ఫిస్టుల్ల, ఫిషర్స్ వ్యాధులను వైద్యం చేయడం, మందులు, ఆయింట్‌మెంట్లను ఇస్తుండడాన్ని గమనించాడు. కాగా 2016లో ఇతగాడు వున్నట్లుండి తన మకాంను హైదరాబాద్‌కు మార్చి తన పేరును డాక్టర్ టి.కె మండల్‌గా మార్చుకుని తుకారం గేట్ పరిధిలో గీతా క్లీనిక్ పేరిట ఓ చిన్నపాటి ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. తాను పైల్స్, ఫిస్టుల్ల, ఫిషర్స్ వ్యాధులను పూర్తిగా నిర్మూలిస్తానని, ఇందులో తాను స్పెషలిస్టునని ఈ వ్యాధులు వున్న రోగులను నమ్మించి వారి వద్ద నుంచి దండిగా డబ్బులు గుంజేవాడు. తన పేరును డాక్టర్ టికె మండల్‌గా చెబుతూ విజిటింగ్ కార్డులు తయారు చేయించుకుని ఆ ప్రాంతంలో పేరున్న వైద్యుడిగా చలామణి అవసాగాడు. కాగా ఇతగాడి గోల్‌మాల్ వ్యవహారాలపై సమాచారం అందుకున్న ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదులు నేతృత్వంలోని పోలీసు బృందం శుక్రవారం నాడు ఇతగాడి క్లీనిక్‌పై దాడులు చేయగా ఇతని బాగోతం రట్టయ్యింది. ఈ సందర్భంగా అతని వద్ద ఏకంగా పైల్స్, ఫిస్టుల్ల, ఫిషర్స్ వ్యాధులకు వాడే ఔషధాలు, ఆయింట్‌మెంట్లను జ ప్తు చేశారు. పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం తుకారాంగేట్ పోలీసులకు అప్పగించారు.



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ డాక్టర్

# 'సుప్రీం'కు చంద్రబాబు

### క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసిన మాజీ సిఎం

### రేపు విచారణ జరిగే అవకాశం

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ అగ్రనేత నారా చంద్రబాబు నాయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఈ కేసులో ఆయన ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై వాద,ప్రతివాదనలను విన్న తరువాత ఆ న్యాయస్దానం చంద్రబాబు పిటిషన్‌ను శుక్రవారం కొట్టివేసింది.హైకోర్టు ఇచ్చిన ఉత_ర్వులను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో చంద్రబాబు తరపు న్యాయవాదుల పిటిషన్ వేసారు.తనపై ఏసీబీ కోర్టు ఇచ్చిన రిమాండ్‌ను క్వాష్ చేయాలని పిటిషన్‌లో చంద్రబాబు కోరారు.సోమవారం అంటే 25వ తేదిన ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి ఎదుట ప్రత్యేకంగా మెన్షన్ చేసి,వెంటనే విచారణ చేపట్టాలని కోరే అవకాశం ఉంది. దర్యాప్తు తుది దశలో ఉన్నందున కేసులో జోక్యం చేసుకోలేమంటూ చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టు తిరస్కరించింది. ప్రస్తుతం చంద్రబాబు రాజమండ్రి కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్నారు.అక్కడే విజయవాడ ఏసీబీ కోర్టు అనుమతి మేరకు చంద్రబాబు సీఐడీ కస్టడీలోకి తీసుకుని ,న్యాయవాదుల సమక్షంలో విచారిస్తుంది.ఆయన విచారణ సందర్భంలో ఏసీబీ కోర్టు ఫోటోలు,వీడియోలు అనుమతించడం లేదు.ఆయనను 10మంది సీఐడీ అధికారులు విచారిస్తున్నారు.ప్రతిగంటకు అయిదు నిమిషాల విరామంతో పాటు,భోజన విరామాన్ని చంద్రబాబుకు అనుమతినిస్తున్నారు.ఈ సందర్భంలోనే చంద్రబాబును ఏసీబీ కోర్టు సిఐడీ కస్టడీ ఇచ్చిన ఆదేశాలను కొట్టివేయాలంటూ చంద్రబాబు న్యాయవాదులు దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్ హైకోర్టు తిరస్కరించినట్లు సమాచారం!



చంద్రబాబునాయుడు (ఫైల్)

## నిష్పాక్షిక ఎన్నికలకు అధికారులు, పోలీసు యంత్రాంగం

# సమష్టి చర్యలు అవసరం

### హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాతంగా జరగడానికి సెక్టోరియల్ అధికారులు, పోలీసు యంత్రాంగం సమిష్టిగా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ సూచించారు. శనివారం బంజారాహిల్స్ ఆదివాసి బంజరాభవన్‌లో సెక్టోరియల్ అధికారులు, పోలీసు సెక్టోరియల్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్ సివి ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రతి 10 నుంచి 12 పోలింగ్ స్టేషన్‌ను ఒక సెక్టోరియల్ అధికారిని, పోలీస్ సెక్టోరియల్ అధికారిని నియమించామన్నారు.

సెక్టోరియల్ అధికారులు పోలీసు స్టేషన్ మ్యాపింగ్, వలనరేబుల్ ఏరియా మ్యాపింగ్ సెప్టెంబరు 30 నాటికి పూర్తి సమాచారం అందించాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ కనెక్టివిటిని పరిశీలించాలన్నారు. ప్రజల సులువుగా ఓట వేసేందుకు పోలింగ్ స్టేషన్ రూప్ మ్యాప్ రూపొందించాలన్నారు. పోలింగ్ స్టేషన్ 200 మీటర్ల లోపు ఎవరిని అనుమతించకూడదన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద మహిళలకు, వృద్దులకు, ఇతరులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సౌకర్యం, విద్యుత్ టాయిలెట్లు, రాంప్, ఎంట్రీ, సమస్యాత్మక, సున్నిత, అతి సున్నితమైన ప్రదేశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు.

నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించిన నేపథ్యంలో అక్కడికి ఓటు వేసేందుకు వస్తారన్నారు. ఈవిఎం, వివి పాట్‌లపైన ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఓటు హక్కుకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న 1950 హెల్ప్‌లైన్ ద్వారా పరిష్కరిస్తామని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన అనంతరం 24గంటలు హెల్ప్‌లైన్ పనిచేస్తుందన్నారు. ఓటరు గుర్తింపు కార్డు ఉన్న పక్షంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం లేదని, ఎలక్ట్రోరోల్‌లో ఉన్న పేరు ఉంటేనే ఓటు హక్కు అవకాశం ఉంటుందని, దీనిపై విస్తృతమైన అవగాహన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు తమ పేర్లను ఎలక్ట్రోరోల్‌లో ముందు ముందస్తుగా సరిచూసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఎన్నికల పరిశీలకులు, కేంద్ర ఎన్నికల ఎన్నికల సంఘం త్వరలో రాష్ట్రానికి వస్తున్నందున పూర్తి సమాచారం ఉంచుకోవాలన్నారు. సెక్టోరియల్ అధికారులు పోలీసు స్టేషన్ వారికి కమ్యునికేషన్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు.

అనంతరం కమిషనర్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్ మాట్లాడుతూ పోలీసు సెక్టోరియల్ అధికారులు వల్నేరబుల్ ఏరియాలపై సమాచారాన్ని ఆయా ఎన్నికల పరిశీలకులకు వివరించాలన్నారు.

ఈసారి పోలింగ్ స్టేషన్‌ల సంఖ్య గతంలో కంటే పెరిగాయన్నారు. ఎన్నికల సందర్భంగా సున్నితమైన ఏరియాలపై పూర్తి సమాచారం సేకరిచంగలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా గత ఎన్నికల్లో పోలీస్ శాఖ సిబ్బంది 93శాతం ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఈ సారి జరగబోయే ఎన్నికల్లో వృద్దుల వద్దకే ఓటు హక్కు అవకాశం కల్పింస్తుందన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు సిపి విక్రమ్‌సింగ్, ఖైతరాబాద్ ఆర్‌ఓ వెంకటేష్, ధోత్రే, ఈవిడిఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, అదనపు కమిషనర్ ఎలక్షన్ శంకరయ్య, జాయింట్ కమిషనర్ మంగతయారు, డిసిపి, ఏసిపి, నియోజకవర్గాల ఆర్‌ఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సెక్టోరియల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి అశోక్‌రెడ్డి, రాజమౌళి జన్మదిన శుభాకాంక్షలు


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 23:** రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గనులు,భూగర్భ జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డికి జన్మదినం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ కె.అశోక్‌రెడ్డి,శాఖ డైరెక్టర్ బి.రాజమౌళిలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేయించి,శాలువాతో సత్కరించి,పూల బొకే అందజేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ నాగయ్య కాంబ్లే,సిఐఈ రాధా కిషన్,జాయింట్ డైరెక్టర్‌లు జగన్,శ్రీనివాస్,ఆర్ఐఈలు రాములు,జయరాంమూర్తి,డిప్యూటీ డైరెక్టర్లు మధుసూదన్, వెంకటేశ్వర్లు, రాజారెడ్డి, హష్మీ, ప్రసాదరావు,డీఈఈలు,ఇతర అధికారులు,సిబ్బంది మంత్రి మహేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రెండేళ్లలో 1,600 కోట్ల నష్టాన్ని తగ్గించాం: ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ఆర్టీసీకి రెండేళ్లలో 1,600 కోట్ల రూపాయల నష్టాన్ని తగ్గించినట్లు ఆ సంస్థ ఎండి సజ్జనర్ తెలిపారు. భవిష్యత్ ప్రశ్నార్థకమైన సంస్థ ఇప్పుడు అద్భుత శక్తిగా ఎదుగుతూ స్వావలంబన దిశగా వెళుతోందని వెల్లడించారు. హైదరాబాద్ నుండి వర్చువల్‌గా ఉద్యోగులతో ఆయన సమావేశమయ్యరు. ఈ సందర్భంగా మాట్లాడూ సంస్థల్లో విప్లవాత్మక మార్పులు, వినూత్న కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువ చేశామని చెప్పారు. ప్రజల్లో ఆర్టీసీ బ్రాండ్ ఇమేజ్ గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో నిబద్ధతతో సిబ్బంది పనిచేయడంతో సత్‌ఫలితాలు వచ్చాయన్నారు. కాగా వచ్చేవన్నీ పండుగల సీజన్ కావడంతో ప్రయాణీకులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రద్దీకి అనుగుణంగా ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేయాలన్నారు. టిఎస్‌ఆర్టీస భద్రతకు మారుపేరని, రోడ్డు ప్రమాదాల విషయంలో తప్పు చేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# మిలాద్‌ఉన్‌నబీపై ముస్లిం మత పెద్దలతో కొత్వాల్ భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ఈ ఏడాది గణేష్ నిమజ్జనం రోజున మిలాద్ వున్ నబీ పండగ రావడం, పోలీసు అధికారుల విజ్ఞప్తి మేరకు దీనిని ముస్లిం మత పెద్దలు వాయిదా వేయడం తెలిసిందే. గణేష్ నిమజ్జనం రోజున మిలాద్ వున్ నబీ సందర్భంగా నగరంలో ముస్లింలు నిర్వహించే ర్యాలీని అక్టోబర్ ఒకటవ తేదీకి వాయిదా పడడం విదితమే. ఈ నేపథ్యంలో ముస్లిం మత పెద్దలలో సిటీ కొత్వాల్ ఆనంద్ శనివారం నాడు పాతబస్తీలోని పురాని హవేలిలో గల కొత్వాల్ కార్యాలయ ంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిలాద్ వున్ నబీ పండగతో పాటు అక్టోబర్ ఒకటవ తేదీకి వాయిదా పడ్డ ర్యాలీకి భద్రత గురించి వారితో ఆయన చర్చించారు. ఈ సమావేశంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు, సిసిఎస్ జాయింట్ పోలీసు కమిషనర్ గజారావు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



మిలాద్ వున్ నబీ పండగపై ముస్లిం మత పెద్దలతో భేటీ అయిన కొత్వాల్ ఆనంద్ ఇతర అధికారులు

# పరీక్షలు కాదు కెసిఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలి

### వ్యవస్థల విధ్వంస ఫలితమే గ్రూప్-1 పరీక్ష రద్దు

### హైకోర్టు తీర్పు కెసిఆర్‌కు చెంపపెట్టు

### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలనలో వ్యవస్థలు విధ్వంసం ఫలితమే గ్రూప్-1(ప్రిలిమినరీ) పరీక్ష వాయిదా పడిందని ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్‌రావుకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగలేఖ రాస్తూ ఆరోపించారు. గ్రూప్ వన్ పరీక్షను కాదు కెసిఆర్ ప్రభుత్వంను రద్దుచేయాలని ఆయన మండిపడ్డారు. గ్రూప్-1(ప్రిలిమినరీ) పరీక్షను మరోసారి నిర్వహించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు కెసిఆర్ ప్రభుత్వంకు చెంపెట్టులాంటిందని ఆయన అభివర్ణిఇంచారు. అన్యాయమైన, దుర్మార్గమైన పాలనకు బలైన విద్యార్థులు నిరుద్యోగుల చేతిలో మీకు శిక్ష తప్పదని రేవంత్ హెచ్చరించారు. తెలంగాణ కోసం జరిగిన ఉద్యమాలలో యువత,విద్యార్థుల పాత్ర కీలకమని అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి వీరికి మీ వల్ల అడుగడుగున పరాభవం ఎదురువతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**టిఎస్‌పిఎస్ పరీక్షలన్ని అనుమానస్పదమే : పొంగులేటి**

తెలంగాణ పబ్లిక్ సర్వీసు నిర్వహించిన పరీక్షలన్నీ అనుమానస్పదంగా వున్నాయని కాంగ్రెస్ నాయకుడు మాజీఎంపి పొంగులేటి అన్నారు.

**టిఎస్‌పిఎస్ అభ్యర్థులకు రూ. లక్ష నష్ఠపరిహారం చెల్లించాలి: ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్**

గ్రూప్ -1 అభ్యర్థులకు ప్రభుత్వం లక్ష రూపాయల నష్ఠపరిహారం చెల్లించాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. గ్రూప్‌వన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. టిఎస్‌పిఎస్ ప్రక్షాళన చేయాలని హైకోర్టు కూడా చెప్పింది కానీ రాష్ట్రప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నది. ఎగ్జామ్‌లో బయోమెట్రటిక్ లేకుండా ఓఎంఆర్ గందరగోళం సృష్టించారని ఆరోపంచారు.


# రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్ వినియోగం మళ్లీ రికార్డు స్థాయికి చేరింది. రాష్ట్రంలో ఈ నెల 20వ తేదీ ఉదయం 9.59 గంటలకు పీక్ లోడ్ డిమాండ్ 15343 మెగావాట్లకు పెరిగింది. గత ఏడాది ఇదే సమయానికి 11144 మెగావాట్లుగా నమోదైంది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి 15 వేల మెగావాట్ల పీక్ లోడ్ రావడం ఇది నాల్గవసారి. మార్చి 30వ తేదీన గరిష్ఠంగా 15497 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను రికార్డు చేసింది. ఇది ఇప్పటి వరకూ నమోదైన పీక్ డిమాండ్‌లో అత్యధికం. అగస్టు నెలలో పొడి వాతావరణం నెలకొనడంతో పాటు, ఈ నెలలో కూడా మెజార్టీ జిల్లాల్లో వర్షాలు కురవకపోవడంతో గరిష్ట డిమాండ్ 15000 మెగావాట్లకు చేరుకుంటుందని విద్యుత్ శాఖ ముందుగా అంచనా వేసింది. విత్తే కాలం ప్రారంభమైనప్పటి నుండి వ్యవసాయ రంగంలో విద్యుత్ డిమాండ్ నాలుగు రెట్లు పెరిగింది.

# నందమూరి కళ్యాణ్‌రామ్ 'డెవిల్' విదేశీ వాయిద్యాలు..

నందమూరి కళ్యాణ్‌రామ్ వైవిధ్యమైన పాత్రలు ఎంచుకుంటూ తనకుంటూ ప్రత్యేక శైలి, గుర్తింపు పొందారు. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం డెవిల్.. రీసెంట్‌గా ఈ మూవీ నుంచి ఫస్ట్‌సింగిల్‌ను రిలీజ్ చేశారు. మంచి స్పందన వచ్చింది. 1940లోని మదరాసి ప్రెసిడెన్సీ నేపథ్యంలో సాగుతుంది.. స్వాతంత్ర్యం రాక ముందు ఉన్న బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కిస్తునాననరు. సన్నివేశాలు, పాటలను కూడ అలాగే చిత్రీకరించారు.. కాస్ట్యూమ్స్, బ్యాగ్రౌండ్ ఇలా అన్ని విషయాల్లో మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారు. నాటి కాలాన్ని నాటి సంగీతాన్ని తెరపై చూపించే





క్రమంలో దర్శక,నిర్మాత అభిషేక్ నామా దక్షిణ భారత దేశపు సహజమైన లొకేషన్లను ఎంచుకునాననరు. కారైకుడిలోని ప్యాలెస్‌లో ఈపాటను చిత్రీకరించారు. నాటి కాలంలోకి తీసుకెళ్లేందుకు సంగీతం కూడ ఎంతోఉపయోగపడింది.. సంగీతం విషయంలోఇలాంటి వింటేజ్ సాంగ్ క్రియేట్ చేశారు. ఈ పాటలో రకరకాల వాయిద్యాలను వాడారు.. దక్షిణాఫ్రికా నుంచి జెంబో, బొంగో, డిజెంటోలు,. మలేసియా నుంచి డఫ్‌డ్రమ్స్, చైనా నుంచి మౌత్ ఆర్గాన్, దుబాయ్ నుంచి ఓషియన్ ఫర్‌క్యూషన్, సింగపూర్ నుంచి సైబర్ కాంగో డ్రమ్స్, వెస్ట్ ఆఫ్రికా నుంచి హవర్ గ్లాస్ ను ఈ పాటలో ఉపయోగించారు. అభిషేక్ పిక్చర్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.

# 'ఆకాశం దాటి వస్తావా' ..మ్యూజికల్ మెలోడీ


'బలగం' వంటి సినిమాతోసరికొత్త హిస్టరీని క్రియేట్ చేసిన నిర్మాణ సంస్థ దిల్ రాజు ప్రొడక్షన్స్.. ఇపుడు మరోచిత్రం 'ఆకాశం దాటి వస్తావా'.. ప్రముఖ కొరియోగ్రాఫర్ యష్ ఈచిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. కామ్రేడ్ ఇన్ అమెరికా ఫేం, మలయాళ నటి కార్తీక మురళీధరన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంతో శశికుమార్ ముతు లూరి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. మ్యూజికల్ డాన్స్ బేస్డ్ లవ్‌స్టోరీగా రూపొం దుతోంది.. రీసెంట్‌గా విడుదలైన



ఈసినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ ఈచిత్రం నుంచి ఉన్నానో..లేనో... అనే బ్యూటి ఫుల్ మెలోడీ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ పాట అందరినీ ఆకట్టుకుంటోంది.. సంగీత దర్శకుడు కార్తీక్ తన అద్భుత మైన గాత్రంతో పాటకు జీవం పోశారు. మనసుని ఆహ్లాదంగా తాకే చిరుగాలిలా ఉంది.. హీరోయిన్‌నుచూసిన హీరో తొలిచూపులోనే ప్రేమిస్తాడు.. పార్టీలో ఆమెను తనని తాను పరిచయం చేసుకుంటాడు. శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షితా రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ ...

సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ పుస్తకం ఆధారంగా.. అర్నాబ్‌రే ద్వారా రచించబడిన 1960 నాటి సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ అక్టోబర్13 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రసారం కానుంది.. ఇటీవలే ట్రైలర్‌ను విడుదల చేశారు.. మంచి ఆదరణ పొందింది. రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ రూపొందించగా, మిలన్ లుత్రియా దర్శకత్వం వహిం చారు.. అలాగే సుపర్న్ వర్మ సహ దర్శకుడిగా,సహ రచయితగా పనిచేశారు.. 1960 నాటి భారతదేశం యొక్క మనో జ్ఞతను మళ్లీ ప్రతిభింబిచేలా



తెరపై దృశ్యమాన దృశ్యాన్ని సృష్టిస్తూ మిలన్ లుత్రియా ఓటిటి దర్శకుడిగా ఈ అద్భుత మైన లైఫ్ మాస్ ఎంటర్‌టై నర్, సుల్తాన్ ఆఫ్ ఢిల్లీతో అరంగేట్రం చేస్తునాననరు. ఈసిరీస్‌లో తాహిర్ రాజ్‌బాసిన్, అంజుమ్ శర్మ, ప్రముఖ నటుడు పాఠక్‌తో పాటు విశాంత్ దహియా, అనుప్రియ గోయెంకా, మౌనిరాయ్, హర్లీన్ సేథీ, మెహ్రీన్ ఫిర్జాదాలు తమ అద్భుతమైన నటనను అందించారు.. దర్శకుడు మాట్లాడుతూ, నా మొదటి వెబ్‌సిరీస్, సెక్సీ 60ల్లో సెట్ చేయబడిందని, ఇది గ్లామర్, యాక్షన్ సంగీతం, వినోదం వంటి అంశాలతో నిండిన టైమ్‌లెస్ , పేసీ విధానాన్ని కల్గిఉందన్నారు. నా కథల ద్వారా ప్రేక్షకులకు వినోదభరితమైన అనుభూతిని అందించటానికి నేను ఎపుడూ ప్రయత్నిస్తానని తెలిపారు.




# 'గీతాంజలి మళ్లీ వచ్చింది'

టాలీవుడ్ హిస్టరీలో హీరోయిన్ అంజలి నటించిన గీతాంజలి సినిమాను అంత తేలిగ్గా ఎవరూ మర్చిపోలేరు. అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుంది.. గీతాంజలి సినిమాకు సీక్వెల్ సిద్ధమైంది.. ప్రతీకార జ్వాలతోమళ్లీ వచ్చేస్తోంది గీతాంజలి.. అంటూ గీతాంజలి సీక్వెల్ గురించి మేకర్స్ ప్రకటించారు.. గీతాంజలి మళ్లీ వచ్చింది ..అనేపేరుతోసినిమాను తెరకెక్కిస్తున్నారు.. వెన్నులోవణుకు తెప్పించే స్పైన్ చిల్లింగ్ ప్రాజెక్టు అంటూ థ్రిల్లింగ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేశారు..



గీతాంజలి మళ్లీ వచ్చింది.. సినిమా షూటింగ్ ఇవాల్టి నుంచి మొదలైంది.. కోన వెంకట్ సగౌరవంగా సమర్పిస్తునాననరు.. ఎంవీవీ సినిమా , కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి. అచ్చ తెలుగు అమ్మాయి అయిన ప్యాన్‌ఇండియా రేంజ్‌లోమెప్పిస్తున్న అంజలి నటిస్తున్న 50వ చిత్రమిది.. ఎంవివి సత్యనారాయణ;, జీవి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో అంజలి, శ్రీనివాసరెడ్డి, సత్యం రాజేష్, సత్య, షకలక శంకర్, ఆలీ, బ్రహ్మాజీ, రవిశంకర్ , రాహుల్ మాధవ్ నటిస్తున్నారు.

# నవీన్‌చంద్ర, స్వాతిరెడ్డి 'మంత్ ఆఫ్ మధు'

మరో రెండు వారాల్లో సినిమా విడుదలకు సిద్ధమవుతున్నందున 'మంత్ ఆఫ్ మధు' మేకర్స్ ప్రమోషన్స్ జోరు పెంచారు.. నవీన్ చంద్ర, స్వాతిరెడ్డి , శ్రియ నవిలే ప్రధాన పాత్రల్లో



శ్రీకాంత్ నాగోతి ఈచిత్రానికి దర్శకత్వం వహించారు.. గతంలో భానుమతి రామకృష్ణ చిత్రాన్ని నిర్మించిన యశ్వంత్ ములుకుట్ల ఈచిత్రానిన హ్యాండ్ పిక్డ్ సోస్టరీస్‌తో పాటు కృషివ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి సహనిర్మాతగా సుమంత్ దామ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రఘువర్మ పేరూరి వ్యవహరిస్తునాననరు. మ్యూజికల్ ప్రమోషన్స్ లో భాగంగా మేకర్స్ ఓ నా మధు.,.పాటను విడుదల చేశారు. ప్రేమలోని అందమైన అనుభూతిని ప్రతిభింబించేలా ప్లజెంట్ మెలోడీగా తీర్చిదిద్దారు.. దర్శకుడు స్వయంగా సాహిత్యం అందించారు. ఈచిత్రం అక్టోబర్6న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# పతంగుల పోటీ నేపథ్యంలో

విభిన్నమైన కథతోరాబోతున్న చిత్రం 'పతంగ్'.. ప్రీతి పగడాల, ప్రణవ్ కౌశిక్‌జంటగా నటిస్తున్నారు.. పతంగుల పోటీ నేపథ్యలో రాబోతోంది.. క్షాఫీ స్టూడియోస్ అండ్ రిషాన్ సినిమాస్ పతాకాలపై నిర్మాణం జరుపుకుంటోంది. ఈచిత్రానికి నాని బండ్రెడ్డి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. విజయ్ శేఖర్ అన్నే, సురేష్ కొత్తింటి, హరికా సంపత్ నిర్మాతలు.. ప్రణీత్



పత్తిపాటి దర్శకుడు.. ఇది చిత్రీకరణ దశలోఉంది..ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడారు.. విభిన్నమైన నేపథ్యంలో చిత్రం ఉంటుందన్నారు. స్పోర్ట్స్,కామెడీ ప్రధానంగా ఉంటాయన్నారు. సికింద్రాబాద్ బస్తీ బ్యాక్‌డ్రాప్‌లో ఉండే నేటివిటినీ చూపిస్తున్నామని తెలిపారు. కామెడీ కూడ అలరించేలా ఉంటుందన్నారు. ప్రణవ్ కౌశిక్‌తోపాటు వంశీ పూజిత్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈచిత్రంలో కొత్తవారు నటిస్తున్నారని తెలిపారు. త్వరలోనే చివరి షెడ్యూల్ స్టార్ట్ అవుతుందని తెలిపారు.

# 'మిషన్ సి 1000' ఫస్ట్‌లుక్

ఎస్ వి క్రియేషన్స్ పతాకంపై తేజేశ్వర్ హీరోగా నటిస్తూ దర్శ కత్వం వహించిన చిత్రం 'మిషన్ సి1000'. ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ నిర్మాత అభిషేక్ అగర్వాల్ ఆవిష్కరించారు. తెలుగు, హిందీ భాషల్లో నిర్మించారు. సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. శ్రీధర్ ఆత్రేయ సంగీతం అందిస్తున్నారు. మొత్తం మూడు పాటలుంటాయి.. హిందు వుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడిపై చిత్రీకరించిన పాట . ఈసినిమాలో హైలెట్‌గా నిలుస్తుందని నటుడు, దర్శకుడు తేజేశ్వర్ ఆశాభావం వ్యక్తం చేశారు.. బెంగళూరుకు చెందిన ప్రగ్య నయన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. రాముడిపై చిత్రీకరించిన పాటను త్వరలోనే విడదల చేస్తామని నిర్మాత విరాట్ అండ్ సుహాసిని తెలిపారు. త్వరలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.



# 'యానిమల్'లో గీతాంజలిగా రష్మిక మందన్న

అర్జున్‌రెడ్డి మూవీతో తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగించి, తర్వాత కబీర్‌సింగ్ రీమేక్‌తోహిందీ ప్రేక్షకులను అలరించిన దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా.. దేశవ్యాప్తంగా సినీ ప్రియుల కోసం గతంలో ఎన్నడూ లేనివిధంగా ఓ యాక్షన్ చిత్రాన్ని సిద్ధం చేస్తునాననరు.. రణబీర్ కపూర్ నటిస్తున్న పాన్‌ఇం డియా చిత్రం యానిమల్.. డిసెం బర్1న విడుదల కానుంది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతు న్నాయి.. సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా సాగుతు న్నాయి.. ఈచిత్రంలో రణబీర్‌కు జోడీగా నేషనల్ క్రష్ రష్మిక మందన్న క్యారెక్టర్ పోస్టర్‌ను విడుదలచేశారు..



రష్మికను గీతాం జలిగా పరిచయం చేసిన ఫస్ట్‌లుక్ ఆకట్టుకుంటోంది.. చీరకట్టులో అందమైన చిరునవ్వుతో రష్మిక మెరిసింది..దర్శకుడు తన మార్క్‌తో ఈచిత్రాన్ని రూపొందించినట్టు తెలుస్తోంది.. ఈచిత్రం టీజర్ సెప్టెంబర్ 28న విడుదల కానుంది.. ఈ గ్రాండ్ వెంచర్ వెనుక ప్రముఖ నిర్మాత భూషణ్‌కుమార్ ఉన్నారు.. అనిల్‌కపూర్, బాబీ డియోల్, త్రిప్తి డిమ్రీ వంటి భారీతారాగణం ఇందులోనటించింది.. ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.

# 'జోరుగా హుషారుగా' నుంచి యువరాణి లిరికల్ వీడియో

'బేబీ' చిత్రంతోహీరోగా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న చిత్రం జోరుగా హుషారుగా.. పూజిత పొన్నాడ హీరోయిన్.. అను ప్రసాద్ దర్శకఉడు. శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్‌ఎల్‌పి పతాకంపై నిరీష్ తిరువీదుల నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రం నుంచి శనివారం ఓ లవ్ మెలోడీ లిరికల్ వీడియోను హీరో శ్రీవిష్ణు విడుదల చేశారు..ఓ కలలా.. నువ్వలా.. యువరాణి..



అంటూ కొనసాగే ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రాశారు. సాంగ్ చాలా బాగుంది.. విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ, కొత్తదనంతో కూడిన కథతో లవ్ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడుతెరకెక్కిస్తున్నారు. తప్పకుండా తనకెరీర్‌లోమంచి చిత్రం అవుతుందనారు. కార్యక్రమంలోప్రముఖ నిర్మాత బెక్కెం వేణుగోపాల్, దర్శకుడు అను ప్రసాద్, కెమెరామెన్ మహిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాక్‌లో భారత్ తొలి అధికారిణి !



విదేశాల్లో భారత రాయబార కార్యాలయాలు.. వాటిల్లో మన అధికారులు విధులు నిర్వర్తించడం తెలిసిందే! ఇతర దేశాలు ఒకెత్తు. దాయాది దేశమైన పాకిస్థాన్‌లో చేయడం మరొకెత్తు. ఆ అవకాశాన్నే అందుకున్నారు గీతికా శ్రీవాస్తవ. అలా నియమితు రాలైన తొలి భారత మహిళగానూ నిలిచారామె.

గీతికా శ్రీవాస్తవది ఉత్తర్‌ప్రదేశ్. 2005 బ్యాచ్.. ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) ఆఫీసర్ దౌత్యరంగంలో దశాబ్దాల అనుభవం తనది. చైనాలోని భారత ఎంబసీలో సెక్రటరీగా చేశారు. కోల్‌కతాలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారిగా, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని ఐఒఆర్ విభాగంలో డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. ప్రస్తుతం విదేశాంగశాఖలోని ఇండో-పసిఫిక్ డివిజన్ జాయింట్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. జమ్మూకశ్మీర్ ప్రత్యేక హోదా రద్దు అనంతరం భారత్-పాక్‌ల మధ్య సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి. భారత్ నిర్ణయానికి పాకిస్థాన్ తీవ్ర నిరసన తెలిపింది. సరిహద్దు ప్రాంతాల్లో సమస్యలనూ సృష్టించింది. ఈ పరిణామాలతో అప్పటి భారత హైకమిషనర్ భారత్‌కు తిరిగొచ్చేచారు. దీంతో 2019 నుంచి రెండు దేశాల్లోనూ పూర్తిస్థాయి హైకమిషనర్లు లేరు. డిప్యూటీ హైకమిషనర్లే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌లోని రాయబార కార్యాలయంలో డిప్యూటీ హై కమిషనర్‌గా గీతికను నియమించింది.

స్వాతంత్ర్యం తర్వాత ఈ బాధ్యతలను 22 మంది నిర్వర్తించగా.. అందరూ మగవారే ఇన్‌ఛార్జ్ బాధ్యతలు చేపట్టిన తొలి భారత మహిళగా నిలిచారు గీతిక. భారత్ గతంలోనూ కొందరు మహిళలను పాకిస్థాన్‌కు దౌత్యవేత్తలుగా పంపినా.. అవన్నీ చిన్న హోదాలే. ఊహించని సవాళ్లే అందుకు కారణం. ముఖ్యంగా కొన్నేళ్ల క్రితం పాకిస్థాన్ 'నాన్ ఫ్యామిలీ పోస్టింగ్ (కుటుంబం లేకుండా అధికారి మాత్రమే విధులు నిర్వహించాలి) విధానాన్ని ప్రవేశపెట్టింది. కుటుంబాన్ని వదిలి ఏళ్లపాటు ఉండటం సాధ్యం కాక మహిళలెవరినీ నియమించలేదు. భారత్, పాక్ చరిత్రలో దౌత్యంలో మహిళలు ప్రధాన పాత్ర పోషించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయిలో నెలకొన్న తరుణంలో గీతిక పాకిస్థాన్‌లో నియమితులవడం ఒకరకంగా సాహసమే. ఈమె నియామకంతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు మెరుగవుతాయన్న ఆశా నెలకొంటోంది. ❑

# ముగ్గులు వేయడమే అభిరుచిగా..

తెలుగిళ్లలో పండగ అంటే.. వాకిళ్లు రంగవల్లులతో ముస్తాబవ్వాల్సిందే! మన సంస్కృతికి ప్రతిరూపం లాంటి ఆ ముగ్గులు వేయడాన్నే అభిరుచిగా మలుచుకున్నారురంగవల్లి ఆర్ట్స్ ఫండేషన్ సభ్యులు. ఈ బృందాన్ని ముందుండి నడిపిస్తున్నారు లక్ష్మీదేవి. ఆ విశేషాలేంటో తెలుసుకుందాం..

వాకిట్లో చిన్న ముగ్గు వేస్తేనే మురిసిపోతాం కదా! మేం ఆలయాల్లో వేసే పెద్ద పెద్ద ముగ్గులు చూసి చాలామంది అలాగే ముచ్చటపడిపోతుంటారు. నాకీ ఆలోచన రావడానికి కారణం నా బాల్యమే. ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పం నా పుట్టినిల్లు. అమ్మ గృహిణి. నాన్న ప్రభుత్వోద్యోగి. బీకాం చదివా. నా చిన్నతనంలో అమ్మ ఆరుబయట ముగ్గులు వేస్తుంటే ఆసక్తిగా గమనించే దాన్ని. నేను కూడా నేర్చుకుని అచ్చంగా అమ్మలా వేసేదాన్ని. మొత్తం మీద ముగ్గులంటే ప్రాణంగా బతికా. పెళ్లయ్యాక బెంగళూరు వచ్చేశా. మావారు షిప్పింగ్ (ప్రైవేట్) సంస్థలో ఉద్యోగి, మాకో అబ్బాయి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, 20 ఏళ్ల కిందట. గూగుల్‌లో రకరకాల ముగ్గుల కోసం వెతికేదాన్ని. అప్పుడే నాకు వివిధ రకాల ముగ్గులున్న సైట్ కనిపించింది. దాన్ని అమెరికాలో ఉన్న లత అనే ఆవిడ రూపొందించారు. ఆమె స్ఫూర్తితో నేను కూడా అప్లోడ్ చేశాను. అప్పట్లో ఈ పని కాస్త కష్టంగా ఉండేది. కాగితం మీద ముగ్గువేసి, దాన్ని స్కాన్ చేసి పోస్ట్ చేయాలి. నా ముగ్గులు బాగున్నాయని చాలామంది కామెంట్లు పెట్టారు. ఫేస్‌బుక్ వచ్చాక ఈ పని కాస్త తేలికయ్యింది. కొత్త కొత్త ముగ్గులు పోస్ట్ చేసేదాన్ని. అవి చూసి చాలామంది మాకు నేర్పించమనేవారు. అప్పుడే నాలో ఆలోచన తట్టింది. ఇలా ముగ్గులు వేసే వారందరినీ కలుపుకొని వాట్సప్‌లో ఒక గ్రూపు క్రియేట్ చేస్తే ఎలా ఉంటుందని. చాలామంది ఆసక్తి చూపించారు. ఇప్పుడు మా సంఖ్య 500కి చేరుకుంది. మొదటిసారి 2019లో చెన్నైలోని మురుగన్ దేవాలయ ఆవరణలో పెయింట్లతో రంగవల్లులు వేసే అవకాశం వచ్చింది. చాలా సంతోషం వేసింది. ఆ ఆత్మవిశ్వాసంతో 2021లో రంగవల్లి ఆర్ట్స్ ఫౌండేషన్ స్థాపించా.



**పెద్ద దేవాలయాల్లో....** మేం వేస్తున్న ముగ్గులని సామాజిక మాధ్యమాల్లో ఉంచేవాళ్లం. అవి చూసి దేశం నలుమూలల నుంచీ దేవాలయాల్లో ముగ్గులు వేయడానికి రమ్మని మాకు ఆహ్వానాలు అందాయి. దీంతో మేము గ్రూపులుగా విడిపోయి ఆయా ప్రాంతాలకు వెళ్లి ముగ్గులు వేస్తున్నాం. ఎపిలోని మంత్రాలయం, కర్ణాటకలోని శృంగేరి శారదా పీఠంలో 70 రకాల రంగవల్లులు వేశాం. కారైకురిచ్చిలోని ప్రసిద్ధ కులశేఖరనాథర్ ఆలయంలో 50కి పైగా ముగ్గులు తీర్చిదిద్దాం. మాకు ముగ్గులు వేసే ప్రాంతంలో ఉండేందుకు బస, భోజన సౌకర్యం మాత్రమే కల్పిస్తారు. ప్రయాణపు ఖర్చులు మేమే పెట్టుకుంటాం. రంగులు మాత్రం దేవాలయ నిర్వాహకులే తెచ్చిస్తారు. ఇప్పటివరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లో రంగవల్లులు వేశాము. ఇదంతా శ్రమ కదా అంటారా? నిజమే నడుము నొప్పి, చేతులు గుంజడం లాంటివి ఉంటాయి. ఇష్టమైన పనికాబట్టి కష్టం అనిపించదు. బెంగళూరులోని పలు ప్రైవేట్ పాటశాలల్లో ఈ ముగ్గులు నేర్పించే తరగతులు కూడా ఇప్పుడిప్పుడే తీసుకుంటున్నాం. ఈ మధ్యే 800మంది విద్యార్థులతో ఒక వర్క్‌షాప్ నిర్వహించాం. మా బృందంలో గృహిణిలు, ఉద్యోగస్తులు, అన్నట్టు మగవాళ్లు కూడా ఉన్నారు. ఎప్పటికైనా గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించాలన్నదే మా లక్ష్యం. ❑



# సమయాన్ని వృథా చేస్తోంటే..

**కొందరికి పెద్ద వ్యాపారవేత్తలుగా నిలవాలని ఆసక్తి. కానీ స్నేహితులతో కలిసి సమయాన్ని వృథా చేస్తారు. తమ ఆశయాలను మాత్రం మాటల్లో చేబుతూనే ఉంటారు. బలమైన లక్ష్యమంటూ ఉంటే, దానికి తగినట్లుగా ముందు నుంచే ప్రణాళికాబద్ధంగా అడుగులేయాలంటున్నారు కెరియర్ నిపుణులు.**

డిగ్రీలోకి అడుగుపెట్టక ముందే భవిష్యత్తులో ఏ లక్ష్యంవైపు నడవాలో ముందే ఆలోచించుకొని పాటించాల్సిన ప్రణాళికలపై అవగాహన పెంచుకోవాలి. అడుగుపెట్టనున్న రంగంపై అధ్యయనం చేయాలి. యుక్త వయసులో సమయాన్ని వృథా చేయకుండా ఉంటేనే ఇదంతా వీలవుతుంది. లక్ష్యం ఒక్కటే ఉంటే సరిపోదు. ప్రతి కణాన్నీ సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటికే లోక్ష్యాన్ని చేరుకున్నవారి గురించి తెలుసుకోగలిగవతే మరింత ప్రోత్సాహకరంగా ఉంటుంది. తమ ఇబ్బందులను వారెలా దాటగలిగారో తెలుసుకోవచ్చు. వారు చెప్పేవన్నీ సలహా లేదా సూచనలుగా మాత్రమే ఉపయోగపడతాయి. భవిష్యత్తులో ఏం సాధించాలనుకుంటున్నామో ఎవరికి వారే సొంతంగా ఆలోచించుకోవాలి. అప్పుడే దాన్ని చేరుకోవాలన్నతపన మనసులో మొదలవుతుంది.



**అర్హత..** వ్యాపారమే లక్ష్యమైతే.. దానికి కావాల్సిన విద్యార్హతలతోపాటు తగిన నైపుణ్యాలను పొదడం మొదటి మెట్టు. ఈ అర్హతలతోపాటు జీవన నైపుణ్యాలు, సామర్థ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం వంటివన్నీ అందుకోవాలి. చదువు పూర్తయిన వెంటనే అర్హత వచ్చింది కదా అనుకొంటూ.. వ్యాపారవేత్తగా కెరియర్ ప్రారంభించకూడదు. ఆయా రంగాల్లో శిక్షణ లేదా అనుభవాన్ని పొందడానికి కృషి చేయాలి. ఈ ఉద్యోగ అనుభవంతో భవిష్యత్తు లో మంచి వ్యాపారవేత్తగా నిలవడానికి పాఠాలెన్నింటినో నేర్చుకోవచ్చు. కష్టపడి పనిచేసే తత్వాన్ని అలవరుచుకోవాలి. అలాగే వ్యాపారవేత్తగా నిలిచి మరికొందరికి ఉపాధి కల్పించానలుకొంటే, దానికి కావాల్సిన నాయకత్వ లక్షణాలు, నిర్వహణ సామర్థ్యం వంటివి పెంచుకోవాలి. లాభనష్టాలే కాకుండా మార్కెట్ పరిస్థితి, వినియోగ దారుడి అవసరంవంటి వాటిపై ముందుగానే తెచ్చుకొనే అవగాహన భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. అప్పుడే వ్యాపారవేత్తగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు. ❑

## చెలి చిట్కా



గోధుమపిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగిపాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# పావ్ భాజీ రుచులు

పావ్‌అంటే బన్ను, భాజీ అంటే కూరగాయలు. వీటితో తయారయ్యే పావ్‌భాజీ.. మనందరికీ మహా ఇష్టం. చిన్న చిన్నగా చినుకులు పడుతుంటే.. వేడి వేడిగా పావ్‌ఖాజీ తింటుంటే.. ఆహా.. ఎంత బాగుంటుందో.. వీధుల్లో దొరికే పావ్‌భాజీ రకాలు ఇంట్లోనే చేసుకుందామా!

## ముంబై పావ్‌భాజీ..



**కావాలసినవి :** బన్నులు', వెల్లుల్లిముక్కలు-2 చెంచాలు, ఉల్లి, క్యారెట్, టొమాటో, క్యాబేజ్, పచ్చిబఠాణీలు-ఒక కప్పు చొప్పున, క్యాప్సికం-అర కప్పు, కట్ చేసిన క్యాలీఫ్లవర్-2 కప్పులు, బంగాళ దుపంలు-4, పావ్‌భాజీ మసాలా-3 చెంచాలు, అల్లం మిర్చి ముద్ద-చెంచా, నిమ్మరసం-చెంచా, వెన్న-2 చెంచాలు. కొత్తిమీర తరుగు-పావు కప్పు, ఉప్పు-తగినంత, నూనె-అరకప్పు.



**తయారీ :** ముందుగా బన్నులను నేతిలో వేయించి పెట్టుకోవాలి. కడాయిలో నూనె కాగాక వెల్లుల్లి, అల్లం మిర్చి ముద్ద వేసి కొన్ని క్షణాలు వేయించాలి. తర్వాత ఉల్లి, టొమాటో, క్యారెట్ ముక్కలు, క్యాలీఫ్లవర్, క్యాబేజ్ పచ్చిబఠాణీలు, బంగాళదుపం ముక్కలు వేయించాలి. చివర్లో పావ్‌భాజీ మసాలా, ఉప్పు, నిమ్మరసం వేసి కలియబెట్టి దించేయాలి. ఉల్లి, మిర్చి ముక్కలు, కొత్తమీర తరుగుతో గార్నిష్ చేస్తే సరి ఘుమఘుమలాడే పావ్‌భాజీ సిద్ధం. ఎక్కువ మంది ఇష్టంటా తినే ముంబై రకం ఇది.

## జైన్ పావ్ భాజీ..



**కావలసినవి :** కాశ్మీరీ మిర్చి-12, నూనె-టేబుల్ స్పూన్, వెన్న-మూడు చెంచాలు, జీలకర్ర-చెంచా, క్యాప్సికం ముక్కలు-అర కప్పు, టొమాటో ముక్కలు-రెండు కప్పులు, కారం-2 ,చెంచాలు, పావ్‌భాజీ మసాలా-ఒకటిన్నర చెంచా, ఉప్పు తగినంత, సన్నగా తుంచిన క్యాలీఫ్లవర్, పచ్చి బఠాణీలు-ఒక కప్పుచొప్పున, కొత్తిమీర తరుగు-అరకప్పు, బన్నులు-8, వేయించిన అప్పడాలు-8, నిమ్మరసం- చెంచా.

**తయారీ :** కాశ్మీరీ మిర్చిని కొద్ది నీళ్లతో గ్రైండ్ చేసుకోవాలి. కడాయిలో నూనె, కొద్దిగా వెన్న వేసి వేడయ్యాక జీలకర్రను వేయించాలి. అందులో మిర్చి పేస్టు, క్యాప్సికం, టొమాటో ముక్కలు, అర కప్పు నీళ్లు, కారం, పావ్‌భాజీ మసాలా, ఉప్పు వేసి 5 నిమిషాలు ఉడికించాలి. తర్వాత క్యాలీఫ్లవర్, ఉడికించిన బఠాణీల గుజ్జు, కొత్తిమీర తరుగు వేసి మరో 5 నిమిషాలు ఉడికించాలి. మధ్య మధ్యలో కలియతిప్పుతూ, మెదుపుతూ ఉండాలి కడాయిలో రెండు చెంచాల వెన్న పావు చెంచా పావ్‌భాజీ మసాలా వేసిరెండు వైపులా వేయించుకోవాలి. ఉల్లి, టొమాటో స్లయిసులు, నిమ్మ చెక్క, పాపడ్‌లతో ఈ జైన్ పావ్ భాజీ సూపర్‌గా ఉంటుంది.

## చీజ్ పావ్‌భాజీ..



**కాలసినవి :** నూనె-3 చెంచాలు, బంగాళదుంపలు-3, టొమాటోలు- 5, కారెట్-1, బీన్స్-6, ఉల్లిపాయలు-2, పచ్చిమిర్చి-3, క్యాప్సికం-2, కాశ్మీరీ చిల్లీ పౌడర్-2 చెంచాలు, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్- చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, పసుపు-అరచెంచా, ధనియాల పొడి, గరం మసాలా-రెండు చెంచాల చొప్పున, పావ్‌భాజీ మసాలా, బన్‌లు-8, చీజ్-కప్పు, నెయ్యి-2, చెంచాలు, కొత్తిమీర తరుగు-అర కప్పు.

**తయారీ :** బంగాళదుంపలు, టొమాటోలు, క్యారెట్, బీన్స్‌లను కడిగి ముక్కలు కోసం ఉడికించాలి. చల్లారాక మెత్తగా మెదపాలి. కడాయిలో నూనె వేడయ్యాక ఉల్లి, పచ్చిమిర్చి, క్యాప్సికం వేసి వేయించాలి. ఉడికించిన కూరగాయల మిశ్రమం, ఉప్పు, పసుపు, కారం జీలకర్రపొడి, ఆమ్‌చూర్, ధనియాల పొడి,గరం మసాలా, పావ్‌భాజీ మసాలా, కొన్ని నీళ్ల వేసి కలియతిపిప మగ్గనివ్వాలి. కొత్తిమీర చీజ్ తరుగు వేసి దించేయాలి. పావ్‌ను నేతిలో వేయించాలి. వేడివేడిగా ప్లేటులో వడ్డించుకుని తినడమే తరువాయి.

## పనీర్ పావ్‌భాజీ ..

**కావలసినవి :** బన్నులు-8, బంగాళదుంపలు-3, టొమాటోలు-4, ఉల్లిపాయలు-2, పనీర్-కప్పు, ఉప్పు-కొద్దిగా, అల్ల వెల్లుల్లి ముద్ద- చెంచా, కారం-చెంచా, పసుపు-అరచెంచా, నెయ్యి, కస్తూరి మెంతి, పావ్‌భాజీ మసాలా-2 చెంచాల చొప్పున, కొత్తిమీర తరుగు-అర కప్పు, నిమ్మరసం-చెంచా.

**తయారీ :** అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో కొద్ది నెయ్యివేసి అదులో టొమాటో ముక్కలు పచ్చి బఠాణీలు, క్యాప్సికం, ఉడికించి చిదిమిన బంగాళదుంప, అల్లం వెల్లుల్లి ముద్ద, ఉప్పు వేసి రెండు నిమిషాలు వేయించాలి. అర కప్పు నీళ్ల పోసి మూత పెట్టాలి. మగ్గిన తర్వాత మెత్తగా మెదపాలి. కారం, పసుపు, పావ్‌భాజీ మసాలా,కస్తూరి మెంతి వేసి కలియతిప్పాలి. చివర్లో పనీర్, నెయ్యి, ఉల్లి,కొత్తిమీర తరుగు, నిమ్మరసం వేసి ఒక నిమిషం ఉంచి దించేయాలి. అంతే నేతిలో వేయించిన బన్నుతో భాజీ అమోఘంగా ఉంటుంది.

## గ్రీన్ పావ్‌భాజీ

**కావలసినవి :** బన్నులు-6, క్యాలీఫ్లవర్,క్యాప్సికం, బూడిద గుమ్మడి ముక్కలు, సొరకాయ ముక్కలు, బచ్చలి కూర, కొత్తిమీర, ఉల్లికాడల తరుగు, పచ్చి బఠాణీలు-అన్నీ ఒక కప్పు చొప్పున, వెల్లుల్లి ముక్కలు-2 చెంచాలు, బంగాళ దుంపలు-3, పచ్చిమిర్చి ముద్ద-చెంచా, ఉప్పు, పసుపు-చెంచా చొప్పున, వెన్న, నూనె-పావు కప్పు చొప్పున, పావ్‌భాజీ మసాలా-3 చెంచాలు, ఉల్లి ముక్కలు-కొద్దిగా, నిమ్మకాయ-ఒకటి.



**తయారీ :** బన్నులను నేతిలో వేయించాలి. బూడిద గుమ్మడి, సొరకాయ, బంగాళదుంపల ముక్కలు, పిచ్చి బఠాణీలను కుక్కర్లో ఉడికించుకోవాలి. బచ్చలి, ఉల్లికాడల ముక్కలను రెండు నిమిషాలు ఒక పాత్రలో ఉడికించి చల్లారాక గ్రైండ్ చేయాలి. వెల్లుల్లి, మిర్చి ముద్దను నేతిలో వేయించాలి. అందులో సన్నగా తుంచిన క్యాలీఫ్లవర్. క్యాప్సికం ముక్కలు వేసి అడుగంటకుండా కలియతిప్పుతూ మగ్గనివ్వాలి. ఇందులో కుక్కర్లో ఉడికించిన ముక్కలు, కొన్ని నీళ్లు, ఉప్పు, పసుపు వేయాలి. దగ్గర పడ్డాక బచ్చలి పేస్టు, పావ్‌భాజీ మసాలా వేసి నిమిషం పాటు సన్న సెగ మీద ఉంచిదించేస్తే సరిపోతుంది. ఉల్లి, నిమ్మ రసాలతో వహ్వా అనిపిస్తుంది. ❑

# పెరుగుతున్న అసత్య బోధకులు



'కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణవలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పు చున్నాడు. ఆ అబద్ధికులు, వాతవేయబడిన మనస్సాక్షిగలవారై, వివాహము నిషేధించుచు..' (1 తిమోతి 4:1-3). రెండువేల ఇరవై సంవత్సరాల క్రితమే అపొస్తలుడైన పౌలు అబద్ధబోధకుల గురించి, దయ్యముల బోధగురించి హెచ్చరించాడు. ఈ ఆధునిక కాలంలో ఇలాంటి బోధలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇందులో ఒకటి వివాహాన్ని నిషేధించడం. కొంతమంది యువతీయువకులు 'సహజీవనం' పేరుతో పెళ్లి చేసుకోకుండానే కలసి జీవిస్తున్నారు. తర్వాత ఇష్టమైతే వివాహం చేసుకోవడం లేదంటే ఆ సహజీవనానికి బ్రేకప్ చెప్పుకునే విదేశీసంస్కృతి నేటి సమాజంలో బాగా పాకిపోయింది. తర్వాత అబద్ధపు బోధలు. బైబిల్‌లో లేని విషయాలను బోధిస్తూ, తమ పేరును గొప్ప చేసుకుంటున్నారు. 'అప్పటినుండి యేసు-పరలోకరాజ్యము సమీపించియున్నది మారు మనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలుపెట్టెను' (మత్తయి 4:17). యేసుప్రభువు తన పరిచర్యను మారుమనసు గురించి మొదలుపెట్టి, 'సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి' (మార్కు 16:15) అంటూ పరలోకానికి ఆరోహణమైవెళ్తున్నప్పుడు ఇదే మాటతో ముగించాడు. అంటే మన పరిచర్య అంతా ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా దేవుడి రాజ్యం, మారుమనస్సు ఈ రెండింటిని ఆధారం చేసుకునే చేయాలి. ఏవిధంగానైనా ఒక వ్యక్తిని ప్రభువు వద్దకు నడిపించేలా మన ప్రయాసం, ప్రార్థన అయి ఉండాలి. అతడు యేసుక్రీస్తును విశ్వసిస్తే చాలు అన్నీ ఆయనే చూసుకుంటాడు. విచారకరమైన విషయమేమంటే 'మీ ఇంటిని నేడు దేవుడు ఆశీర్వదించబోతున్నాడు, ఆయన మీ ఆర్థిక స్థితిని బాగుచేస్తాడు, జబ్బులను తీసివేస్తాడు, సొంత ఇల్లు, కార్లు రానున్నాయి, మీ పిల్లలకు పెళ్లిళ్లు జరగబోతున్నాయంటూ' అమాయక ప్రజల్ని భ్రమపెడుతున్న బోధనలు చేస్తున్న బోధకులు పెరిగిపోతున్నారు. మారుమనసు, పాపక్షమాపణ, రక్షణ వీటితో ఏమాత్రం సంబంధం లేకుండానే యేసుక్రీస్తు మనల్ని ఆశీర్వదిస్తాడు అనే వ్యాపార ప్రకటనలు ఎక్కువైపోతున్నాయి. పేరు, ప్రతిష్టలు, డబ్బు, పదవులు ఈ ఆకర్షణలమాయలో పడి చాలామంది విశ్వాసులు సైతం బలహీనమైపోతున్నారు. సంఘాలు గ్రూపువిభేదాలు, కోర్టు కేసులతో నలిగిపోతున్నాయి. విశ్వాసం, ప్రేమ, సహోదరప్రేమ సన్నగిల్లితున్నాయి. కాబట్టి ఇకనుంచైనా స్వార్థం, సంకుచితాన్ని విడిచిపెట్టి, దేవుడిపై ఆధారపడి, సంఘ క్షేమం కోసం మనవంతు కృషి చేద్దాం. మనం సత్యసువార్తను ఆధారం చేసుకుని ముందుకు సాగిపోదాం.

అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# వీటికి దూరంగా ఉంటే..

బరువు తగ్గాలనేది చాలా మంది కోరిక. కానీ.. ఎన్ని వ్యాయామాలు చేస్తున్నా అదుపులోకి రావడంలేదంటే ఆహారపుటల వాట్లను గమనించుకోవాలి. ముఖ్యంగా మీరు తినే వాటిల్లో ఇవి లేకుండా చూసుకోండి.

- నిల్వ, ప్రాసెస్ట్ ఆహారంలో కాస్త ఉప్పు ఎక్కువే ఉంటుంది. వాటిని దరిచేర నీయకండి. ఇంట్లోనూ ఉప్పు వాడకాన్ని బాగా తగ్గించండి. లేదంటే సోడియం తక్కువగా ఉండే రకాన్ని ఎంచుకోండి. లేదంటే మీ బరువులో ఏ మార్పూ ఉండకపోవచ్చు.
- ఫ్రెంచ్‌ఫ్రైస్, పొటాటో చిప్స్.. లాంటి జంక్‌ఫుడ్‌లో కెలోరీలు ఎక్కువ. పోషకాలు తక్కువ. అవి జీర్ణ ప్రక్రియపై ప్రతికూల ప్రభావాన్ని చూపించడంతో బరువు పెరిగే ప్రమాదం ఉంది.
- క్యాన్డ్, టిన్డ్ జ్యూస్‌లు, సోడాలు తరచూ తాగుతున్నారా? ఇందులో నిల్వకారక రసాయనాలు, షుగర్, సాల్ట్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఊబకాయానికి కారణమవుతాయి.
- క్యాండీ బార్లు/స్వీట్లలో చాలా వరకూ అనారోగ్యాన్ని కలిగించేవే. అధికమోతాదులో చక్కెర్లు, నూనెలు, రిఫైన్డ్ ఫ్లోర్ వంటివన్నీ కలిపి చేసే ఇవి బరువుని పెంచేస్తాయి. అందుకే వీటికి దూరంగా ఉండాలనే నియమం తప్పదు. ❑

## అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

# 'మహాదేవ్'కు అంకితం

### వారణాసిలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంకు శంకుస్థాపన చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

### హాజరైన సచిన్ టెండూల్కర్, రవిశాస్త్రి, గవాస్కర్ తదితరులు



శనివారం వారణాసిలో అంతర్జాతీయ స్టేడియం శంకుస్థాపన సందర్భంగా ప్రధాని మోడీకి 'నమో జెర్సీ'ని అందజేస్తున్న క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్. చిత్రంలో రవిశాస్త్రి తదితరులు



శనివారం వారణాసిలో మోడీ కటౌట్లతో అభిమానులు

**లక్నో, సెప్టెంబరు 23:** ప్రధానమంత్రి మోడీ తన స్వంత నియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి శనివారం శంకుస్థాపన చేశారు. మహదేవుని నగరంలో శివతత్వం ఉట్టిపడే డిజైన్‌తో నిర్మిస్తున్న ఈ స్టేడియాన్ని మహదేవునికే అంకితం చేయనున్నట్లు ప్రధాని ఈ సందర్భంగా ప్రకటించారు. కాశీలోని అంతర్జాతీయ స్టేడియం నిర్మాణంతో స్థానిక క్రీడాకారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. పూర్వాంచల్ ప్రాంతానికే ఈ స్టేడియం తలమానికమని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేర్కొన్నారు. దీనికి ముందు స్టేడియానికి చేరుకున్న ప్రధానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. యుపి సిఎం యోగి ఆదిత్యానాథ్, ప్రముఖ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి, మదన్‌లాల్, దిలీప్‌వెంగ్‌సర్కార్, బిసిసిఐ ప్రెసిడెంట్ రోజర్‌బిన్నీ, వైస్ ప్రెసిడెంట్ రాజీవ్‌శుక్లా, సెక్రటరీ జె షా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానిమోడీ మాట్లాడుతూ.. శనివారం నుంచి ఆసియన్ గేమ్స్ ప్రారంభమవుతున్నాయని, ఈక్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. క్రీడల్లో భారతదేశం సాధిస్తున్న విజయాలు క్రీడల పట్ల మన దృక్కోణం మారుతోందనడానికి సాక్ష్యంగా నిలుస్తోందని చెప్పారు. క్రీడాకారులకు ప్రతిస్థాయిలోనూ ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందని ఆయన అన్నారు. అలాంటి ప్రభుత్వ పథకాల్లో టిఒపిఎస్ ఒకటని అన్నారు. కాగా, కాశీవిశ్వేరుని స్ఫూర్తితో ఈ స్టేడియాన్ని డిజైన్ చేస్తున్నారు. అర్ధచంద్రాకారం తరహాలో రూఫ్‌కవర్, త్రిశూలం తరహాలో ఫ్లడ్‌లైట్లు, ఘాట్ మెట్ల తరహా సీటింగ్ ఏర్పాట్లు వంటివి ఉండబోతున్నాయి. 30 వేల మంది ప్రేక్షకులు కూర్చునేందుకు అవకాశం ఉన్న ఈ స్టేడియాన్ని రెండున్నరేళ్లలో పూర్తి చేయనున్నారు. రూ. 450 కోట్ల ఖర్చుతో 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రాజెక్టు నిర్మాణం జరగనున్నది. భూమి సేకరణ కోసం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రూ. 121 కోట్లు వెచ్చించింది. బిసిసిఐ రూ. 331 కోట్లు ప్రాజెక్టుకు ఖర్చు చేయనున్నది.

## ఆట





చైనాలోని హాంగ్‌జా వేదికగా ప్రారంభమైన ఆసియా క్రీడల్లో భారత్ పతాకధారులు లవ్లీనా(బాక్సర్) , హర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ కెప్టెన్) పాల్గొన్న క్రీడాకారులు

# అట్టహాసంగా ఆసియా క్రీడలు

### చైనాలో ప్రారంభమైన గేమ్స్

**బీజింగ్:** చైనాలోని హాంగ్‌జో వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల ఆరంభోత్సవాలు ఘనంగా జరిగాయి. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఈ వేడుకలన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసియా క్రీడలు అత్యంత ఘనంగా జరుగుతాయని ఆయన ఆశించారు. ఆ తర్వాత ఒక్కో దేశం తరఫు క్రీడాకారులు జాతీయజెండాలతో వేదిక మీదకు వచ్చారు. భారత ఫ్లాగ్ బేరర్లుగా స్టార్ బాక్సర్ లవ్లీనా బోర్గెహెయిన్, హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌సింగ్ భారత బృందాన్ని ముందుండి నడిపించారు. సంప్రదాయ వస్త్రధారణలో వీరు వేదిక మీదకు రాగానే కార్యక్రమం జరుగుతున్న స్టేడియం అంతా కరతాళ ధ్వనులతో మార్మోగింది. భారత అభిమానులు తమ బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. వీరి కరతాళ ధ్వనుల మధ్య భారత బృందం వేదిక మీదకు వచ్చింది. ఫ్లాగ్ బేరర్ల మార్చ్‌కు ముందు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ప్రేక్షకులను బాగా అలరించాయి. వీటి తర్వాత చైనా క్రీడాకారులు వేదిక మీదకు వచ్చారు. చైనా జాతీయ గీతం ముగిసిన తర్వాత ఆసియా క్రీడల మస్కట్‌లు వేదికపైకి వచ్చి ప్రేక్షకుల్లో హుషారు పెంచాయి. ఆ తర్వాత వరుసగా ఆఫ్ఘనిస్తాన్, బహ్రెయిన్, బంగ్లాదేశ్, భూటాన్, హాంకాంగ్, భారత్, ఇండోనేషియా, కిర్గిజిస్తాన్, జపాన్ తదితర దేశాలకు చెందిన క్రీడాకారులు తమ జాతీయజెండాలతో వేదికపైకి వచ్చారు. ముఖ్యంగా భారత క్రీడాకారులు వేదికపైకి వచ్చినప్పుడు స్టేడియం దద్దరిల్లేలా ప్రేక్షకుల నుంచి ఆహ్వానం లభించింది. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. భారత క్రీడాకారులకు లభించిన ఆహ్వానం చూసిన నెటిజన్లు తమ ఎగ్జయిట్‌మెంట్ ఆపుకోలేకపోతున్నారు. ఈ కార్యక్రమంతో ఆసియా క్రీడలు జోరుగా జరగనున్నాయి. ఈ పోటీల్లో భారత క్రీడాకారులు ఎన్ని పతకాలు సాధిస్తారని ఇప్పటి నుంచే ఫ్యాన్స్ మధ్య చర్చలు మొదలైపోయాయి. ఈ వేడుకలో భారత క్రీడాకారులంతా ఖాకీరంగు ప్రధానంగా ఉన్న సంప్రదాయ దుస్తులు ధరించారు. మహిళా ప్లేయర్లు చీరలో మెరిసిపోగా పురుష క్రీడాకారులు కుర్తా, పైజామా ధరించి హుందాగా కనిపించారు. చైనా ప్రెసిడెంట్ జిన్‌పింగ్ ముఖ్య అతిధిగా హాజరైన ఈ కార్యక్రమంలో ఆసియా క్రీడల ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు జావో ఝిదాన్, ఒలింపిక కౌన్సిల్ ఆఫ్ ఆసియా తాత్కాలిక అధ్యక్షుడు రణ్‌ధీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఇక ఈసారి భారత్ నుంచి అత్యధికంగా 655 మంది క్రీడాకారులు ఆసియా క్రీడల బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే. అథ్లెట్ల, హాకీ జట్లతో పాటుగా భారత మహిళా, పురుష క్రికెట్ జట్లు తొలిసారిగా ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొనబోతున్నాయి. ఇప్పటివరకు 18 ఆసియా క్రీడల్లో పోటీపడి భారత్ మొత్తంగా 671 పతకాలు గెలవగా ఇందులో కేవలం 155 మాత్రమే స్వర్ణాలు ఉన్నాయి. అత్యధికంగా 316 కాంస్యాలు భారత్ ఖాతాలో ఉన్నాయి. అయితే ఈసారి ఒలింపిక్స్ గోల్డెన్ బాయ్‌నీరజ్ చోప్రా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనున్నాడు. ఇదిలా ఉంటే ఆతిథ్య చైనా ఇప్పటి వరకు ఏకంగా 3187 పతకాలు గెలిచి తనకు తానే సాటి అన్నట్లుగా ముందుకు సాగిపోతోంది. ఇక హాంగ్జౌ ఏసియన్ గేమ్స్‌లో తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తంగా 30 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు.



### ర్యాంకులు ముఖ్యం కాదు బలమైన జట్లను ఓడిస్తేనే ప్రపంచకప్: గౌతమ్ గంభీర్



**ముంబయి:** ఐసిసి ర్యాంకుల్లో భారత్ ఆటగాళ్లతో పాటు జట్టు కూడా అగ్రస్థానంలో కొనసాగుతోంది. అయితే భారత మాజీ స్టార్ ఆటగాడు గౌతమ్ గంభీర్ మాత్రం ఇలాంటి ర్యాంకులు మెగా టోర్నీలో అవసరంలేదని, బలమైన జట్లను ఓడిస్తేనే విజేతగా నిలిచే అవకాశం ఉంటుందని వ్యాఖ్యానించారు. మరీముఖ్యంగా ఆస్ట్రేలియావంటిజట్టునుఓడించాలని సూచించారు. గతంలో భారత్ ప్రపంచకప్‌లను గెలిచిన సందర్భాలను గంభీర్ ఉదహరించారు. వరల్డ్‌కప్‌ను నెగ్గాలంటే లక్ష్యంతో బరిలోకి దిగితే మాత్రం ఆస్ట్రేలియాను తప్పకుండా ఓడించాల్సిందే. ఆ జట్టు మెగా టోర్నీల్లో అత్యంత బలమైంది. మేం 2007 టీ20 ప్రపంచకప్‌లోఆసీస్‌ను సెమీస్‌లో ఓడించాం. అప్పుడు విజేతగా నిలిచాం. ఆ తర్వాత 2011లో క్వార్టర్ ఫైనల్‌లోఆసీస్‌ను మట్టికరిపించాం. రెండోసారి వన్డే ప్రపంచ కప్ ఛాంపియన్‌గా అవతరించాం అని గంభీర్ పేర్కొన్నారు.

## వాణిజ్యం

# గోధుమ ధరలు తగ్గించడానికి కేంద్రం కసరత్తు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** దేశంలో గోధుమల ధరలు పెరుగుతున్నాయి. దీంతో గోధుమల ధరల పెరుగుదలను నియంత్రించడానికి, పిండి ధరలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల అనేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ (ఓఎంఎస్ఎస్) కింద ప్రభుత్వం 13 ఇ-వేలంలో 18.09 లక్షల టన్నుల గోధుమలను విక్రయించింది. ఇది గోధుమలు, గోధుమ పిండి ధరలను తగ్గించడంలో సహాయపడనుంది. 18.09 లక్షల టన్నుల గోధుమల ఇ-వేలం సెంట్రల్ పూల్ నుంచి హోల్ సేల్ వినియోగదారులకు విడుదల చేశారు. ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ కింద హోల్‌సేల్ కస్టమర్లకు అదనంగా 50 లక్షల టన్నుల గోధుమలు, 25 లక్షల టన్నుల బియ్యాన్ని విక్రయించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 9న ప్రకటించింది. వీక్లీ ఇ-వేలం ద్వారా గోధుమలు క్వింటాల్‌కు రూ.2125 రిజర్వ్ ధరకు విక్రయిస్తున్నారు. ఇది ప్రస్తుత ఎంఎస్‌పి అంటే కనీస మద్దతు ధరకు సమానం. ఆహార మంత్రిత్వ శాఖ ప్రకారం, సెప్టెంబరు 21 వరకు మొత్తం 13 ఇ-వేలం నిర్వహించింది. ఇందులో 18.09 లక్షల టన్నుల గోధుమలు ఈ పథకం కింద విక్రయించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 480కిపైగా డిపోల నుంచి వారంవారీ వేలంలో రెండు లక్షల టన్నుల గోధుమలను అమ్మారు. ఆహార మంత్రిత్వశాఖ ప్రకటన ప్రకారం, ఓఎంఎస్ఎస్ విధానాన్ని విజయవంతంగా అమలు చేయడం ద్వారా బహిరంగ మార్కెట్లో గోధుమ ధరలు నియంత్రణలో ఉన్నాయని చెబుతున్నారు. ఆహార మంత్రిత్వ శాఖ ప్రకారం, మిగిలిన 2023-24 కాలానికి ఓఎంఎస్ఎస్ విధానాన్ని కొనసాగించడానికి సెంట్రల్ పూల్‌లో గోధుమల సగటు అమ్మకపు ధరలో తగ్గుదల ధోరణి బహిరంగ మార్కెట్లో గోధుమల మార్కెట్ ధరలు మెత్తబడిందని చూపిస్తుంది. ఆగస్టులో ఇ-వేలం గోధుమల వెయిటెడ్ సగటు అమ్మకపు ధర క్వింటాల్‌కు రూ.2చ254.71 ఉండగా, సెప్టెంబరు 20 నాటికి ఇది క్వింటాల్‌కు రూ.2,163.47కి తగ్గిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. అటే బియ్యం, చక్కెర, ఉల్లి ధరలు తగ్గించడానికి కేంద్రం చర్యలు చేపడుతుంది.



# ఐపిఒకు జెఎస్‌డబ్ల్యు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్




**ముంబై, సెప్టెంబరు 23:** జెఎస్‌డబ్ల్యు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రారంభ పబ్లిక్ ఆఫర్ సెప్టెంబరు 25 నుంచి మార్కెట్లోకి రాబోతోంది. కంపెనీ ఈక్విటీ షేర్‌కు రూ.113 నుంచి రూ.119 వరకు జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్‌ని నిర్ణయించింది. బుక్ బిల్ట్ ఇష్యూ 27 సెప్టెంబరు 2023 వరకు సబ్‌స్క్రైబర్ కోసం తెరచి ఉంటుంది. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ దాని ప్రారంభ ఆఫర్ నుంచి రూ.2,800 కోట్లను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతలో జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ ప్రారంభ తేదీకి ముందు, కంపెనీ షేర్లు గ్రే మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి. మార్కెట్ పరిశీలకు అభిప్రాయం ప్రకారం గ్రే మార్కెట్లో జెఎస్‌డబ్ల్యూ తాజా 2,35,294,118 కంపెనీ షేర్లను జారీ చేశారు. ఒక బిడ్డర్ గరిష్టంగా 13 లాట్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్క లాట్‌లో 126 షేర్లు ఉంటాయి. సజ్జన్ జిందాల్ యాజమాన్యంలోని జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇష్యూ ప్రారంభానికి ఒక రోజు ముందు సెప్టెంబరు 22న 65 మంది యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.1,260 కోట్లు సేకరించింది. సింగపూర్ ప్రభుత్వం, మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్, మోర్గాన్ స్టాన్లీ, ఫుల్లెర్టన్, హెచ్‌ఎస్‌బిసి ట్రస్టీ, టిఎ గ్లోబల్, ది మాస్టర్ ట్రస్ట్ బ్యాంకు ఆఫ్ జపాన్, కోహెషన్ ఎంకె బెస్ట్ ఐడియాస్, గోల్డ్‌మన్ శాచ్స్, థెలెమ్ ఇండియా మాస్టర్ ఫండ్, బిఎన్‌పి పారిబాస్ ఆర్బిట్రేజ్ ఐడిఐ వంటి గ్లోబల్ మార్క్యూ పెట్టుబడిదారులు, ప్రిన్సిపల్ గ్లోబల్ యాంకర్ బుక్ ద్వారా డైవర్సిఫైడ్ మారిటైమ్ పోర్ట్స్ కంపెనీలో పెట్టుబడి పెట్టింది. సునీల్ సింఘానియా యాజమాన్యంలోని అబాక్కుస్, ఎల్‌ఐసి మ్యూచువల్ ఫండ్, ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్, నిప్పాన్ లైఫ్ ఇండియా, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ట్రస్టీ, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, సుందరం మ్యూచువల్ ఫండ్, యుటిఐ మ్యూచువల్ ఫండ్ వంటి దేశీయ పెట్టుబడిదారులు మ్యూచువల్ ఫండ్, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా యాంకర్ బుక్‌లో పాల్గొన్నాయి.

# బాండ్ల విపణిలోకి రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** వచ్చే యేడాది నుంచి భారత ప్రభుత్వ బాండ్లు (ఐజిబిలు) లేదా ప్రభుత్వ సెక్యూరిటీస్‌లను తన ప్రామాణిక వర్ధమాన మార్కెట్ సూచీలో చేర్చే యోచనలో ఉన్నట్లు అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థ జెపి మోర్గాన్ వెల్లడించింది. వచ్చే 18-21 నెలల కాలంలో భారత బాండ్ల విపణిలో నేరుగా సుమారు రూ.1,65-2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేందుకు ఈ పరిణామం దోహదం చేస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అలాగే ప్రభుత్వ రుణ వ్యయాలు తగ్గేందుకు కూడా ఇది తోడ్పడుతుంది. జెపి మోర్గాన్ అంతర్జాతీయ సూచీలో 2024 జూన్ 28 నుంచి భారత ప్రభుత్వ బాండ్లను చేర్చనున్నారు. 10 నెలల పాటు అంటే 20215 మార్చి 31 వరకు సూచీలో ఇవి కొనసాగుతాయని జెపి మోర్గాన్ తెలిపింది. భారత బాండ్ల వాటా జిబిఐ-ఈఎం గ్లోబల్ డైవర్సిఫైడ్ సూచీలో 10 శాతంగానూ, జిబిఐ ఈఎం గ్లోబల్ సూచీలో 8.7శాతంగా ఉంటుందని వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థపై విశ్వాసాన్ని ఈ పరిణామం సూచిస్తోందని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అజయ్ సేథ్ వెల్లడించారు. 'భారత ప్రభుత్వ బాండ్లను జెపి మోర్గాన్ సూచీలో చేరుస్తుండడాన్ని స్వాగతిస్తున్నాం. భారత్‌లో వృద్ధి అవకాశాలు, సూక్ష్మ ఆర్థిక పరిస్థితులు, ఆర్థిక విధానాలపై నమ్మకానికి ఇది నిదర్శనమ'ని ముఖ్య ఆర్థిక సలహాదారు (సిఇఎ) వి.అనంత నాగేశ్వరన్ తెలిపారు. భారత ప్రభుత్వ బాండ్ల కొనేగోలు కోసం ఇన్వెస్టర్ల నుంచి అధిక గిరాకీ ఉంటుండడంతో రూపాయి మారకపు విలువ పెరిగేందుకూ అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. భారత్ ఈక్విటీ మార్కెట్లలో దీర్ఘకాలిక పెట్టుబడుల ద్వారా ఇన్వెస్టర్లు ఎలాగైతే ఆకర్షణీయ ప్రతిఫలాలను పొందుతున్నారో, ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడుల ద్వారా దీర్ఘకాలిక ఇన్వెస్టర్లు ప్రతిఫలాలను ఆర్జించే వీలుంటుందని తెలిపారు. కాగా విదేశీ ఫండ్ సంస్థలు అంతర్జాతీయ సూచీలను గమనించడం ద్వారానే పెట్టుబడులు పెడుతుంటారు. అందువల్ల జెపి మోర్గాన్ సూచీలో ప్రభుత్వ బాండ్లను చేర్చడం వల్ల భారత్ బాండ్ల విపణిలోకి మరిన్ని విదేశీ పెట్టుబడులు వచ్చేఅవకాశంఉంటుంది. దీని వల్ల పరిశ్రమకూ దేశీయంగా మరింత మూలధనం అందుబాటులోకి వస్తుంది. ఈ సూచీలో చేర్చేందుకు మొత్తంగా 23 ప్రభుత్వ సెక్యూరిటీస్‌లకు అర్హత ఉంది. వీటి మొత్తం విలువ 300 బిలియన్ డాలర్లు. ప్రభుత్వ సెక్యూరిటీస్‌లకు మరింత డిమాండ్‌ను ఈ పరిణామం సృష్టిస్తుందని మ్యూచువల్ ఫండ్ సంస్థల సంఘం యాంఫీ అభిప్రాయపడింది.



# అక్టోబర్‌లోపు ఐపిఒకు ఓలా ఎలక్ట్రిక్!

**బెంగళూరు, సెప్టెంబరు 23:** ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని భావిస్తోంది. ఈ యేడాది అక్టోబర్‌నాటికి ఓలా ఎలక్ట్రిక్ దాదాపు రూ.6వేల కోట్ల ఐపిఒ పేపర్లను రెగ్యులేటరీకి దాఖలు చేయాలని భావిస్తున్నట్లు ఓ నివేదిక తెలిపింది. ఇటీవల సింగపూర్‌కు చెందిన టెమాసెక్, జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంకుతో పాటు పలువురు పెట్టుబడిదారుల నుంచి ఓలా ఎలక్ట్రిక్ 5.4 బిలియన్ డాలర్ల విలువ వద్ద నిధుల సేకరణ చేపట్టింది. ఈ క్రమంలోనే గోల్డ్‌మన్ శాక్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకులతో పాటు ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులను ఐదు వారాల్లోగా ప్రక్రియను పూర్తిచేయాలని కోరినట్లు తెలుస్తోంది. 2022లో నిధుల సమీకరణ సమయంలో ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ విలువను సుమారు రూ.4,160 కోట్లుగా లెక్కగట్టారు. ప్రస్తుతం ఐపిఒలో భాగంగా అంతకంటే ఎక్కువ మార్కెట్ విలువతో ఐపిఒకు వచ్చేందుకు ఓలా ఎలక్ట్రిక్ సిద్ధమవుతోంది. ఒకవేళ మార్కెట్ విలువకు 10 శాతం షేర్లను విక్రయించినా దేశీయంగా అతిపెద్ద ఐపిఒగా ఓలా ఎలక్ట్రిక్ నిలువనుంది. ఐపిఒ కోసం సెబీకి దరఖాస్తు చేయడం, మార్కెటింగ్, యేడాది చివరికల్లా లిస్ట్ అవ్వడం అనేది సవాళ్లతో కూడుకున్న వ్యవహారం. అయినా సరే, ఈ యేడాది చివరికల్లా ఐపిఒకు రావాలని ఓలా ఎలక్ట్రిక్ సిఇఒ భవీశ్ అగర్వాల్ పట్టుదలతో ఉన్నారని నివేదిక పేర్కొంది.




# 20 బిలియన్లకు ఐటి హార్డ్‌వేర్ తయారీ

**ముంబై, సెప్టెంబరు 23:** ల్యాప్ టాప్‌లు, ఐటి హార్డ్ వేర్ ఉత్పత్తులను స్థానికంగా తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. భారత్‌లో హార్డ్‌వేర్ భాగాల ఉత్పత్తుల తయారీ విలువ ఒక బిలియన్ డాలర్లు ఉండగా, దానిని రాబోయే నాలుగు సంవత్సరాల్లో 20బిలియన్ డాలర్లకు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా దీని ద్వారా చైనా నుంచి దిగుమతులను అరికట్టవచ్చని ప్రభుత్వం భావిస్తుంది. 'మేక్ ఇన్ ఇండియా'కు అనుగుణంగా భారత్ సొంతంగా ల్యాప్‌టాప్‌లు, ఇతర ఐటి హార్డ్‌వేర్ పరికరాల తయారీని పెంచడం ద్వారా స్థానికంగా ఉపాధి పెరగడంతో పాటు, రానున్న రోజుల్లో వాటిని ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉంటుంది. ఇటీవల కేంద్రం హార్డ్‌వేర్ భాగాల దిగుమతులను పరిమితంచేసింది. వీటి దిగుమతులకు సంబంధించి కొత్త నిబంధనలు నవంబరు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దేశీయ తయారీదారులకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందించేందుకు ఐటి హార్డ్‌వేర్ కోసం రూ.17వేల కోట్ల పిఎల్ఐ పథకాన్ని తెచ్చారు. ముఖ్యంగా దీని ద్వారా చైనాతో పాటు ఇతర దేశాలపై అతిగా ఆధారపడడం తగ్గుతుంది. హార్డ్‌వేర్ విభాగంలో కేవలం 10 శాతం మాత్రమే భారత్‌లో తయారవుతుంది. ఇది మొత్తం పరిశ్రమ విలువ 8-10 బిలియన్ డాలర్లలో ఒక బిలియన్ డాలర్ వాటాను కలిగి ఉందని ఇటీవల ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖ సహాయమంత్రి తెలిపారు.

# ఎక్స్ ఇండియా హెడ్ రాజీనామా

**వాషింగ్టన్, సెప్టెంబరు 23:** ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ఇండియా, సౌత్ ఏషియా పాలసీ అధినేత సమీరన్ గుప్తా తన పదవి నుంచి వైదొలిగారు. సంబంధిత వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. కోర్టు వివాదాలు, వచ్చే యేడాది దేశంలో ఎన్నికలు జరగనున్న వేళ ఎక్స్‌లో అగ్రస్థానంలో ఉన్న ఓ వ్యక్తి నిష్క్రమించడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై స్పందించేందుకు ఎక్స్ నిరాకరించింది. 2022 ఫిబ్రవరిలో ఇంటర్నెట్ కార్పొరేషన్ ఫర్ అసైన్డ్ నేమ్స్ అండ్ నంబర్స్ నుంచి సమీరన్ గుప్తా 'ఎక్స్'లో చేరారు. అంటే మస్క్ ఎక్స్‌ను కొనుగోలు చేయకముందు నుంచే సంస్థలో విధులు నిర్వర్తిస్తున్నారు. సంస్థలో కీలకమైన కంటెంట్ సంబంధిత విధాన సమస్యలకు గుప్తా బాధ్యత వహిస్తున్నారు. అయితే కంటెంట్ తొల గింపు విషయంలో ఎక్స్, భారత ప్రభుత్వం మధ్య న్యాయపోరాటం జరుగుతున్న సంగతి విదితమే. అనేక మార్లు కంటెంట్ తొలగించాలని తాము సూచించినా ఎక్స్ తొలగించడం లేదన్నది ప్రభుత్వ ఆరోపణ. ఈ నేపథ్యంలో వచ్చే యేడాది ఎన్నికలు వేళ విషయంలో ముమ్ముందు ఎలాంటి సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందోనన్న ఉద్దేశంతో సమీరన్ తన పదవికి రాజీనామా చేసి ఉండొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 6-2-9, Beside Tirumala Theatre, Hyderabad Road, Nalgonda. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No. APTE:/2003/13723